

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

20-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 140, పేజీలు : 10+4 వెల : 6.50



పలకరించిన నైరుతి 2లో
పులకించిన తిరుమల

పవన్! కాకినాడ నుంచి 6లో
పోటీచెయ్, ఓడిస్తా: ద్వారంపూడి




## మరో వారం ఒంటిపూట బడులే..

### ఎండలకారణంగా పొడిగింపు: మంత్రి బొత్స

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎండలు కారణంగా రాష్ట్రంలో మరో వారం పాటు ఒంటి పూట మాత్రమే పాఠశాలలను నిర్వహిస్తామని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 3వ తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా సబ్జెక్ట్ టీచర్లతో బోధన ఉంటుందన్నారు ఆరవ తరగతి నుంచి పైస్థాయి వరకు ఇంటరాక్టివ్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిసెంబరు 21వ తేది నాటికి ఆరవ తరగతి ఆపై తరగతులన్నింటికి ఇంటరాక్టివ్ ప్యానెల్స్ పెట్టాలన్నదే లక్ష్యమన్నారు. నూతన విద్యావిధానం, విద్యాబోధనపై టీచర్లుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇందు కోసం రాష్ట్రంలో 175 ఇంజినీరింగ్ కాలేజీలను కుడా ఎంపిక చేసామన్నారు. సోమవారం మంత్రి బొత్స సత్య నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయునికి బోధనేతర పనులు అప్పగించమన్నారు. అంతేకాకుండా పూర్తి పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేసామన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమయ్యామని వారి సహకారంతో విద్యా ≫2



# ఇక 'పోలవరం' చకచక

### ● ప్రాధాన్యతా ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ ● పోలవరం తొలిదశ బడ్జెట్‌కు రూ. 2,911 కోట్ల విడుదలపై కేబినెట్‌కు నోట్ ● ఆగస్టు నాటికి అవుకు ప్రాజెక్టు రెండో టన్నెల్ పూర్తి: సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** నిరిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరుకుంటున్న సమయంలోనే లెఫ్ట్ మెయిన్ కెనాల్‌పై కుడా దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతా నిర్దేశించుకున్న ప్రాజెకులపై పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాగునీటి పథకాల నిర్మాణ పనుల ప్రగతిని 15 రోజులకోసారి కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా సమీక్షించుకోవాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సిఎం జగన్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమగ్రంగా చర్చించారు. కార్యక్రమంలో ముందుగా ఎపికి నాలుగు జాతీయ జల అవార్డు (నేషనల్ వాటర్ అవార్డ్సు-2022) దక్కించుకోవడంపై హర్షాన్ని వ్యక్తం చేసిన సిఎం జగన్, జలవనరుల శాఖ అధికారులు, ఆ శాఖ మంత్రి అంబటి రాంబాబును అభినందించారు. అనుసరణగా జరిగిన సమావేశంలో సిఎం జగన్ అధికారులతో మాట్లాడుతూ ఖరీఫ్ తరుణం ఆరంభమవుతున్న దశలో సాగునీటి విడుదలపై తీసుకున్న చర్యల గురించి ప్రశ్నించారు. సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగానే సకాలంలో ఖరీఫ్ సాగుకోసం క్యాలెండరు ప్రకారం రైతులకు సేద్యపు నీరు విడుదల చేస్తున్నామని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు. ఇప్పటికే గోదావరి, కృష్ణాడెల్టా, తోటపల్లి కింద ప్రాంతాలకు సాగునీరు విడుదల చేసామని వెల్లడించారు. ఇసిఆర్ఎస్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో పనులు చురుగ్గా సాగుతున్నట్లు అధికారులు ఇచ్చిన నివేదికలకు అనుగుణంగానే మరింత వేగంగా పనులు జరగాలన్నారు.

ఇసిఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-1లో శాండ్‌ఫిల్లింగ్, వైబ్రో కాంపాక్షన్ పనులు పూర్తయ్యాయని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. గ్యాప్-2 వద్ద కుడా ఇదే పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కేంద్ర జలశక్తిశాఖ, కేంద్ర జలమండలి అధికారులు గైడ్ బండ్‌లో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారని సిఎం జగన్‌కు తెలిపారు. నేల స్వభావంలో మార్పులు కారణంగా ఇది ఒదిగి ఉండొచ్చని అనుమానాన్ని కమిటీ వెల్లడించిందని తెలిపారు.

దెబ్బతిన్న ప్రాంతాన్ని రాక్ డంప్‌తో సిమెంట్ స్లర్రీతో నింపాలని, గేబియన్స్‌తో సపోర్టు ఇవ్వాలని కమిటీ సూచించిందని సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. ఆమేరకు పనులు ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పూర్తి విశ్లేషణ తరువాత శాశ్వతంగా చేయాల్సిన మరమ్మత్తులను ≫2

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

### సిఎం జగన్, మంత్రులు, ఎంపి 'మోపిదేవి' కుటుంబ సభ్యులకు ఇలాగే జరిగితే ఊరుకుంటారా ?

### అమరనాథ్ కుటుంబానికి చంద్రబాబు పరామర్శ, రూ.10లక్షల చెక్కు అందజేత



సమావేశంలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

**చెరుకుపల్లి (బాపట్ల జిల్లా), జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని వీటికి కారకులైన ఏ ఒక్కరినీ కూడా రానున్న కాలంలో వదిలిపెట్టే ప్రసక్తేలేదని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. మండలంలోని ఉప్పాలవారిపాలెం గ్రామంలో యువకుల చేతిలో హత్యకు గురైన ఉప్పాల అమరనాథ్ కుటుంబ సభ్యులను సోమవారం ఆయన పరామర్శించారు. ముందుగా అమరనాథ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి చదివే విద్యార్థి తన అక్కను వేధిస్తున్న యువకులను వేధించవద్దన్నందుకు నోట్లో కాగితాలుకుక్కి కాళ్లు చేతులుకట్టేసి పెట్రోలు పోసి తగుల పెట్టటం అత్యంత దారుణమైన సంఘటన అని అన్నారు. నిందితులను ఏ మాత్రం ఉపేక్షించరాదని ప్రభుత్వం ఈ చర్యకు పూర్తి బాధ్యత వహించాలన్నారు. మృతుని కుటుంబానికి పార్టీపరంగాఎప్పుడూ అండగాఉంటానని మృతుని తల్లి, సోదరిని పరామర్శించి ధైర్యం చెప్పారు.

**మృతుని కుటుంబానికి రూ.10లక్షల చెక్కు అందజేత**

ఈ సందర్భంగా రూ.10లక్షల చెక్కును చంద్రబాబు బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని అక్క హేమశ్రీ చదువుకున్నంత ≫2



## 'రా' చీఫ్‌గా రవిసిన్హా

**న్యూఢిల్లీ, జూన్ 19:** కేబినెట్ కార్యదర్శిగా ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారి రవిసిన్హాను పరిశోధన విశ్లేషణ విభాగం (రా) చీఫ్‌గా కేంద్రం నియమించింది. ప్రస్తుతం చీఫ్‌గా ఉన్న సామంత్ గోయల్ ఈనెల 30వ తేదీ ≫2

## మత్స్యకారులకు అండగా ఉంటాం

### అధికారం ఇస్తే 10 లక్షల ఆర్థిక సాయం: పవన్

**కాకినాడ సిటీ, జూన్ 19,ప్రభాతవార్త:** తమకు అధికారం ఇస్తే ఉత్పత్తి కులాల అభివృద్ధికి కృషి చేస్తానని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ తెలిపారు. సోమవారం కాకినాడ జగన్నాథపురం ఏటిమోగ మత్స్యకార ప్రాంతాలలో పవన్ పర్యటించారు. తొలుత ఒక బోటుపై సముద్రంలో కొంతసేపు తిరిగి అక్కడ సమస్యలను అడిగి తెల్సుకున్నారు. అనంతరం మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ మాట్లాడారు. భారతదేశం ఉత్పత్తి కులాల సమాహారమని, దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఉత్పత్తి కులాలు, బిసి వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. భారతదేశ జిడిపిలో మత్స్యకారుల కష్టం వేల కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. అలాంటి మత్స్యకారులు ≫2



సోమవారం కాకినాడలో మత్స్యకారుల సమావేశంలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్






ధర్మశాల నుంచి లడఖ్‌కు 'ప్రపంచ శాంతి కోసం నడక' సాగిస్తున్న భారతీయ, థాయ్ సన్యాసులు

# మత్స్యకారులకు అండగా ఉంటాం

≫ కష్టాలు చవిచూడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. పద్దెనిమిది శతాబ్దంలోనే ఇక్కడ మత్స్యకార సామాజిక వర్గానిక ఇచెందిన సత్యలింగ నాయకర్ రంగూర్ వెళ్లి కోట్లరూపాయలు సంపాదించి ఇక్కడ విద్య కోసం అన్ని కులాల వారికి ఉపయోగపడేలా చేసిన మహోన్నత వ్యక్తి సత్యలింగ నాయకర్ వారసులు మత్స్యకారులని, అలాంటి మత్స్యకార సోదరులు దేహి అని అడగాల్సిన పనిలేదని త్రికరణ శుద్ధిగా వారి ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వాలు బాధ్యతగా తీసుకోవాలన్నారు.
తాను అధికారంలోకి వస్తే దివీస్ కంపెనీను సముద్రంలోకి కలిపేస్తానని చెప్పిన వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత తనకు కావాల్సిన వారికి సదరు ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని అలా మాట తప్పే తత్వం తనకు లేదన్నారు. ఒకసారి అధికారం ఇచ్చి చూస్తే క్షేత్రస్థాయిలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఎపిలో దాదాపు 974 కిలోమీటర్ల మేర సముద్రతీర ప్రాంతం ఉందని ఈ ప్రాంతం మొత్తం ఆర్థిక వనరులు సిఎం జగన్ కేవలం ముగ్గురికి మాత్రమే ముట్టజెప్పారని ఆరోపించారు. మత్స్య సంపదకు నష్టం లేకుండా తాను అవసరమైతే రిలియన్స్, ఓఎన్జీస్ సంస్థలతో మాట్లాడతానన్నారు. తాను పరిశ్రమలకు వ్యతిరేకం కాదని అదే సమయంలో ఉపాధి సైతం కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత నాయకులకు ఉండాలన్నారు. ఒక్కసారి అధికారం నమ్మి ఇవ్వండని అధికారం ఇస్తే కాకినాడ స్మార్ట్‌సిటీ కాదు.. ఏటిమోగను, స్మార్ట్‌సిటీ చేసి చూపెడతానన్నారు. ఈ సమావేశంలో జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, సిటీ ఇంచార్జి ముత్తా శశిధర్, మత్స్యకార విభాగ చైర్మన్ నాయకర్, జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక 'పోలవరం' చకచక

≫ సూచిస్తామని కమిటీ చెప్పినట్లుగా వెల్లడించారు.పోలవరం తొలిదశను పూర్తి చేయడానికి కేంద్ర ఆర్థికశాఖ రూ.12,911.15 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని, కేంద్ర కేబినెట్‌లో పెట్టేందుకు కేబినెట్ నోట్ తయారీపై వివిధ మంత్రిత్వశాఖల మధ్య సంప్రదింపులు కొలిక్కి వస్తున్నాయని వెల్లడించారు.పోలవరం మొదటి దశ పరిధిలోకి వచ్చే 20,946 ముంపు బాధిత కుటుంబాల్లో 12,658 మందిని ఇప్పటికే తరలించామని, మిగిలిన 8,288 మందిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.వెలిగొండ, వంశధార, అవుకు సహా పలు ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో పరిస్థితులను సిఎం జగన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాజెక్టు పనుల ప్రగతిని అధికారులు సిఎం జగన్‌కు వివరిస్తూ అవుకు రెండో టన్నెల్ నిర్మాణం పూర్తి,చివరి దశలో లైనింగ్ కార్యక్రమం ఉరందన్నారు. ఆగస్టులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. అవుకు ద్వారా 20వేల కూసెక్కులు సముద్రంలో కలిసే కృష్ణా వరద జలాలను రాయలసీమ దుర్భిక్ష ప్రాంతానికి తరలించేందుకు మార్గం సుగమైందని,వరదల సమయంలో సముద్రంలో కలవకుండా నీటిని కరువు పీడిత ప్రాంతాలకు తరలించే అవకాశం ఉంటుందని వెలిగొండ ప్రాజెక్టు పనులపై పరోభివృద్దిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.ఇప్పటికే మొదటి టన్నెల్ పూర్తయిందని, రెండోటన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులు 92.14శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఆగస్టు నాటి హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేస్తామన్నారు. టన్నెల్ తవ్వకం పనులు 18.787 మీటర్లుగాను, 17,461 మీటర్లు పూర్తి చేసామని అధికారులు తెలిపారు. నీటిని తరలించడానికి వీలైనంత త్వరగా మిగిలిన పనులు పూర్తి చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా గొట్టిపాడు డ్యాం, కాకర్ల డ్యాం, తీగలేరు.అప్రోచ్ ఛానల్, తీగలేరు,హెడ్ రెగ్యులేటర్, ఈస్టర్న్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్ పనులు దాదాపుగా పూర్తి కావొచ్చయని అధికారులు తెలిపారు. ఈ ఏడాది వంశధార స్టేజ్-2.,ఫేజ్-2 కింద డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్‌ను కుడా పూర్తి చేస్తున్నామని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజీ నుంచి కుడా ఎత్తిపోతల ద్వారా హిర మండలలం రిజర్వాయర్‌ను నింపే కార్యక్రమం వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చాలని సిఎం జగన్ ఆదేశించారు.తోటపల్లి బ్యారేజీ కింద మిగిలిపోయిన పనులు, తారక రామ తీర్థసాగర్, మహేంద్ర తనయ రిజర్వాయర్లుపై సీఎం జగన్ అడిగిన మేరకు పనులన్ని వేగవంతంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు.వీటి తరువాత ప్రాధాన్యతగా నిర్ణయించుకున్న ప్రాజెక్టులు కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు దాదాపు పూర్తి కావొచ్చయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమావేశంలో ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ పాల్గొన్నారు.

**నేడు విజయవాడలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో సీఎం జగన్**

విజయవాడ నగరంలో సిఎం జగన్ ఈ నెల 20న పర్యటిస్తారు.మంగళవారం ఆయన నగరశివారుల్లోని తాడేపల్లిలోని బయలు దేరిఏ ఏ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు.అక్కడ జరిగ 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో సిఎం జగన్ పాల్గొంటారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదవి టెన్త్,ఇంటర్‌ల్లో ప్రతిభను కన్పర్చిన విద్యార్థులకు ఆయన నగదు బహుమతులు అందిస్తారు.పతకాలను, ప్రశంసా పత్రాలనుఅందజేస్తారు.



బంగ్లాదేశ్ హైకమిషనర్ ముస్తాఫిజూర్ రెహ్మాన్ సోమవారం న్యూఢిల్లీలో డిఫెన్స్ సెక్రటరీ గిరిధర్ అరమనేతో భేటీ అయిన దృశ్యం

# సిఎం జగన్‌తో దర్శకుడు రాంగోపాల్ వర్మ భేటీ

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌పైన తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంగా ప్రఖ్యాత దర్శకుడు రాంగోపాల్ వర్మ 'వ్యూహం' చిత్రాన్ని నాలుగు భాగాలుగా తీస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం రాత్రి ఆర్జీవీ సీఎం జగన్‌ను ఆయన ఇంట్లో కలుసుకున్నారు.వ్యూహం చిత్రానికి సంబంధించిన పలు దృశ్యాలను సిఎం జగన్‌కు వర్మ చూపించారు.ఆయా సందర్భాలకు సంబంధించిన క్లిపింగ్స్‌తో పాటు, స్టిల్స్ రాంగోపాల్ వర్మ సిఎం జగన్ చూపించినట్లు సమాచారం. వ్యూహం మొదటి భాగం జగన్ జీవితంలో ఏ అంశం ఆధారంగా ఆరంభమగుతుం దంటున్నారు. జగన్‌ను రాజకీయంగా దెబ్బదీసేం దుకు ఆయన రాజకీయ ప్రత్యర్థులు, అంతర్గత విరోధులుతో సహా పలు పాత్రలు,ఎందుకు జగన్ రాజకీయ పతనాన్ని కోరుకుంటున్నారనే అంశం ఉంటుందన్నారు. జగన్‌పై సిబిఐ కేసులు నేపథ్యం ఒక పేత వ్యవస్థల నిర్వహణ, ఒక వ్యవస్థలో కీలకంగా వ్యవహరించిన అంశాలతో వ్యూహం మొదటి భాగం ఉంటుందంటున్నారు.జగన్‌ను కలిసిన అనంతరం విజయవాడ నుంచి హైదారాబాద్‌కు తిరిగి వెళ్లేక్రమంలో మీడియాతో మాట్లాడుతూ వ్యూహం ఆత్మకథ కథను మించిన జీవితగాధ అన్నారు.సినిమా మొదటి భాగం 30శాతం పూర్తయిందని తెలిపారు.



# పలకరించిన నైరుతి

## పులకించిన తిరుమల

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు రాయలసీమను తాకడంతో ఆదివారం రాత్రి నుంచి జోరు వానకురుస్తోంది. సోమవారం ఉదయం కూడా సుమారుగా రెండుగంటలు పాటు తిరుమలలో బలమైన వర్షం కురిసింది. ఆ తరువాత చిరుజల్లులతో కూడిన వాన కురుస్తుండటంతో వాతావరణంలో మార్పువచ్చి చల్లగాలులు వీచాయి. సోమవారం ఉదయం నుంచి కురిసిన వర్షానికి తిరుమల ఆలయం ముందు, పరిసరాల్లో వర్షపు నీరు నిలిచింది. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు సమీపంలోని షెడ్లలో తలదాచుకున్నారు. విధుల్లో ఉండే సిబ్బంది, భద్రత సిబ్బంది గొడుగులు వేసుకుని కనిపించింది. నైరుతి పలకరింపుతో భక్తజనం ఎండవేడిమి నుంచి ఉపశమనం కలిగిందని పులకించారు. సాయంత్రం కూడా చిరుజల్లులు కురిశాయి.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

≫ కాలం ఎంత చదువైనా తాను చదివిస్తానని సోదరుని హత్యకు కారకులైన ఇటువంటి దుర్మార్గాలకు పాల్పడ్డవారికి తగిన బుద్ధి చెప్పే విధంగా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి సంఘటన ముఖ్యమంత్రి జగన్‌కో, వైఎస్సార్సీ మంత్రులకు, ఎంపి మోపిదేవి వెంకటరమణారావు కుటుంబ సభ్యులకో జరిగితే ఊరుకునేవారా అని ఆయన ప్రశ్నించారు. విజయవాడలో ముఖ్యమంత్రి ఇంటి సమీపంలో కాబోయే భార్యను అతికిరాతకంగా చంపితే నేటికి సరైన చర్యలు తీసుకోలేని పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. విశాఖపట్నంలో అధికార పార్టీ ఎంపి కుటుంబ సభ్యులను కిడ్నాప్‌చేసిన పరిస్థితిలు ఈ రాష్ట్రంలో నెలకొన్నాయని నిన్న అనంతపురంలో వెఎస్సార్సీ నాయకులు ఒక వ్యక్తికి చెందిన రూ.12కోట్లు చేసే ఆస్థిని కబ్జాచేసి స్వాధీనం చేసుకుంటే దానిని కాపాడుకోలేక యజమాని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగిందన్నారు. ఇటువంటి దురాగతాలను అరికట్టాలంటే రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిలబడి ఈ సైకో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉదయం 5.30 గంటల సమయంలో అమరనాథ్ హత్యకు గురైతే గుంటూరు ప్రభుత్వవైద్యశాలకు వెళ్ళే వరకు పోలీస్‌లు స్పందించని పరిస్థితి నెలకొనటం ఇక్కడ పని చేస్తున్న సిఐ నిర్లక్ష్యవైఖరికి నిదర్శనమన్నారు. అదేవిధంగా రాజవోలు గ్రామంలో ఈ దురాగ తాన్ని ప్రోత్సహించిన వైఎస్సార్సీ నాయకుడు జెస్సిరెడ్డిపై ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని తాము అధికారంలోకి వచ్చాక ఇటువంటి నాయకులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు.
ఈ సందర్భంగా అమరనాథ్ హత్య జరిగిన అనంతరం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఎంతో చొరవ తీసుకుని బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు పోరాడినతీరు ప్రశంసనీయమని చంద్రబాబునాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి దేవినేని, ఆలపాటి రాజా, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ,తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిపూట బడులే..

≫ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్నారు. 1.75లక్షలమంది ఉపాధ్యాయులలో 82వేల మంది బదిలీకి దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో 52వేలమందికిపైగా ఉపాధ్యాయులు బదిలీ అయ్యారని తెలిపారు.సీనియర్ హెడ్ మాస్టర్లను సెకండ్ ఎంఈవోలుగా నియమించామన్నారు. కొత్తగా 679 మంది సెకండ్ ఎంఈవో పోస్టులను భర్తీ చేసామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 355 ఎంఈవో వన్ పోస్టులు ఖాళీగా ఉండగా వాటిని కుడా సీనియర్ హెడ్ మాస్టర్లతో భర్తీ చేస్తామని తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:19/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 269153
2nd Prize Rs.7000/- 19203
3rd Prize Rs.3500/-
17910 18365 19724 22653 23249
35928 51100 70432 79850 93415
4th Prize Rs.200/-
0377 1385 3305 3490 6651 7029 8033
8756 9082 9190
5th Prize Rs.100/-
1654 5251 6168 6652 6675 7710 9016
9114 9145 9853
6th Prize Rs.50/-
0004 1221 2803 4366 6151 7897 9509
0028 1339 2883 4434 6181 7946 9576
0135 1398 2973 4637 6248 8089 9631
0371 1536 3128 4736 6254 8186 9723
0429 1687 3130 4856 6291 8193 9729
0581 1739 3290 4988 6638 8259 9787
0628 2053 3382 5092 6737 8355 9808
0712 2077 3465 5274 7001 8425 9868
0817 2089 3721 5294 7067 8720 9884
0844 2119 3945 5414 7423 8743 9912
0901 2311 3965 5460 7426 8802
0914 2615 4052 5568 7499 8827
0984 2629 4065 5601 7689 9150
0995 2684 4283 5887 7763 9445
1017 2718 4329 5996 7881 9468

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 184237
2nd Prize Rs.7000/- 42245
3rd Prize Rs.3500/-
08553 14859 22068 26538 36135
50777 54124 54502 54590 95611
4th Prize Rs.200/-
1417 1697 2248 2985 6032 6115 7182
7673 8487 9002
5th Prize Rs.100/-
1671 2758 2902 3118 3204 3429 5525
7229 7922 9557
6th Prize Rs.50/-
0032 1546 2949 4752 6470 8016 9277
0108 1548 3295 4806 6547 8022 9406
0175 1623 3728 4817 6813 8023 9424
0293 1761 3735 5379 6835 8064 9487
0422 1763 3782 5873 7093 8069 9511
0542 1855 3871 6173 7100 8090 9619
0610 1928 4009 6181 7116 8380 9877
0704 2129 4076 6192 7163 8667 9962
0752 2183 4127 6221 7196 8668 9978
0787 2325 4190 6262 7260 8690 9990
0808 2533 4316 6277 7631 8751
0830 2609 4317 6306 7752 8753
0920 2692 4400 6314 7885 8919
1235 2745 4426 6416 7906 8980
1530 2856 4729 6452 7935 9135

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:19/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 914319
2nd Prize Rs.7000/- 64920
3rd Prize Rs.3500/-
06934 07448 15135 17841 33932
39471 40739 46833 62417 77317
4th Prize Rs.200/-
2074 2296 2611 4477 4719 5648 5879
6525 6996 8388
5th Prize Rs.100/-
0547 0971 2428 4643 4963 5309 5896
6048 8400 9478
6th Prize Rs.50/-
0016 1848 3136 4221 5788 7768 8810
0159 2031 3169 4332 5919 7804 9401
0293 2037 3293 4366 5950 7853 9443
0315 2051 3300 4434 6133 7876 9610
0563 2117 3307 4483 6160 8020 9644
0577 2340 3327 4565 6358 8076 9666
0609 2487 3366 4861 6416 8101 9669
0655 2544 3425 5220 6667 8137 9901
0694 2575 3587 5273 7088 8204 9926
0878 2598 3646 5302 7219 8228 9975
0916 2716 3660 5495 7329 8237
0994 2787 3795 5540 7685 8238
1257 2867 3808 5572 7753 8326
1740 2998 4103 5698 7754 8733
1776 3066 4124 5704 7761 8762

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 247798
2nd Prize Rs.7000/- 72633
3rd Prize Rs.3500/-
04036 13261 33638 43837 43890
47150 47945 62789 87504 99369
4th Prize Rs.200/-
0241 0980 4741 5052 6592 6707 7765
8344 8695 9183
5th Prize Rs.100/-
1125 1503 2497 2540 3724 5740 8083
9395 9410 9514
6th Prize Rs.50/-
0148 1488 3026 4507 6143 7436 8758
0294 1520 3088 4709 6147 7442 8804
0337 1534 3181 5090 6165 7477 8969
0438 1541 3186 5228 6236 7517 9045
0598 1700 3196 5422 6354 7713 9085
0858 1917 3208 5493 6395 7715 9217
0904 1950 3257 5511 6448 7775 9402
0998 1974 3316 5537 6563 7911 9428
1067 2348 3358 5577 6605 7922 9491
1128 2673 3505 5582 6709 8099 9839
1131 2775 3579 5734 6719 8105
1196 2853 3867 5929 6882 8308
1226 2869 4201 5994 6891 8334
1286 2882 4263 6013 6949 8608
1400 2928 4472 6122 7373 8636

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:19/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 636405
2nd Prize Rs.7000/- 65572
3rd Prize Rs.3500/-
11452 20740 27950 38944 56288
58552 59156 77836 79334 79551
4th Prize Rs.200/-
0718 1332 1361 1790 2878 2978 5595
7808 8424 8579
5th Prize Rs.100/-
0373 1628 1837 2274 2816 3195 3327
3955 4470 8924
6th Prize Rs.50/-
0196 2011 3286 4833 6271 7654 8823
0240 2403 3370 5230 6325 7728 8897
0326 2440 3531 5259 6345 7768 8971
0339 2603 3542 5283 6386 7783 9009
0738 2642 3555 5379 6498 8242 9225
0808 2691 3650 5412 6503 8371 9275
0877 2833 3710 5420 6555 8493 9313
0902 2903 3745 5514 6588 8512 9550
0956 2915 4115 5543 6646 8555 9743
1113 2942 4371 5738 6652 8598 9943
1151 2947 4419 5980 6737 8712
1352 3010 4500 6051 7034 8734
1467 3211 4606 6119 7088 8798
1504 3214 4672 6120 7271 8805
1795 3274 4730 6123 7387 8814

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 233846
2nd Prize Rs.7000/- 91671
3rd Prize Rs.3500/-
29139 47872 48227 56265 59648
73896 81798 84917 92294 95083
4th Prize Rs.200/-
1711 3412 3541 3665 3921 4815 6552
7308 7911 9772
5th Prize Rs.100/-
0436 0978 1529 2524 3131 3381 4693
5457 8244 8656
6th Prize Rs.50/-
0057 1522 3353 4845 6769 7741 9292
0145 1546 3484 5169 6824 7749 9410
0195 1810 3557 5219 6882 7758 9414
0339 1819 3663 5300 6906 7773 9476
0412 1999 3713 5431 6979 7789 9477
0445 2029 3817 5602 6991 8015 9582
0676 2468 4137 5687 7094 8258 9641
0730 2595 4192 5813 7113 8362 9712
0734 2679 4468 5815 7186 8659 9774
0764 2748 4517 5840 7332 8684 9874
0995 2798 4655 5956 7356 8748
1042 2902 4656 5994 7445 8844
1104 2923 4733 6060 7474 8849
1275 2968 4745 6136 7659 8888
1333 3223 4792 6729 7663 9237

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:19/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 414173
2nd Prize Rs.7000/- 56662
3rd Prize Rs.3500/-
03470 07614 14947 16260 48805
53782 55695 63917 81218 85917
4th Prize Rs.200/-
0483 0859 0953 1918 2279 2479 2579
2676 3854 4268
5th Prize Rs.100/-
1234 1296 2359 3450 6061 6208 6294
7158 7162 8655
6th Prize Rs.50/-
0093 1290 3081 4778 6186 7263 9176
0122 1647 3101 4811 6280 7403 9225
0266 1754 3781 4870 6295 7605 9267
0303 1939 3820 5108 6306 7715 9272
0416 2144 3921 5242 6382 7865 9389
0425 2219 4034 5272 6483 8046 9624
0517 2252 4055 5379 6588 8049 9678
0585 2367 4122 5508 6609 8419 9886
0600 2517 4308 5554 6693 8696 9901
0616 2598 4487 5631 6695 8765 9980
0624 2623 4568 5770 6718 8926
0770 2727 4586 5882 6944 9066
0828 2758 4600 6042 7060 9103
1198 2961 4631 6063 7215 9123
1289 3035 4774 6119 7226 9131

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 744477
2nd Prize Rs.7000/- 39517
3rd Prize Rs.3500/-
18665 25687 43094 44968 49926
56973 59176 81939 86520 89970
4th Prize Rs.200/-
1412 1632 2127 3502 5681 5887 6225
6908 8007 8713
5th Prize Rs.100/-
1140 1702 1792 1799 1889 2095 2455
2500 8770 9331
6th Prize Rs.50/-
0043 1747 2799 4198 5480 7486 9362
0263 1759 3256 4202 5584 7490 9440
0293 1766 3310 4455 5608 7770 9464
0394 1858 3464 4723 5936 7784 9468
0486 1879 3515 4840 6094 8012 9469
0495 1972 3561 4984 6105 8029 9482
0624 2029 3564 5070 6142 8230 9490
0632 2036 3703 5125 6192 8301 9564
0932 2044 3727 5130 6227 8415 9852
1011 2123 3912 5219 6593 8511 9890
1107 2218 3947 5273 6622 8845
1256 2270 3965 5278 7289 9135
1364 2461 4089 5285 7291 9165
1453 2554 4123 5309 7376 9275
1497 2642 4139 5347 7478 9289

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:19/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 336486
2nd Prize Rs.7000/- 28655
3rd Prize Rs.3500/-
00623 07480 21431 30930 60980
67109 74216 75695 79099 81167
4th Prize Rs.200/-
2219 3050 5190 6228 7080 7293 7498
8884 9502 9505
5th Prize Rs.100/-
1138 2507 3741 3881 4219 5575 6020
6072 6585 8769
6th Prize Rs.50/-
0089 1378 2816 4611 5806 7328 8422
0090 1427 2914 4612 5911 7349 8497
0143 1581 2996 4766 5944 7415 8543
0264 1667 3025 4797 5962 7508 8766
0296 1679 3129 4832 5989 7517 8880
0381 1739 3204 4873 6018 7618 8972
0408 1828 3330 4893 6143 7640 9105
0417 1884 3439 5006 6313 7641 9365
0599 1938 3849 5145 6341 7771 9690
0600 1998 3865 5158 6379 7919 9931
0721 2006 3909 5191 6402 8079
0787 2105 4172 5247 6581 8109
1029 2111 4370 5441 6765 8247
1081 2280 4428 5477 6927 8377
1310 2374 4604 5532 7095 8403

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 845729
2nd Prize Rs.7000/- 37357
3rd Prize Rs.3500/-
01809 03377 10633 13443 27694
37710 39005 41488 44090 93854
4th Prize Rs.200/-
1371 1582 1826 3833 4796 4884 6012
6581 7657 9217
5th Prize Rs.100/-
0970 4636 4734 4816 7129 7802 7910
8187 9846 9982
6th Prize Rs.50/-
0010 1688 2893 4397 5899 7052 8919
0019 1804 3031 4581 5924 7070 8929
0039 1813 3079 4589 5929 7353 9016
0111 1993 3095 4809 6151 7396 9049
0178 2063 3383 4859 6204 7613 9342
0210 2298 3434 5063 6209 7643 9398
0230 2329 3542 5075 6409 7646 9578
0298 2455 3576 5340 6528 7688 9722
0550 2467 3679 5406 6555 7734 9801
1108 2546 3699 5543 6662 7864 9946
1163 2585 3926 5625 6701 8112
1292 2685 4028 5711 6874 8184
1408 2719 4153 5765 6888 8228
1410 2736 4354 5771 6909 8458
1600 2785 4368 5875 7030 8589

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:19/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 952978
2nd Prize Rs.7000/- 85241
3rd Prize Rs.3500/-
17541 28430 28946 39211 41722
52184 63812 74205 85909 96305
4th Prize Rs.200/-
0536 0561 1111 5081 6632 7372 7729
8245 9503 9937
5th Prize Rs.100/-
0238 0751 2165 2439 3181 3194 5646
5722 7311 8652
6th Prize Rs.50/-
0078 2131 3405 4911 6397 7126 8776
0181 2158 3409 5092 6409 7159 9139
0333 2171 3474 5123 6539 7327 9184
0358 2206 3614 5148 6628 7338 9210
0440 2365 3633 5238 6642 7494 9276
0455 2455 3657 5272 6695 7590 9492
0607 2683 3937 5473 6713 7833 9567
0826 2738 3939 5720 6885 8301 9583
0945 2773 3958 5742 6894 8307 9711
1167 2919 4021 5828 6898 8337 9977
1407 3090 4075 5842 6919 8407
1494 3096 4199 6003 6938 8456
1808 3179 4537 6036 6951 8481
1873 3387 4642 6196 6992 8495
2042 3388 4836 6332 7067 8614

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 173132
2nd Prize Rs.7000/- 51643
3rd Prize Rs.3500/-
16498 27466 38287 49605 51176
62815 73570 84423 95463 95978
4th Prize Rs.200/-
2961 3196 4269 5879 7892 7943 8948
9103 9859 9966
5th Prize Rs.100/-
0104 0602 3003 3239 3602 4156 4422
4630 7430 9525
6th Prize Rs.50/-
0052 1820 2579 3988 5468 7426 8571
0094 1902 2616 4046 5472 7523 8593
0250 1939 2711 4088 6024 7660 8898
0351 1940 2955 4387 6045 7715 9308
0483 2042 3037 4418 6151 7716 9450
0577 2216 3054 4487 6161 7836 9454
0717 2233 3176 4766 6205 7992 9595
0727 2288 3227 4810 6282 8007 9618
0758 2405 3383 4880 6658 8131 9885
0969 2442 3606 4914 6712 8216 9962
1360 2463 3620 4923 6830 8292
1361 2522 3767 5132 7135 8439
1384 2525 3776 5176 7167 8444
1733 2531 3833 5190 7182 8451
1740 2553 3944 5299 7403 8523

# 10 లక్షల నకిలీ ఓట్లు తొలగించాం

## ఎటువంటి ఫిర్యాదు రాలేదు: చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 10 లక్షల నకిలీ ఓట్లను తొలిగిస్తే ఒక్క ఫిర్యాదు రాలేదని ఎపి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సిఇఒ) ముకేష్‌కుమార్ మీనా వెల్లడించారు. అవన్ని డూప్లికేట్ ఓట్లు కాబట్టే ఎవరు ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాలేదన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు రానున్న తరుణంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఓటరు కార్డుకు ఆధార్ కార్డును ఇంకా జత చేయలేదని, కేవలం ఆధార్ సమాచారం మాత్రమే తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.ప్రతీ ఏడాది ఓటర్ల జాబితా ప్రకటించే సమయంలో సాధారణంగా ఓటర్లు 1 శాతం పెరుగుదల ఉంటుందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నిర్దేశిత సంఖ్యలో ఓటర్లు ఉండాలి. ఎపిలో 3-4 శాతం మేర పెరుగుదల ఉండటం గుర్తించామన్నారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఒకే ఫోటోతో ఉన్న 15లక్షల మంది ఓటర్లను గుర్తించామన్నారు. 2022లో 10 లక్షల మందిని గుర్తించి జాబితా నుంచి తొలిగించామన్నారు. డూప్లికేట్ ఓట్లను మాత్రమే తొలిగించామన్నారు.ఓట్లు తొలిగింపుపై చాలా కథనాలు రావడాన్ని గమనించామన్నారు. దానికి వెనుక ఈ తరహా కారణాలున్నాయన్నారు. ప్రస్తుత డేటాప్రకారం పెద్దసంఖ్యలోఓట్లను తొలిగించటం అన్నది అవాస్తమం అన్నారు. ఓటర్ల జాబితాను సవ్యంగా రూపొందించాలన్నదే ఎన్నికల సంఘంఉద్దేశం,1,62కోట్లు ఇంటినంబర్లు రాష్ట్రంలో ఉన్నాయి. వాటిలో 3.98కోట్లు మంది ఓటర్లు ఉన్నారు. 50కంటే ఎక్కువ ఓట్లుఉన్న ఇంటి నంబర్లు 2,100వరకు ఉన్నాయన్నారు. ఇందులో సిబ్బంది నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం ఉండవచ్చునన్నారు.
అలాగే కావాలని చేసినవి కుడా ఉండొచ్చునన్నారు. అక్టోబర్ 15 నాటికి తదుపరి ఓటర్ల ముసాయిదా జాబితా సిద్ధం చేస్తామన్నారు. ఆ సమయానికి ఈ తరహా పొరపాట్లు లేకుండా జాబితాను రూపొందించి విడుదల చేస్తామన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోను ఈ తరహాలోనే జరిగిందని భావిస్తున్నామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో కావాలని ఓట్లు తొలిగించిన ఇద్దరు బీఎల్‌ఓలను సస్పెండ్ చేసామన్నారు. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు అయ్యేందుకు వీల్లేదన్నారు,దీనిపై ఇప్పటికే ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

# ఇంటర్‌బోర్డు కమిషనర్‌గా సౌరబ్‌గౌర్ నియామకం



**విజయవాడ జూన్19 ప్రభాతవార్త:** ఇంటర్‌బోర్డు కమిషనర్‌గా 2002 ఐఎస్ బ్యాచ్‌కు చెందిన సౌరబ్ గౌర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెవి.జవహర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు (జిఓ.ఆర్‌టి.నెంబర్.1211) జారీ చేశారు. ప్రస్తుతం కమిషనర్ (ఎఫ్ఏసీ)గా విధులు నిర్వహిస్తున్న ఎంవి.శేషగిరి బాబును అదనపు బాధ్యతలనుండి తప్పించారు. సౌరబ్‌గౌర్‌ను ఉన్న ఫలంగా బాధ్యతలు స్వీకరించాలని ఉత్వర్వుల్లో పేర్కొన్నారు.

# రా చీఫ్‌గా రవిసిన్హా

≫ కల్లా పదవీకాలం పూర్తి కావస్తుండటంతో వైదొలుగుతున్నారు. 1988 బ్యాచ్ ఛత్తీస్‌ఘర్ కేడర్ ఐపిఎస్ అధికారి అయిన సిన్హా ప్రస్తుతం ఈవిభాగంలో సెకండ్‌ఇన్ కమాండ్‌గా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా గడచిన ఏడేళ్లుగా ఆపరేషన్ డివిజన్‌ను కూడా పర్యవేక్షిస్తున్నారు. సిక్కు ఉగ్రవాదం, మణిపూర్‌లో జాతుల వైరం వంటి తక్షణ సవాళ్లమధ్య ఆయన రాచీఫ్‌గా నియమితులయ్యారు. సామంత్ తర్వాత రెండేళ్లపాటు రవి ఈ పదవిలో కొనసాగుతారు. జమ్ముకాశ్మీర్, ఈశాన్యం, వామపక్ష విభాగం ఉగ్రవాదం వంటి అంశాల్లో మంచి అవగాహన ఉన్న అధికారి. రా విభాగంకు సమాంతరంగాపనిచేస్తున్న ఇంటెలిజెన్స్ బ్యూరో దేశీయ నిఘా వ్యవహారాలుచూస్తుంది. తెరవెనుక ఆపరేషన్లతో నడిచే ఈ విభాగాన్ని సిన్హా బ్యాచ్‌మేట్ తపన్‌డేకా పర్యవేక్షిస్తున్నారు. ఐబికి సుదీర్ఘకాలంగా ఆయనే చీఫ్‌గా ఉన్నారు. రా విభాగంలో ఆధునిక టెక్నాలజీని జోడించి రహస్యసమాచారం సేకరించడంలో అందెవేసిన చేయిగా మారారు. మానవ వనరులతోపాటు టెక్నాలజీనికూడాజోడించి సమాచార విశ్లేషణలో సంస్కరణలు తీసుకువచ్చారని చెపుతున్నారు. అత్యంత సాదాసీదాగా కనిపించే రవిసిన్హా ఇంటెలిజెన్స్ విభాగంలో అత్యంత ప్రతిష్ట కలిగిన వ్యక్తి. జమ్ముకాశ్మీర్; ఈశాన్యం, వామపక్ష ఉగ్రవాదం వంటి అంశాల్లో ఆయనకు మంచి అనుభవం ఉందని చెపుతున్నారు. ప్రస్తుత చీఫ్ సామంత్‌కుమార్‌గోయల్ 1984 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. పంజాబ్‌కేడర్‌నుంచి వచ్చారు. పదవీకాలం పూర్తికావడంతో ఈనెల 30వ తేదీ దిగిపోతున్నారు. 2001లో చేరిన ఆయన సుదీర్ఘకాలం పనిచేసారు. 2019లో ఏజెన్సీ చీఫ్ బాధ్యతలుచేపట్టారు. రెండుసార్లు పదవీకాలం పొడిగించారు. రావిభాగానికి నాలుగేళ్లపనిచేసారు. బాలాకోట్ వైమానికదాడుల ప్రణాళికలో కీలకంగా వ్యవహరించారు. పుల్వామా దాడికి ప్రతిగా 2019లో జరిగిన బాలాకోట్ దాడుల వ్యూహకర్త అని సీనియర్ అధికారులు చెపుతుంటారు.

## వారం - వర్జ్యం

**20-6-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె మృగశిర
విదియ ఉ.10-57; పునర్వసు రా.09-06
వర్జ్యం ఉ.08-02 ల 09-46
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృషభం:** సామాన్య ధన లాభం.కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. వృత్తి రంగాల్లో వున్నవారికి ఆశాజనకం.

**కర్కాటకం:** విలువైన వస్తువులు కొనుగోలు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**సింహం:** పదోన్నతి సూచనలున్నాయి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**కన్య:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**ధనుస్సు:** ప్రశాంతత కరువవుతుంది. సామాన్య ధన లాభం.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగం లభిస్తుంది.

**మీనం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సిఎం జగన్‌ను కలుసుకున్న విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ,ఆడిటర్ జివి

### - తన కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారంపై సిఎం జగన్‌కు వివరించిన వైనం

**విజయవాడ,జూన్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబసభ్యులు,ఆడిటర్ జీవీతో కలిసి సోమవారం సమావేశమయ్యారు.విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



కుమారుడు,కుటుంబసభ్యులు,ఆడిటర్ జీవీలను కిడ్నాప్ చేసారు.హేమంత్ అనే పాత నేరస్తుడు తన అనుచరులతో కలిసి ఒక పథకం ప్రకారం వారిని కిడ్నాప్ చేసారు. రూ.1.75కోట్లు వరకు నగదు అపహరించారు.ఈ పరిణామాల నడుమ పోలీసులు వారిని రక్షించి, నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు.నిందితుల నుంచి కొంత డబ్బు రికవరీ చేసారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం ఈ ఘటన సంచలనం సృష్టించింది.రాజకీయంగాను విమర్శలకు దారి తీసింది.ఏకంగా ఎంపీ కుటుంబ సభ్యులనే కిడ్నాప్ చేయడం పోలీసు వైఫ్యలమేని ఆరోపించాయి. ఎంపీ కుటుంబానికే ఇలా జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించాయి. కొందరు విపక్ష సభ్యులు ఈ అంశాన్ని అంతర్గత రాజకీయ కోణంలో విమర్శలు చేసారు.విశాఖలో శాంతిభద్రతల పరిస్ధితి సరిగ్గాలేదని విపక్షాలు విమర్శలు చేసాయి.డీజీపీ రాజేంద్రనాథ్ ఈ విమర్శలను ఖండించారు.విశాఖలో శాంతిభద్రతలు సరిగ్గానే ఉన్నాయని వివరించారు.ఈ నేపథ్యంలో విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.ఆయనతో జరిగిన సమావేశంలో జరిగిన ఘటన వివరాలను విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వివరించారు.ఈ ఘటన తమకు ఆందోళన కలిగించినా, సీఎం జగన్ ఇచ్చిన భరోసా,గంటల వ్యవధిలో నిందితులు రౌడీ షీటరు హేమంత్‌ను అతని అనుచరులను అరెస్ట్ చేయించినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదలు తెలిపారు.పోలీసులు ఈ కిడ్నాప్ వ్యవహారంలో స్పందించిన తీరును విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సీఎం జగన్ ఎదుట ప్రశంసించారు.ఈ విషయంలో విపక్షాలు కట్టుకథలు అల్లుతున్నాయని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వా ఖ్యానించారు.విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబానికి,ఆడిటర్ ఆంజనేయులకు పూర్తి రక్షణ కలిగిస్తామని సీఎం జగన్ తెలిపారు.ఒక అనుహ్య సంఘటన సందర్భంలోను ఎంతో ఆత్మస్ధయిర్యంతోను.తమ పట్ల్ల నమ్మకంతోను వ్యవహారించిన విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణను సీఎం జగన్ అభినందించారు.

# రూ.40.50కోట్లతో వ్యర్థాల నిర్వహణ

### ముంబై సంస్థకు టెండర్లు
### రూ.4.15కోట్లతో అదనపు లడ్డూకౌంటర్లు
### గుజరాత్ గాంధీనగర్, రాయ్‌పూర్‌లో శ్రీవారి ఆలయాలు
### నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా వెహికల్ స్కానర్లు
### టిటిడి ధర్మకర్తలమండలి కీలక నిర్ణయాలు



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠమ్ తిరుమలకొండపై ప్రతిరోజూ పోగయ్యే వ్యర్థపదార్థాలు సేకరణ, దాని నిర్వహణ మూడుసంవత్సరాల పాటు ముంబైకి చెందిన ఫెసిలిటీ ప్రాపర్టీ మేనేజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అప్పగించేందుకు టెండర్లు ఆమోదించారు. తిరుమలలోని శ్రీవారి సేవాసదన్, వకుళమాత విశ్రాంతి గృహం, పిఎసి 3,4 ,బిటైప్,డిటైప్ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఎఫ్ఎంఎస్ సేవలను అదే సంస్థకు అప్పగించేందుకు 29.50కోట్లతో టెండర్లు ఆమోదం తెలిపారు. తిరుమలలో భక్తుల రద్దీకి తగ్గట్లు అదనపు లడ్డూలను విక్రయించేందుకు వీలుగా ఇప్పటికే ఉన్న 61వరకు లడ్డూకౌంటర్లతో బాటు అదనంగా మరికొన్ని లడ్డూకౌంటర్లు నిర్మించేందుకు 4.15కోట్ల రూపాయలతో ఆమోదం తెలియజేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో, ఛత్తీస్‌ఘడ్‌లోని రాయపూర్‌లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దాదాపు ఐదుగంటలపైగా తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, మూరంశెట్టి రాములు, మారుతీప్రసాద్,మధుసూదన్‌యాదవ్, పార్థసారధి, టిటిడి జెఇఒలు సదాభార్గవి,వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీలతో కలసి నిర్వహించారు. ఈ సమావేశంలో తీర్మానించిన వివరాలను సాయంత్రం మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు ఎలాంటి నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో మరింత నిశితంగా పటిష్టంగా తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించి నిషేధిత పదార్థాలను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల వెహికల్ స్కానర్లను కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛతిరుమలలో వివిధ ప్రాంతాల్లో స్టెయిన్‌లెస్ స్టీల్ చెత్తకుండీల ఏర్పాటుకు 3.10కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతినిచ్చారు. టిటిడిలోని వివిధ విభాగాల అవసరాల కోసం పనిభారం మేరకు అవసరమైనవన్ని కంప్యూటర్లు కొనుగోలుకు 7.44కోట్లు మంజూరుకు ఆమోదించారు. 4.15కోట్ల రూపాయల శ్రీవాణి నిధులతో కర్నూలు జిల్లా అవుకు మండలం సీతారామాపురం గ్రామంలోని పద్మావతి గోదాదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయానికి 4రాజగోపురాల నిర్మాణానికి టెండర్లు ఆమోదించారు.దాతల నుంచిసేకరించే 4కోట్ల రూపాయలు విరాళాలతో కడపజిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయంలో అన్నప్రసాద భవనం నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నంద్యాలజిల్లా యాగంటిలో 2.40 కోట్ల రూపాయలతో టిటిడి కల్యాణమండపం నిర్మాణం చేపట్టనున్నారు. ధర్మప్రచారంలో భాగంగా జమ్మూలో 24నెలల వ్యవధిలో వెంకన్న ఆలయం నిర్మించి, మహాసంప్రోక్షణతో భక్తులకు దర్శనం కల్పిస్తున్నామన్నారు. తెలంగాణా సిద్దిపేటలో దేవదేవుడు వెంకన్న ఆలయ నిర్మాణానికి 6ఎకరాల స్థలం కేటాయిస్తామని సిఎం కెసిఆర్ రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌కు లేఖరాశారన్నారు.

ముఖ్యమంత్రి ఆదేశాలతో అక్కడ స్వామివారి ఆలయం నిర్మిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా రోజుకు వెయ్యిటిక్కెట్లు కేటాయించగా ఇందులో 500 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో ముందుగానే విడుదల చేస్తున్నామని, మిగిలిన టిక్కెట్లు తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో జారీ చేస్తున్నామన్నారు. భక్తులు ఈ టిక్కెట్లు పొంది ప్రశాంతంగా దేవదేవుడిని కులశేఖరపడి వద్ద నుంచి దర్శనం చేసుకుని సంతృప్తిచెందుతున్నారన్నారు.



# ఎస్వీ అన్నప్రసాదంకు విరాళం

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులకు రుచిగా,శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాలను మరింతగా భక్తులకు అందించేందుకు వీలుగా దాతలు విరాళాలందిస్తున్నారు. సోమవారం తిరుమల అన్నమయ్యభవనంలో 2లక్షలు రూపాయలు చెక్కును రాఘవేంద్ర టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.



# వెంకన్న సేవలో విద్యారణ్యభారతిస్వామి

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానం పీఠాధిపతి జగద్గురు విద్యారణ్యభారతి తీర్థస్వామి దర్శించుకున్నారు.శిష్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న విద్యారణ్య భారతి స్వామికి ఆలయ పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి,అర్చకులు ఆలయ సాంప్ర దాయంగా స్వాగతం పలికారు. ఆనందనిలయం లోని వెంకన్నను దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జనసేన నేత పవన్‌ది రౌడీ మనస్తత్వం

### ఆయన ఎవ్వరిని ఏమీ చేయలేరు - మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత తరచు చంద్రబాబు రాసిచ్చిన రాత ప్రతిని బట్టి తనకు ప్రాణహని ఉందంటూ



సొల్లు కబుర్లు చెబుతున్నారని మాజీ మంత్రి, వైకాంగ్రెస్ కీలక స్పోక్స్‌మెన్ పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. ప్రాణహని ఉంటే ఏనాడైనా పోలీసులకు పవన్ చెప్పాడా?అన్నారు.ఆయనకు చంద్రబాబు వల్లే ప్రాణహని ఉందని ఉన్నారు.ఈ విషయంలో పవన్ జాగ్రత్త పడాలన్నారు.పవన్ తమ పార్టీకి ఎటువంటి పరిస్ధితుల్లో పోటీ కాదని,కాలేదన్నారు. పవన్ సినిమాల్లో తప్ప బయట ఎవడిని కొట్టలేదని దుయ్యబట్టారు.తన దగ్గర పనిచేసే సిబ్బందిని తప్ప ఎవడ్ని కొట్టలేదన్నారు.పవన్ కల్యాణ్ వారాహి యాత్రలో చేసు్తన్న కొన్ని వ్యాఖ్యలపై పేర్నినాని స్పందించారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ 14 ఏళ్ళ చంద్రబాబు అరాచక పాలనను ప్రశ్నించాడా ?, చంద్రబాబుని ఏ నాడైనా కొట్టాడా? అని నిలదీసారు. నారా లోకేష్ అవినీతి పరుడని గతంలో పవన్ కల్యాణ్ ఆరోపించిన విషయాన్ని మరిచిపోయాడా అన్నారు.లోకేష్‌ను గుడ్డలిప్పి కొట్టగలిగాడా? అన్నారు.పవన్‌ది రౌడీ మనస్తత్వం అన్నారు.అందుకే ఆ తరహాలోనే మాట్లాడుతున్నారన్నారు.చంద్రబాబుతో పొత్తు అనగానే పవన్ వెనకాల కాపులు తిరగం మానేశారన్నారు. కాపులను మోసం చేయడం కసం సీఎం అవుతానని పవన్ అంటున్నాడన్నారు.ఎన్నికల ముందు చంద్రబాబుతో పవన్ కలిసిపోవడం ఖాయం అన్నారు.సీఎం జగన్‌ను ఎదుర్కోవడం పవన్ కల్యాణ్ వల్లకాదన్నారు.సీఎం జగన్ ఎన్నికల సమయంలో,పాదయాత్రలో చేయగలిగిన వాగ్దానాలు ఇచ్చారన్నారు.వాటినే అమలు చేసారన్నారు.98శాతం వాగ్దానాలను అమలు చేసారు,మిగిలినవి చేస్తారు.ప్రజా సంక్షేమ ఆకాంక్ష సీఎం జగన్‌దన్నారు. సంక్షేమ పథకాలు జరుగకుండా ఆపేయలన్నది పవన్ ఆయన దత్త తండ్రి చంద్రబాబుదన్నారు. ప్రతి ఎన్నికల సందర్భంలో అనేక వాగ్దానాలు చం ద్రబాబు చేసాడన్నారు.అమలు చేయకుండా ఏకంగా ఎన్నికల ప్రణాళికలనే మాయం చేసాడన్నారు.జనాన్ని రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలనుకుంటే పవన్,చంద్రబాబు భవిష్యత్తులో రాజకీయాల్లోనే లేకుండానే పోతారన్నారు.సీఎం జగన్ ప్రజలను నమ్ముకున్నారన్నారు.జనం జగన్ విశ్వసిస్తున్నారు.జనమే జగన్ బలమన్నారు.

# ధార్మిక కార్యక్రమాలకు పెద్ద పీట

### ముచ్చివోలు రామాలయ అభివృద్ధికి సిఎం కోటి మంజూరు - ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ - ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని రాజుల కాలం నాటి ఆలయాల మహర్థశకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద సంప్రదాయ బద్ధంగా ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న 'శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల' గోడపత్రికల ఆవిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా వచ్చారు. ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి,ఆర్‌జెసి కెవి సాగర్‌బాబు పర్యవేక్షించారు.



ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరునాళ్లు గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఏ,ఛైర్మెన్,ఇఓ

**అనుబంధ ఆలయాలకు మహర్ధశ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి చుట్టుపక్కల అనుబంధ ఆలయాలున్నాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి అన్నారు. ముఖ్యంగా మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి స్వగ్రామంలో నీలకంఠేశ్వరస్వామి,తొండమనాడులో టిటిడి సారధ్యంలో నిర్వహిస్తున్న వెంకటేశ్వరస్వామి ఆలయం, బొక్కసం పాళెంలోనూ,ఏర్పేడుమండలంలో గుడిమల్లం ఆలయాలు ఉన్నాయన్నారు.ఇవి కాకుండా చిన్న ఆలయాలు ఉన్నాయన్నారు. వీటి అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ఇప్పటికే నాలుగు ఆలయాల అభివృద్ధి పూర్తి చేసి కుంబాభిషేకానికి సిద్ధం చేసినట్లు వివరించారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు గ్రామంలో సీతారామస్వామి సమేత ఆలయ నిర్మాణానికి రూ,కోటి నిధులు మంజూరు చేయటం ఆయనకు ఈ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టికి నిదర్శనం అన్నారు.ఇలా చిన్న, అనుబంధ ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. ఇక పురాతనమైన రాజుల కాలం నాటి శిధిలావస్థకు చేరుకున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ, పునర్నిర్మాణాన్ని రూ.6కోట్లతో చేపట్టామన్నారు. ఆలయాల అభివృద్ధి అంతా వైయస్ఆర్ సిపి హయాంలోనే జరుగుతుందని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి అన్నారు.

**గోడపత్రికల అవిష్కరణ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో 15రోజులుగా భారత పఠనం జరుగుతుందని ఈ నెల 23 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా స్థానిక సంప్రదాయం మేరకు ప్రచారానికి గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎంఎల్ఏకు వివరించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.ఈ ఏడాది అగ్నిగుండంలో ప్రవేశించే భక్తులకు కంకణాలు ఉచితంగా అందించుటకు నిర్ణయించామన్నారు.ఈకార్యక్రమాల్లో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,కరుణాకర్‌గురుకుల్,పౌరోహితులు అర్ధగిరి,ధర్మకర్తల మండలి సభ్యులు సుమతి,కొండూరు సునీత,జయశ్యామ్,మున్నారాయల్ తదితరులు పాల్గొన్నారు.

# పాతరాళ్లు నాణ్యత ప్రమాణాలుంటేనే వాడాలి: దేవాదాయశాఖ స్థపతి



ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పనులను పరిశీలిస్తున్న స్థపతి పరమేశ్వరప్ప

**శ్రీకాళహస్తి,జూన్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం కాలం చెల్లటంతో ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో ధర్మకర్తల మండలి రూ.6కోట్లతో పునర్నిర్మాణం చేపట్టారు.ఈ పనులను ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ తీసుకొని పనులు ప్రారంభించారు.ఈ పనులను సోమవారం రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించారు. ఆయనతో పాటు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నారు.ఆలయ పనులను పరిశీలించిన స్తపతి పరమేశ్వరప్ప మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విభాగానికి సూచనలిస్తూ నూతనంగా నిర్మిస్తున్న దేవాలయం కనీసం వెయ్యి సంవత్సరాల మనుగడ ఉండేలా ప్రాచీన డిజైన్‌లో ఆలయ పునర్నిర్మాణం జరగాలని ఇంజనీరింగ్ శాఖను ఆదేశించారు.ప్రస్తుతం పునాదులనిర్మాణం జరుగుతుంది. ఆలయ నిర్మాణాన్ని పరిశీలించిన ఆయన అడుగడుగునా రాతిని పరిశీలించారు. పాత రాతి పరిస్థితి అలాగే కొత్తగా కుప్పం నుంచి తెప్పించిన రాతిని పరిశీలించారు. రాతి నిర్మాణం ఎంతో ముఖ్యమైనదని దానిని కూర్పు చేయటంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అంతేకాక పనులు జరిగే సమయంలో ఆలయ స్థపతి పర్యవేక్షణ ఎంతో ముఖ్యమన్నారు. పురాతన కాలంలో ఇక్కడ పరిపాలించిన రాజులు ఆలయాన్ని నిర్మించారు. ప్రస్తుతం అన్ని సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ నిర్మాణం జరగాలని సూచించారు. ఏ చిన్న పొరబాటు కకూడా లేకుండా చేయాలన్నారు. ఆలయ నిర్మాణంలో కొన్ని పాత రాళ్ళను వాడుతున్నట్లు గుర్తించిన స్తపతి పరమేశ్వరప్ప రాతి బండలను నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని వాడాలన్నారు.అంతేకాక ఆయా దశల్లో నిర్మాణానికి సంబందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఊరందూరు గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయం రూ.30లక్షలతో జీర్ణోద్ధారణ చేస్తున్నారు. ఇక్కడ రాతి పనులు జరుగుతున్నాయి. శిల్పిపనులను సోమవారం శ్రీకాళహస్తికి వచ్చిన స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించారు.ఇక్కడ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయుటకు సూచించామన్నారు.దేవాదాయశాఖ పరిధిలో అవసరమైన చోట పనులు చేపడుతున్నామని వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో వర్షాకాలం రాకముందే లీకేజీల సమస్య పరిష్కారానికి సూచించామన్నారు.ఈ పరిశీలనలో ఆలయ ఇఇ నూకరత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ కిషోర్ కుమార్, ప్రతాప్, వపన్‌కుమార్, రాజేశ్వరి, శోభారాణి,సూర్య ప్రసాద్,బాలాజి,ఆలయ సహాయ స్థపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వానలు కురవాలి - పంటలు పండాలి

### రాష్ట్రం సుభిక్షం కావాలంటూ మృత్యుంజయ అభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది.ఆలయంలో వెలసిన మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద స్వామికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు, అలంకారాలునిర్వహించారు. వానలు సమృద్ధిగా కురవాలని,చుట్టుపక్కల పంటలు బాగా పండించాలని సమాజం సుభిక్షం చేయాలని కోరుతూ భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల



నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించ బడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల వినరగహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది.



మహిళలతో నారా లోకేష్

# రాష్ట్రంలో ప్రజల బాధలు తీరాలంటే బాబు సిఎం కావాలి

**రాపూరు(నెల్లూరు), జూన్19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు తీరాలంటే నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. యువగళం 131వ రోజు పాదయాత్రను సోమవారం రాపూరు మండలంలోని పెనుబర్తి గ్రామం నుండి అంజనేయపురం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓబులాయపల్లి, అకిలివలస గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ అకిలివలసలోని మాతమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి అక్కడి ఎస్సీ కాలనీలో గ్రామస్తులతో రచ్చబండ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లోకేష్‌తో మాట్లాడుతూ జగన్‌పాలనలో ఎస్సీల పింఛన్లు తొలగిస్తున్నారని, అమ్మఒడి సరిగా ఇవ్వడం లేదని, ఫీజు రీయింబర్స్‌మెంటు రద్దు చేశారని, ఆటో డ్రైవర్‌లకు రూ.10 వేలు ఇచ్చి ఎనాల్టీల రూపంలో రూ.50వేలు దోచుకుంటున్నాడని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ఇస్తానని మోసం చేశారని, తమ గ్రామంలో ఫ్లోరైడ్ సమస్య ఉందని, తమకు రక్షిత నీరు అందించాలని కోరారు. దీంతో పాటు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజిలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులు లేవని, ఎమర్జెన్సీలో అంబులెన్స్ కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో నారా లోకేష్ మాట్లాడుతూ రాష్టంలో ప్రజలు పాలిచ్చే ఆవును వద్దనుకుని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారన్నారు. రూ.200 ఉన్న ఫించన్‌ను రూ.2వేలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడదని తెలిపారు. జగన్ రూ3 వేలు ఇస్తానన్న ఫించన్ 4 సంవత్సరాలు గడచినా ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల ఫించన్‌లు తొలగించడానికి జగన్ ప్లాన్ చేసినట్లు ఆయన ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించిన అన్ని ఫించన్‌లు తిరిగి ఇస్తామని చెప్పారు. ఎన్నికల ముందు ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబంలో ఒక్కరికే అమ్మఒడి అన్నారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఇంట్లో ఎంతమంది పిల్లలు వుంటే వారందరికి తల్లికి వందనం ద్వారా రూ. 15 వేలు లెక్కన ఇస్తామని తెలిపారు. విద్యాదీవెన, వసతి దీవెన పనికి రాని పథకాలు అని దీని వలన పిల్లలు,వారి తల్లితండ్రులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని అమలు చేసి పీజులు నేరుగా కాలేజికే చెల్లించి ఒత్తిడి తగ్గిస్తామని తెలిపారు. ఓటిఎస్ పేరుతో ఒక్కొక్కరి నుండి రూ. 10 వేలు దోచుకుంటున్నారని, ఓటిఎస్ పట్టాలు తీసుకెళ్తే ఏ బ్యాంకు లోను ఇవ్వడం లేదని,

ఇకపై ఎవరూ ఓటిఎస్ కట్టవద్దని చెప్పారు.తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడికి ఉచితంగా పక్కా ఇళ్లు నిర్మాణం చేసిస్తామని, గ్రామంలో పెండింగ్‌లో వున్న సిసి రోడ్లు,డ్రైనేజ్‌లు ఏర్పాటు చేస్తామని ప్రస్తుతానికి ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : మాజీ మంత్రి డా॥ చింతామోహన్

**కుప్పంరూరల్, జూన్ 19 ప్రభాతవార్త** 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలో రావడం ఖాయమని మాజీ కేంద్రమంత్రి డా॥ చింతామోహన్ పేర్కొన్నారు. సోమవారం కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి ఎప్పుడో రాష్ట్రానికి రాజధాని అయ్యేదని నీలంసంజీవరెడ్డి,



తెదేపా అధినేత చంద్రబాబునాయుడులు అడ్డుకున్నారని విమర్శించారు. తిరుపతి నగరంలో పేదలకు 7 వేల ఇళ్లు మంజూరు చేయించానన్నారు. దుగరాజపట్నం ఓడరేవును అడ్డుకున్నారన్నారు. బిజెపి, టిడిపి, వైసిపిలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నాయని విమర్శలు చేశారు. 35 ఏళ్ల ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు కుప్పానికి, 14 ఏళ్లగా సిఎంగా చిత్తూరు జిల్లాకు ఏం చేశారని ప్రశ్నించారు. కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజార్టీ ఎలా వస్తుందని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ఫాదర్ అండ్ సన్ పార్టీగా మారిందని ఆరోపణలు చేశారు. ద్రవిడ వర్సిటీలో పిహెచ్‌డిలు అమ్ముకుంటున్నారని విమర్శలు చేశారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపి పాలనలతో ప్రజలు విసిగిపోయారన్నారు.

2024లో అధికారంలో వచ్చాక కాపు ముఖ్యమంత్రి నియమితులవుతారని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో 15 రోజుల్లో డిసిసి అధ్యక్షుడ్ని నియమిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు రామచంద్ర, పళని, మురుగన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

వార్త

శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

- కన్ఫ్యూషియస్

# బాల్యం బందీ ఇంకెన్నాళ్లు?


చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకొని స్థిరస్థాయిగా నిలిచిపోయారు. అందుకే మాట ఇచ్చే ముందే అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులు ఉన్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటి? తదితర అంశాలు అన్నీ పరిశీలించుకొని మాట ఇవ్వాలి. ఇక చట్టాలు చేసేటప్పుడు మరింత లోతుగా ఆలోచించి అధ్యయనం చేసి రూపొందించాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలనే కాదు చట్టాలను కూడా త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. సవరణలకు అంతేలేదు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. కానీ ఆశించిన మేరకు ప్రయోజనం చేకూరడం లేదు. చట్టాలు, నిబంధనలు రూపొందించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. ఈ పరిస్థితి ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా కూడా బాలకార్మిక వ్యవస్థను అంతకంతకు పెరుగుతున్నదనే చెప్పొచ్చు.ఐక్యరాజ్యసమితి బాలలనిధి (యునిసెఫ్) లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2020 నాటికి దాదాపు పదిహేడు కోట్లమంది బాలకార్మికులున్నట్లు అంచనా వేసింది. కొవిడ్ విజృంభణ తర్వాత అది మరింత పెరిగిందనే చెప్పొచ్చు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఒ) ఎప్పటికప్పుడు పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నది. ఐఎల్ఒలో మొత్తం 187 సభ్యసదేశాలున్నాయి. గత యేడాది దక్షిణాఫ్రికాలోని దర్భన్‌లో జరిగిన ఐఎల్ఒ ఐదో ప్రపంచ సదస్సులో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సంబంధించి ప్రపంచ దేశాలు చర్యలు తీసుకోవాలని తీర్మానానికి ఆమోదం తెలిపాయి. ఇలా ప్రపంచవ్యాప్తంగా చూసినా భారత్‌లో పరిశీలించినా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఆచరణలో త్రికరణశుద్ధి కన్పించకపోవడంతో ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదనే విమర్శలను కొట్టివేయలేం. ఫలితంగా ఆటపాటలతో, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాదిమంది బాలబాలికల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదునుపెట్టి కొత్త చట్టాలను తీసుకువచ్చామని భారత్‌లో అటు రాష్ట్రాల పాలకులతో పాటు కేంద్ర పాలకులు పదేపదే ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గంలో, ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా చాలామంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాల మీద ఏదోరాసుకొని కాలం గడుపుతున్నారు.స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ మొదలు నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్‌కలాం తదితర పెద్దలెందరో బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. నేటి బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించిన వారే. ఎన్నో కార్యక్రమాలు,మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మికవ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది.రాజ్యాంగంలోని 39'ఇ' అధికరణ కూడా బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. లేత వయసులో ఉన్న చిన్నపిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగనిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన పనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి.అంతేకాదుప్రమాదాలకు అవకాశంఉన్న పరిశ్రమలు, గనులువంటిప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరోచట్టాన్ని తీసుకువచ్చారు. అయినా అంతగా ప్రయోజనం చేకూరకపోవడంతో 1994లో ఆందోళన చెందిన కేంద్ర పాలకులు పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. రెండువేలసంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని అధికారికంగానే ప్రకటించారు. అవికూడా కాగితాలకే పరిమితమయ్యాయి.ఉన్న చట్టాలతో బాలకార్మికులవ్యవస్థ నిషేధాన్ని అమలు చేయడం సాధ్యంకాదని భావించి 2006లో మరొక చట్టాన్ని తీసుకువచ్చింది. అయినా ప్రయోజనం లేకుండాపోయింది. ఒక్కవిషయం పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి.ఏ తల్లిదండ్రులు తమపిల్లలను మనస్ఫూర్తిగా అలాంటి పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పది రాళ్లకోసం పరాయివంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితి అనేది నగ్నసత్యం. ఆ కుటుంబాన్ని పీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలను వదలిపెట్టి చట్టాలుచేస్తున్నాం, నిర్ణయాలు తీసుకుంటున్నాం అంటూ కాలం గడుపుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే.

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.



లాంగ్‌ఫెలో

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్


# ఉపాధి కల్పించకుండా ఉచితాలెందుకు?

*యేడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని పదవీకాలం తొమ్మిది సంవత్స రాలు పూర్తయింది. అలా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వగలిగితే ఇప్పటికీ మనదేశంలో 18 కోట్లమంది ఉద్యోగస్తులు వివిధ పనులు చేస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడేవారు. వారి ఆదాయాలు పెరిగేవి. వస్తుసేవల డిమాండ్ పెరిగేది. ప్రభుత్వాలకు పన్నుల రాబడి ఉండేది. అప్పులు చేసి ప్రజలకు ఉచితాలు ఇచ్చే అవసరం లేకుండాపోయేది. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగుశాతం మాత్రమే శ్రామికులు పనిచేస్తుండగా అధికారిక ప్రైవేట్ రంగంలో ఐదు శాతం మాత్రమే శ్రామికులు ఉన్నారు. అల్ట్రా క్యాపిటల్ లిస్ట్ అమెరికాలో కూడా ప్రభుత్వరంగంలో మొత్తం దేశ శ్రామికులలో 15 శాతం శ్రామిక శక్తి కలిగి ఉంది.*



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

డెమోక్రసీ నుంచి ప్లూటోక్రసీ వైపుగా భారత్ వెళుతున్నందున పాలకులు ప్రజలకు ఏమి ఇవ్వాలో దిక్కుతోచక ఉచితాలే శరణ్యమైనాయి. స్వావలంబన దిశగా నడవాల్సిన దేశ ప్రజలు ఉచితాల కోసం ఎగబడి ఈ దేశ పాలకులను ఎన్నుకోవలసిన దౌర్భాగ్యపరిస్థితి ఏర్పడింది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, తగినంత మోతాదులో అందిస్తే మానవ వనరులను అభివృద్ధిపరిస్తే దీనిపై ప్రభుత్వ వ్యయం బాగా పెరిగితే ఉద్యోగితను పెంపొందించి వస్తు వసేలు ఉత్పత్తి అధికంగా జరిగినప్పుడు ఉచితాల కోసం ఎవరూ వెంపర్లాడరు. నేడు మనదేశంలో స్థూలజాతీయ ఉత్పత్తిలో ఆరోగ్యంపై 1.15 శాతం మాత్రమే ఖర్చు చేయడం జరుగుతున్నది. దీనిని 2.5 శాతానికి పెంచగలిగితే ఆ మేరకు ఆరోగ్యంపైన ప్రభుత్వ పెట్టుబడులు ఉంటే ఆరోగ్యంగా ప్రజలు ఉండగలరు. అదే విధంగా విద్యపై నేడు ప్రభుత్వం 3.1 శాతం మాత్రమే స్థూల జాతీయోత్పత్తిలో నిధులు కేటాయిస్తున్నారు. దీనిని ఆరు శాతానికి పెంచగలిగితే మానవ వనరుల అభివృద్ధి గణనీయంగా పెరిగి ఉద్యోగిత ఉత్పత్తులు అధికంగా జరగడం వలన ఉచితాల కోసం ఎవరూ వెంపర్లాడరు. విద్య, వైద్య రంగాలపై పెట్టుబడుల వలన మానవ వనరుల అభివృద్ధే కాకుండా ఉద్యోగాలు, ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయి. అప్పుడు ఉచితాల కోసం ఎవరు ఎదురుచూడరు. ఆర్థిక వ్యవస్థకు మరోకవైపు పారిశ్రామిక రంగం ఎంతో ముఖ్యం. ఒకప్పుడు ప్రపంచ దేశాలన్నీ పారిశ్రామిక వస్తు ఉత్పత్తి భారీగా చేసి పారిశ్రామిక రంగాన్ని వేగంగా అభివృద్ధి పరిచినందున అగ్రగామి దేశాలుగా ఆవిర్భవించాయి. నేడు మన దేశం వివిధ దేశాల నుంచి పారిశ్రామిక వస్తువులు,యంత్రాలు, యంత్రపరికరాలు ఎలక్ట్రిక్ వస్తువులు తదితర వాటిని యేటా 90వేల కోట్ల డాలర్ల మేరకు దిగుమతి చేసుకుంటున్నాం. వీటిని దేశంలోని ప్రభుత్వ పెట్టుబడులతో మన యువత సాంకేతిక నైపుణ్యంతో ఉత్పత్తి చేయగలిగితే ఆ మేరకు దేశ ఆదాయాలు అనగా 90వేల కోట్ల డాలర్లు యేటా మిగులుతాయి. యువత కూడా ఉపాధి పొందుతుంది. ప్రభుత్వ భాగస్వామ్యంతో యువత పారిశ్రామిక రంగ అభివృద్ధికి పాటుపడుతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 2047 నాటికి 35 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మనదేశం ఉంటుంది. ఈ విధంగా యువతను ఉపయోగించుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పిస్తే దేశం పారిశ్రామికీకరణ జరగడమే కాకుండా నిరుద్యోగం పోయి, ఆదాయం పెరిగి ప్రభుత్వాలకు టాక్స్‌ల రూపంలో ఆదాయాలు కూడా పెరుగుతాయి. దీనికి భిన్నంగా మన యువత ఐటి రంగంవైపు పరుగులు తీస్తున్నది. దీనికి కారణం టెక్ కంపెనీలు ప్రపంచాన్ని ఏలుతున్నాయి. ఆ దేశం ఈ దేశం అని ఆధిపత్యం చెప్పుకునే రోజులు పోయాయి. సాంకేతిక పరిజ్ఞానాధిపతులు రాజ్యాలకు అధిపతులు అంటే ఆశ్చర్యమే లేదు. ఉదాహరణకు ఐదు టెక్ కంపెనీల సంపద విలువ 4100 బిలియన్ డాలర్లు. ఇది దేనికి సమానం అంటే ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ స్థూల జాతీయోత్పత్తికి కన్నా కొంత ఎక్కువనే చెప్పాలి. వాటి సంపద అంటే డేటా, దాని ఉపయోగం. డేటానే వాటి ముడిసరుకు అదే నేడు ప్రపంచ దేశాలను పాలిస్తున్నది, శాసిస్తున్నది. ప్రపంచ దిగ్గజ సాఫ్ట్‌వేర్ కంపెనీలైన సిఈఒలు కూడా మానవారే. విదేశీ విశ్వవిద్యాలయాల్లో లక్షల కోట్లు ఖర్చు పెట్టి చదువుతున్నది మనవారే. లక్షల కొలది ఈ దేశ పౌరసత్వాన్ని వదులుకొని విదేశాలలో స్థిరపడిపోతున్నది




మానవాళ్లే. ఈ విధంగా మనం మానవ వనరులు ఈ దేశానికి ఉపయోగపడే విధంగా లేకుండా భారతదేశ సంపదను వృధా చేస్తున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రైన్ అంటున్నాం. ఆనాడు వలస పాలనలో జరిగిన ఎకనామిక్‌డ్రైన్ కన్నా నేడు జరుగుతున్న బ్రెయిన్ డ్రైవ్ అధికంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. బ్రిటిష్ వలస పాలనలో ఎకనామిక్ డ్రైన్ వలన అన్ని రకాలుగా వెనుకబడిపోయిందని మనకు తెలిసింది. ఇప్పుడు మానవ వనరుల ద్వారా మనదేశాభి వృద్ధి జరగవలసిన పరిస్థితులలో మన మానవ వనరులు వలస బాట పట్టడం శోచనీయం. ఉద్యోగాలు లేక నేడు వలసబాటలో దేశ యువత పరుగులు పెడుతున్నారు. వలస పాలన నుంచి మన పాలన వచ్చిందని సంబరపడినా మన బతుకులు బాగు పడతాయని భావించడం జరిగింది. ఇప్పుడు ఉపాధి కోసం ఉద్యోగిత కోసం వలసపోవడం దేశ ప్రజలకు తప్పనిసరిగా మారింది. లక్షల కొలది ప్రజలు ఈ దేశ పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు. విదేశాలలో స్థిరపడిపోతున్నారు. ఇది ఈ దేశానికి నేడు పట్టిన అధోగతి. 2011 నుంచి నేటివరకు 16 లక్షల మంది భారతదేశ పౌరసత్వాన్ని వదులుకున్నారు. దీనినే బ్రెయిన్‌డ్రైన్ అంటారు. మరొకవైపు విద్యార్థులు కూడా దేశంలో కావాల్సిన విద్యాసౌకర్యాలు లేక విదేశీ విద్యకు పరుగులెత్తడం వాళ్లు అక్కడే స్థిరపడిపోవడం కూడా దేశానికి జరుగుతున్న మరొకనష్టం. 2024 నాటికి 1.8 మిలియన్ భారతీయులు 85 బిలియన్ డాలర్లు విదేశీ విద్యపై ఖర్చు పెడుతున్నారంటే ఈ మేరకు ఈ దేశ ఆదాయం ఎటుపోతుందో గమనించగలరు. విదేశాలలో ఎక్కువగా ఉద్యోగాలు, ఆదాయాలు లభించడం వలన బ్రెయిన్ డ్రెయిన్ జరుగుతున్నది. ఈ దేశంలో ఆర్థిక వ్యవస్థ గిగ్ ఎకనామీగా అంటే ఫలానా పనికి ఇంత డబ్బు అని పనులు గుత్తకు ఇవ్వడం జరుగుతున్నది. ఉపాధి అవకాశాలు కాని జీతభత్యాలు గాని పర్మినెంట్ లేనందు వలన వాటికి చట్టబద్ధత లేనందున ఇంకా ఇక్కడ పని చేసుకుంటే ఏముంది అనే ధోరణిలా వలస బాటలో దేశ పౌరులు ఉండడం శోచనీయం. 2021 నుంచి 77 లక్షల మంది గిగ్గ వర్కర్స్ ఈ దేశంలో ఉన్నారు. ప్రస్తుతం దేశంలో 17 కోట్లమంది చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారని ఒక అంచనా. యేడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని పదవీకాలం తొమ్మిది సంవత్సరాలు పూర్తయింది. అలా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వగలిగితే ఇప్పటికీ మనదేశంలో 18 కోట్లమంది ఉద్యోగస్తులు వివిధ పనులు చేస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడేవారు. వారి ఆదాయాలు పెరిగేవి. వస్తుసేవల డిమాండ్ పెరిగేది. ప్రభుత్వాలకు పన్నుల రాబడి ఉండేది. అప్పులు చేసి ప్రజలకు ఉచితాలు ఇచ్చే అవసరం లేకుండా పోయేది. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలలో నాలుగుశాతం మాత్రమే శ్రామికులు పనిచేస్తుండగా అధికారిక ప్రైవేట్ రంగంలో ఐదు శాతం మాత్రమే శ్రామికులు ఉన్నారు. అల్ట్రా క్యాపిటల్ లిస్ట్ అమెరికాలో కూడా ప్రభుత్వరంగంలో మొత్తం దేశ శ్రామికులలో 15 శాతం శ్రామిక శక్తి కలిగి ఉంది. సామ్యవాద తరహా సమాజం అని చెప్పుకునే భారతదేశంలో నిరుద్యోగం ఇంత ప్రబలంగా ఉండడం ప్రజల దగ్గర ఆదాయాలు లేకుండా పోవడం వారు ఉచితాల వైపు ఆశించడం ప్రజా నాయకులు ప్రజలను ఉచితాల వైపు మరలించడం దయనీయ పరిస్థితి. ఉచితాల కోసం ఓట్లు? దేశం ఆర్థిక అభివృద్ధి ఎవరికి అవసరం లేదా? ముఖ్యంగా సమ్మిళిత వృద్ధిని, ప్రజల స్వయం సమృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వాలు పెట్టుబడులు పెట్టలేవా? ప్రభుత్వాలు ఓట్ల కోసం నగదు బదలీలపై దృష్టి పెట్టి ఆర్థిక అభివృద్ధి పథకాలన్నీ కనుమరుగైపోతున్నాయి. ప్రజలు ఉచితాలతో ఆత్మగౌరవం లేకుండా స్వయం ఉపాధి సంపాదన పనిపాట లేకుండా బతకాలని అనుకుంటారా? ఆర్థిక అభివృద్ధి లేకుండా ఆదాయాలు, పన్నులు లేకుండా ఉద్యోగిత ఉత్పత్తులు లేకుండా ప్రభుత్వాలు మాత్రం ఉచితాలకోసం అయ్యే వ్యయం ఎక్కడ నుంచి తేగలవు. ఎలా ఈ ఉచితాలను కొనసాగించగలవు? ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి మంత్రులు, ముఖ్యమంత్రులు అయిపోతే ఆ తరువాత దేశ ఆర్థిక పరిస్థితి దేశ భవిష్యత్తును ఎవరు కాపాడగలరు? ●

# బిసిలను ప్రసన్నం చేసుకుంటేనే అధికారం!

దండ్రు కుమారస్వామి

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల సందడి మొదలైంది. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైసీపీ పార్టీలు అధికారం నిలబెట్టుకోవడానికి బిసిలను ప్రసన్నం చేసుకోవాలని భావిస్తూ ఉన్నాయి. అందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో పథకాలను బిసిల కోసం తీసుకుని వచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని తీసుకుని రాబోతున్నట్లు బిఆర్ఎస్ అధిష్ఠానం ఇప్పటికే హింట్ ఇచ్చేసింది. ఆరు నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనుండడంతో ఇక్కడి ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అత్యధిక ఓటర్లున్న బిసిలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. సగానికిపైగా ఓటర్లు బిసిలే కావడంతో అధికారంలోకి వచ్చేందుకు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లు బిసి నినాదాన్ని ఎత్తుకున్నాయి. బిఆర్ఎస్ బిసిల కోసం భారీగా నిధులు కేటాయిస్తూ ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసింది. బిసి కులాలకు చెందిన 11 ఫెడరేషన్లతోపాటు ఎంబిసిలోని 30 కులాలకు చెందిన ఒక్కొక్కరికి సబ్సిడీపై లక్ష రూపాయల రుణం ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. దీనికోసం రూ.2వేల కోట్లుకేటాయించినట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఇప్పటిదాకా ప్రభుత్వం తరపున ఎలాంటి లబ్ధిపొందని బిసిలకు ఈ రుణాలు పొందే అవకాశం ఉంది. పైగా లక్ష రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం కూడా లేదని ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.99 కోట్ల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. వీరిలో 1.61 కోట్ల ఓటర్లు బిసిలే ఉన్నారు. బిసి జనాభా 54 శాతం ఉంది. ప్రతి నియోజకవర్గంలో ఏపార్టీ గెలవాలన్నా బిసిల ఓట్లే కీలకం కానున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే అన్నిపార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. తెలంగాణలో సత్తా చాటాలని అనుకుంటున్న బిజెపి కూడా పలు విషయాలపై దృష్టి పెట్టింది. బిజెపి ఏకంగా బిసి డిక్లరేషన్‌ను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో బిసి కమిషన్లు రాజ్యాంగ హోదా కల్పిస్తామని, బిసి జనాభా ఆధారంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తామని ప్రకటించింది. విదేశాల్లో చదువుకునే స్టూడెంట్స్ అందరికీ పరిమితి లేకుండా ఆర్థిక



సహాయం అందిస్తామని తెలిపింది. నామినేటెడ్ పదవుల్లో బిసిలకు పెద్దపీట వేస్తామని, ఎన్నికల్లో పోటీపడలేని, గెలవలేని బిసిల్లోని చిన్నకులాలకు ప్రాధాన్యత ఇస్తామని డిక్లరేషన్‌లో బిజెపి పేర్కొనడం విశేషం. గత ఎన్నికల్లో బిసి ఓటర్లే బిఆర్ఎస్‌కు అండగా నిలిచారు. వారిని ఆకర్షించడానికి తమవైపు తిప్పుకోవడానికి బిజెపి చేసిన ప్రయత్నం సక్సెస్ అవుతుందో లేదో కాలమే నిర్ణయిస్తుంది. తెలంగాణను తెచ్చిందే తామని చెప్పుకునే కాంగ్రెస్ బిసి ఓట్లను సంపాదించాలనే పనిలో పడింది. నల్గొండలో బిసిల సదస్సు ఏర్పాటు చేస్తామని పార్టీ సీనియర్ లీడర్ ప్రియాంక గాంధీచేతుల మీదుగా బిసి డిక్లరేషన్ ప్రకటిస్తామని పార్టీ ఎంపి ఇప్పటికే చెప్పారు. బిసి డిక్లరేషన్‌లో రాష్ట్రంలోని బిసిలను తమవైపు తిప్పుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పార్టీలన్నీ సామాజిక వర్గాల వారీగా ఓట్లను సొంతం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. వెనుకబడిన వర్గాల మద్దతు తమదేనని వైసీపీ గర్వంగా చెబుతూ ఉంది. 2019 ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాలను సాధించడానికి ఆ వర్గమే కారణం. ఇప్పటికే వైసీపీ చీఫ్, సిఎం జగన్‌మోహన్ రెడ్డి, జయహో బిసి ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఎపి ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన ప్రాధాన్యంపై ఫోకస్ పెట్టారు. 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావాలంటే బిసిలు కీలకమని జగన్మోహన్ రెడ్డి భావిస్తూ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ కూడా బిసిల ఓటు బ్యాంకును కోల్పోవడానికి సిద్ధంగా అయితే లేదు. గత ఎన్నికల్లో వారి ఓటుబ్యాంకు కోల్పోయిన టిడిపి ఈ ఎన్నికల్లో మాత్రం సత్తా చాటాలని అనుకుంటూ ఉంది. బిసిలకు కేవలం హామీలు ఇచ్చి మోసం చేయాలని అనుకుంటే సరిపోదు. రాజ్యాధికారంలో బిసిలను భాగస్వామ్యం చేయాలి. బిసిలకు సీట్లు ఇస్తేనే ఏ పార్టీ అయినా మనుగడ సాధించగలదు. ఆ విధంగా ముందుకు వస్తేనే ఏపార్టీకి అయినా బిసిలు భవిష్యత్తును ఇవ్వగలరు. కేవలం ఎన్నికల ముందు గొప్ప గొప్ప హామీలు ఇవ్వడం, ఆ తర్వాత మరచిపోవడం ప్రతి ఒక్కపార్టీ చేసేదే. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి బిసిలను అదే విధంగా మోసం చేస్తూనే ఉన్నారు.బిసిలు మోసపోతూ ఉన్నారు. పల్లకీ మోయడానికి వారు పరిమితమయ్యారని అర్థంఅవుతూనే ఉంది. ఈ ఎన్నికల్లో అయినా బిసిలకు అందుకు తగ్గట్టుగా సీట్లుఇస్తారని, ఆయాస్థానాల్లో ప్రజాప్రతినిధులుగా బిసిలేఉంటారని ఆశిద్దాం. ●

# దయనీయ స్థితిలో శరణార్థులు!

బుర్ర మధుసూదన్ రెడ్డి

అకారణంగా తమ తప్పు ఏమీ లేకున్నా బలవంతంగా అమాయక ప్రజలు యుద్ధాలు, తీవ్ర సంక్షోభాలు, హింసాత్మక ఘటనలు లేదా ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా తమ స్వస్థలాలు వదిలి తాత్కాలిక ఆశ్రయాలను పొందడం అనాదిగా, అమానవీయంగా జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషానికి 20 మంది ప్రజలు శరణార్థులుగా తమ నివాసాలు వదిలి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఇతర దేశాలు, ప్రాంతాలకు వలస వెళ్లడం జరుగుతున్నది. 2018 గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 70.8 మిలియన్ల శరణార్థులు ఉన్నారని, వీరిలో 30 మిలియన్లు 18 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారే అని తెలుస్తున్నది. కుల, మత, జాతి, జాతీయత, సంస్థల్లో సభ్యత్వం, యుద్ధాలు, సంక్షోభాలు, ఇతర ప్రదేశాల్లో ఆశ్రయం కోరడంలాంటి కారణాలతో సాధారణ జనులు శరణార్థులుగా మారడం జరుగుతుంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మూలంగా నేటికీ 8.2 మిలియన్ల శరణార్థులు పలు పొరుగు దేశాలకు వలస వెళ్లడం విచారకరం. ఇలాంటి శరణార్థులు అనేక అవస్థలు పడుతూ, అమానవీయ దుర్భర జీవితాలను గడపడం మనందరం విన్నాం. శరణార్థులు విద్య, వైద్యం,కనీస అవసరాలు లాంటి వసతులకు బహు దూరంగా బతకడం గమనించిన ఐరాస 20 జూన్ 2001న 50వ శరణార్థుల సదస్సు నిర్వహించడం జరిగింది. దానికి గుర్తుగా ప్రతి యేటా 20జూన్ రోజున ప్రపంచ శరణార్థుల దినం పాటించడం ఆనవాయితీగా వస్తున్నది. ఎలాంటి శరణార్థులకైనా కనీస మావన హక్కులను కల్పిస్తూ ఆరోగ్య భద్రత,పోషకాహార సరఫరా, పిల్లలకు విద్య, మానసిక ఆరోగ్యం లాంటి వసతులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ, ప్రజల కనీస కర్తవ్యంగా తీసుకోవాలి. యూయన్ రెఫ్యూజీ ఏజెన్సీ (ఐరాస శరణార్థుల ఏజెన్సీ) ద్వారా వైద్య ఆరోగ్య భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, మానసిక ఆరోగ్యం, గౌరవ జీవనోపాధి, సంపూర్ణరక్షణ జీవన ప్రమాణాల పెంపుదల విద్యావసతుల సహానుభూతితో కల్పిస్తూ వారి మానవ హక్కులకు భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రపంచశరణార్థుల దినం 2023నినాదంగా ఇంటికి దూరంగా మరో గృహం అనే అంశాన్ని తీసుకొని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. శరణార్థుల పిల్లలకు సరైన విద్యావసతులు కల్పించడం, వారి భవితను నిర్మించే యజ్ఞంలో పాలు పంచుకోవడం



జరగాలి. ప్రపంచ శరణార్థుల దినం వేదికగా శరణార్థుల పిల్లలకు పలు వినోద కార్యక్రమాలు, వైద్యశిబిరాలు, ఆటల పోటీలు, ఆత్మవిశ్వాసం నింపే సదస్సులు, వారి సమస్యలపట్ల విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. శరణార్థులను మానవీయ కోణంలో చూస్తూ జనజీవన స్రవంతిలో కలిసేలా చర్యలు తీసుకోవడం, వారి సమగ్రాభివృద్ధికి దోహదపడడం జరగాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది.శరణార్థులను దేశ,ప్రాంతం నుంచి బహిష్కరించడం చేయకుండా ఆ వర్గాలకు కనీస పని, గృహ వసతి, విద్య, వైద్యం, మానవ హక్కులు, స్వేచ్ఛ లాంటివి కల్పించాలి. భారతదేశ ప్రభుత్వం శ్రీలంక తమిళులు, 1947 దేశ విభజన బాధితులు, భారత పునాదులు కలిగిన మైనారిటీలు, 1971 బంగ్లాదేశ్ మారణహోమ బాధితులను చట్టరీత్యా శరణార్థులుగా అంగీకరించడం జరిగింది. భారతదేశ పుణాదులు కలిగిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు లాంటి వారిని కూడా శరణార్థులుగా భావిస్తున్నారు. ఇండియాకు వలసల ద్వారా చేరిన విదేశీయులు తమ దేశానికి తిరిగి వెళ్లకుండా చట్టవ్యతిరేకంగా అక్రమ వలసదారులుగా మనదేశంలోనే తిష్ట వేయడం జరుగుతున్నది. వీరిని చట్టవ్యతిరేక శరణార్థులుగా గుర్తిస్తున్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర, మేఘాలయ ప్రాంతాల్లో11.3 మిలియన్ల బంగ్లాదేశ్ హిందువులు ఇండియాలో శరణార్థులుగా చేరారని తెలుస్తున్నది. ప్రతి యేటా ఐదువేల మంది హిందువులు పాకిస్థాన్ నుంచి శరణార్థులుగా ఇండియా చేరుతున్నారని, 1950 - 2020 మధ్యకాలంలో 3.5 లక్షల పాకిస్థాన్ హిందువులు,ఢిల్లీ, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, హర్యానా ప్రాంతాలకు చేరి జీవిస్తున్నారని అంచనా. గత దశాబ్దకాలంలో 99 శాతం అఫ్ఘానిస్థాన్ హిందూ, సిక్కులు, భారత్‌కు శరణార్థులుగా చేరడం జరిగింది. 2020-2050 మధ్యకాలంలో యేడాదికి 6.9మిలియన్ల బంగ్లాదేశీయులు ఇండియాకు అక్రమవలసదారులుగా వస్తారని అంచనా వేస్తున్నారు. ఇటీవల యమన్మార్‌లో జరిగిన మిలిటరీ దాడితో చట్టవ్యతిరేకంగా అధిక సంఖ్యలో అక్రమ వలసదారులు చేరుతున్నారని తెలుస్తున్నది. పొరుగుదేశాల నుంచి అక్రమవలసలు అరికట్టే నిర్దిష్ట చట్టాలు నేటికీ లేకపోవడం విచారకరం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన సిటిజన్ అమెండ్మెంట్ యాక్ట్ సిఏఏ కూడా విదేశీ అక్రమవలసలను అరికట్టలేకపోయిందని తెలుస్తున్నది. భారత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కఠిన పౌరసత్వ చట్టం తీసుకువచ్చి ఇరుగుపొరుగు దేశాలైన బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, మయన్మార్ లాంటి దేశాల నుంచి అక్రమ వలసలను నిర్దాక్షిణ్యంగా అరికట్టని యెడల భారత దేశంలో జనాభా విస్ఫోటనం జరిగి పేదరికం,అశాంతి పెరుగుతాయని గమనించాలి. ●

# ప్రజావాక్కు



### పోలవరంపై దృష్టి సారించండి

ఆంధ్రుల జీవనాడిగా పేరొంది జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొంది, విభజనపరంగా రూపుదాల్చి ఎనిమిదేళ్లు గడిచినా పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలకు నిదర్శనం. విభజన పర్వంలో ఎపికి కేంద్రం ఇచ్చిన వరాలలో చెప్పుకోదగ్గది పోలవరం మాత్రమే. అయినా ఈ ప్రాజెక్టు సకాలంలో పూర్తయ్యేందుకు కేంద్రం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడం వలన ప్రాజెక్టు పూర్తవడంలో జాప్యంఅవుతోంది.మళ్లీ ఇటీవల ప్రాజెక్టు ఎత్తుపై, మార్పులపై, ఎగువ కాపర్ డ్యాంపై చర్చలు మొదలయ్యాయి. మరోపక్క తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలకు కొదవ లేదు.ఆఖరికి పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకంస్థాయి చర్చను తీసుకురావడం దురదృష్టకరం. రకరకాల కారణాలతో ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతోంది. ప్రధాన డ్యాంతోపాటు ఎడమకాలువ,ఇతరపనుల్లో జాప్యం జరుగుతోంది. నిర్మాణం ఆలస్యమయ్యే కొద్దీ ధరల భారం పెరుగుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇష్టారాజ్యంగా ఫీజుల పెంపు

తెలంగాణ రాష్ట్రంలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సర్కారు నిబంధనలు లెక్క చేయకుండా, ఇష్టారాజ్యంగా నడుస్తున్న పాఠశాలలపై అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంశోచనీయం.ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు యధేచ్ఛగా ఫీజులదందా కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తున్నా తమకేమీ పట్టనట్లుగా విద్యాశాఖ అధికారులు ఉంటున్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బకాయిలు ఎందుకు పెరుగుతున్నాయి?

రాష్ట్ర ఆదాయం బాగుందని జిఎస్టీ వసూళ్లు పెరిగాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. అదే నిజమైతే దాదాపు అన్ని శాఖల్లోనూ బకాయిలు ఎందుకు పేరుకుపోతున్నాయి? ఉద్యోగుల జీత భత్యాలు చెల్లింపులు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి? గ్రామ పంచాయతీ నిధులు నిబంధనలకు విరుద్ధంగా ఎందుకు మళ్లించారు?రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు విరు ద్ధమైన గణాంకాలను కాగ్ నివేదికలు వెల్లడిస్తుంటే మంత్రిగారి ప్రకటనలకు విశ్వసనీయత ఎక్కడ?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### భద్రతా మండలి ప్రక్షాళన

ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమేశాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించివాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్ పవర్ దేశాలు చేసుకోవచ్చు. కానీ మిగతా దేశాల వద్ద అణు ఆయుధాలు ఉండకూడదు.వీటితోపాటు పది తాత్కాలిక సభ్యదేశాలు కూడా ఉంటాయి.వాటికి వీటో అధికారం ఉండదు. కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహారిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలుతమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి. ఒక్క దేశం తిరస్కరించిన ఆ తీర్మానం చెల్లదు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్, జపాన్, జర్మనీ బ్రెజిల్ దేశాలు జి-4కూటమిగా ఏర్పడ్డాయి.వీటిచేరికను వ్యతిరేకిస్తూ కొన్ని దేశాలు కాఫీ క్లబ్ కూటమిగా ఏర్పడ్డాయి. భద్రతా మండలిని విస్తరింపచేసి జి-4 కూటమి వంటి దేశాలను శాశ్వత దేశాలుగా చేర్చుకొని తీర్మానాల మెజారిటీని 2/3వంతుఉండేలా చూడాలి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### సాక్స్ ఉద్యోగాలని క్రమబద్ధీకరించండి!

ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్న సందర్భంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించి ఆదుకోవాల్సిందిగా సదరు ఉద్యోగులు కోరుతున్నారు.వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ పరిధిలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఉద్యోగులు గత 20 సంవత్సరాలుగా ప్రతి నెలనెల నిరంతరం సుమారు రెండులక్షల50వేల కుటుంబాలకు సేవలుఅందిస్తున్నారు. వంద శాతంకేంద్రప్రభుత్వ నిధులతో నడుస్తుంది.2014లోనే జాతీయ ఎయిడ్స్ నియంత్రణ మండలి వీరిని రెగ్యులర్ చేసుకోవచ్చని రాష్ట్రాలకు నిరభ్యంతర పత్రం జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి రెగ్యులర్ చేస్తే 400 మంది వరకు అయ్యే అవకాశం ఉంటుంది.

-టేకి సురేష్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా

### మైక్రో రుణాల ఉచ్చులో యువత

తెలుగురాష్ట్రాలలో సులభలోన్‌యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ,ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలోక్షణాలలో రుణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు.మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## దేశంలో కరోనా తాజా కేసులు-63, మృతి ఒకరు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్19: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 63 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,543 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,737 మంది కోలుకోగా 1910 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,896 చేరినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,675కి చేరగా,80,20,978మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,06,866కి చేరింది.అందులో 68,33,807మంది కోలుకున్నారు. 71,938మంది మరణించారు.



## చెన్నైలో రెండు బస్సులుఢీ నలుగురు మృతి, 70 మందికి గాయాలు

చెన్నై, జూన్ 19: తమిళనాడులో ఘోరరోడ్డు ప్రమాదం సంభవించింది. రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో నలుగురు చనిపోయారు. ఈ ప్రమాదంలో 70 మందికిపైగా గాయపడ్డారు. కడలూరు జిల్లా నెల్లికుప్పం సమీపంలోని పట్టంబాక్కం వద్ద సోమవారం ఈప్రమాదంజరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కడలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కడలూరు పన్రుటి మధ్య రెండు ప్రైవేటు బస్సులు పరస్పరం ఢీకొన్నాయి. ముందుగా ఒక బస్సు టైరు పగిలిపోవడంతో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న మరో బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులు నుజ్జునుజ్జునట్టు తెలుస్తోంది. ఘటనపై స్పందించిన సీఎం స్టాలిన్ మృతుల కుటుంబాలకు రూ రెండులక్షలు గాయ పడిన ఒక్కొక్కరికి 50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పెళ్లి పీటలపై నుంచి వధువును లాక్కెళ్లిన పోలీసులు

తిరువనంతపురం, జూన్19: వధువు మెడలో వరుడు తాళికట్టడానికి కొద్ది క్షణాల ముందు మండపంలోకి పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. వధువును బలవంతంగా పీటలపై నుంచి లాక్కెళ్లి కోర్టుకు తీసుకెళ్లారు. ఇంతకీ ఆ పెళ్లిని పోలీసులు ఎందుకు ఆపారు? అంటే కోవలం ప్రాంతానికి చెందిన అల్ఫియా, అఖిల్ ప్రేమించుకున్నారు. మతాలు వేరవడంతో కుటుంబసభ్యులు వీరి బంధాన్ని అంగీకరించలేదు. దీంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయి స్థానిక ఆలయంలో పెళ్లి ఏర్పాట్లు చేసుకున్నారు. సరిగ్గా తాళికట్టే సమయానికి పోలీసులు ఆలయానికి వెళ్లారు. అల్ఫియాను బలవంతంగా అక్కడి నుండి కోవలం పోలీస్‌స్టేషన్‌కు తీసు కొచ్చారు. తాను రానని అల్ఫియా అరుస్తుండగా ఆమెను బలవంతంగా ఓ ప్రైవేట్ వాహనంలోకి ఎక్కించారు. వరుడు అఖిల్ తాళికట్టడానికి వెళుతుండగా పోలీసులు అతడిని అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో కేరళ పోలీసుల తీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై అలప్పుఝ జిల్లా సీనియర్ పోలీస్ అధికారి మాట్లాడుతూ అల్ఫియా కనిపించడం లేదని ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని, దీనిపై తాము దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఆమె పెళ్లి చేసుకుంటుందని తెలిసి అక్కడకు వెళ్లాము. కోర్టు ఆదేశాల మేరకు ఆమెను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టామని చెప్పారు.



## క్షిపణుల వర్షం కురిపించిన రష్యా

### 1000 మందికిపైగా ఉక్రెయిన్ సైనికులు హతమయ్యారని వెల్లడి

క్రీవ్, జూన్ 19: రష్యా ఆధీనంలో ఉన్న డొనెట్స్క్‌లో పదేపదే దాడులుచేసి రెచ్చగొట్టినందుకు రష్యాకు తీవ్ర ఆగ్రహం వచ్చింది. భారీ క్షిపణులతో విచక్షణ రహితంగా దాడిచేసి వెయ్యిమందికిపైగా ఉక్రెయిన్ బలగాలను బలితీసుకుంది. ఈమేరకు రష్యా రక్షణశాఖ ప్రకటన విడుదల చేసింది. రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతాలను ఒక్కొక్కటిగా తిరిగి స్వాధీనం చేసుకునే పనిలో ఉన్న ఉక్రెయిన్‌కు భారీ షాక్ ఇచ్చింది పుతిన్ సైన్యం. కొద్దిరోజులు క్రితం రష్యా స్వాధీనం చేసుకున్న డొనెట్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ సాయుధులు కనీసం 35 సార్లు దాడులు చేశారు. దీనితో విసుగు చెందిన రష్యా బలగాలు భారీ మిస్సైళ్లతో విరుచుకుపడి ఉక్రెయిన్ బలగాలపై దాడిచేసింది. ఈ భారీ విధ్వంసంలో కనీసం వెయ్యిమంది ఉక్రెయిన్ సైనికులు నాశనమై ఉంటారని అంచనా. గత కొంతకాలంగా కీవ్ సైన్యం డొనెట్స్క్‌లోని జనావాసాలపైన దాడులుచేస్తూ వాటిని రష్యా చేసిందని ఆరోపించే ప్రయత్నం చేస్తోందని, అందుకే వారికి బుద్ధిచెప్పాలన్న ఉద్దేశ్యంతోనే ఈనిర్ణయం తీసుకున్నట్టు రష్యాశాఖ చెప్పింది. ఈఘటనలో ఒకేరోజు భారీగా ప్రాణనష్టం జరిగిందని ఉక్రెయిన్ వర్గాలు కూడా ప్రకటించాయి.

## నేపాల్‌లో వరదల బీభత్సం

### ఐదుగురు మృతి, 28 మందికిపైగా గల్లంతు

ఖాట్మండు, జూన్ 19: హిమాలయ దేశం నేపాల్‌లో గత కొన్నిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనితో వరదలు సంభవించాయి. వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. వరదల్లో ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 28 మందికిపైగా గల్లంతయినట్లు అధికారులు ప్రకటించారు. తూర్పునేపాల్‌లో వరదల ప్రభావం తీవ్రంగా ఉంది. సైన్‌పుర్‌మున్సిపాలిటీ నాలుగు ప్రాంతంలో హేవా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీనితో సూపర్‌హేవా హైడ్రోపవర్‌ప్రా జెక్టు వద్ద వరదలు సంభవించి అక్కడపనిచేసే కార్మికులు గల్లంతయ్యారు. అధికారులు సహాయక చర్యలుచేపట్టారు. సైన్‌పూర్ పంచాయతీ మున్సిపాలిటీల్లో కొండచరియలు విరిగిపడి హేవా నది ప్రవాహాన్ని అడ్డుకున్నాయి. దీనితో వరదలు




సంభవించినట్లు అధికారులు తెలిపారు. వరదలకు పలు ప్రాంతాల్లో ఇళ్లు కొట్టుకుపోయాయి. దేశంలోకి గత బుధవారం రుతుపవనాలు ప్రవేశించాయి. దీనితో రానున్న రోజుల్లో నేపాల్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు అంచనావేస్తున్నారు. నదుల్లో నీటిమట్టంపెరగడంతో సమీపప్రాంత వాసులను అధికారులు హెచ్చరికలు జారీచేశారు. వరద సంబంధిత మరణాలపై నేపాల్‌ప్రధాని పుష్పకుమార్ దహల్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలుచేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ఇంటి అద్దె భరించలేక విమానంలో ఉద్యోగానికి..

### అవాక్కయిన నెటిజన్లు

వాషింగ్టన్, జూన్19: ఖరీదైన ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయాల్సి వచ్చినప్పుడు అక్కడి ఇంటి అద్దెలు భరించడం చాలాకష్టం. అందుకే చాలా మంది కష్టమైనా సరే రెంట్‌తక్కువ ఉంటుందని సుదూర ప్రాంతాలనుంచి ఆఫీసులకు వెళుతుంటారు. బండిమీదో, బస్సులోనో గంటల తరబడి ట్రాఫిక్ ను దాటుకుంటూ విధులకు చేరుకుంటారు. అయి తే అమెరికాలో ఓ అమ్మాయి మాత్రం ఇంటి అద్దె లు భరించలేక వందలమైళ్లు ప్రయాణం చేస్తోంది. అదికూడా విమానంలో. వినడానికి విడ్డూరంగా ఉన్నా ఇది నిజం! సౌత్ కరోలినాలోని కార్లెస్టన్ ప్రాంతానికి చెందిన 21ఏళ్ల సోఫియా సెలెంటానో యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియాలో చదువుతోంది. వేసవి సెలవులకు కార్లెస్టన్‌కు వచ్చిన ఆమెకు న్యూజెర్సీలోని ఒలివర్ హెల్త్ అనే అడ్వర్టైజింగ్ సంస్థలో సమ్మర్ ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం లభించింది. అయితే న్యూజెర్సీలో ఇంటి అద్దెలు చాలా ఎక్కువ. శివారు ప్రాంతాల్లో ఉండాలన్నా కనీసం నెలకు3400 డాలర్లు చెల్లించాలి. అయితే రెండునెలల తన ఇంటర్న్‌షిప్ కాలంలో సోఫియా వారానికి ఒకరోజే ఆఫీసుకు వెళ్లాలి. దీంతో అద్దెలు భరించలేని ఆమె వినూత్న ఆలోచన చేసింది. కార్లెస్టన్ నుంచి సుమారు 700 మైళ్ల



దూరంలో ఉన్న న్యూజెర్సీకి వారానికి ఒకరోజు విమానంలో వెళుతోంది. రెండు నెలల్లో మొత్తం గా 8రోజులు ఆమె ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా అందుకు విమాన టికెట్, క్యాబ్ ఖర్చులు అంతా కలిపి 2,250 డాలర్లు ఖర్చవుతుందట. న్యూజెర్సీలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉండటం కంటే తన ఇంటినుంచే వెళ్లడం మంచిదని భావించిన సోఫియా విమానప్రయా ణం చేస్తోంది. ఇందుకోసం తాను తెల్లవారుఝామున 3 గంటలకే బేలాల్సి వస్తుందని, రాత్రి పొద్దుపోయాక ఇల్లు చేరుతున్నానని ఆమె చెబుతోంది. ఈ విషయాన్ని సోఫియా ఇటీవల తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో ఆమె జర్నీ కథ తెలుసుకుని నెటిజన్లు అవాక్కవుతున్నారు. కొందరు ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుండగా మరి కొందరు మాత్రం అంత ఖర్చుదులు పడటం అవసరమా? అంటూ విమర్శిస్తున్నారు. ఏదేమైనా సోఫియా స్టోరీ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

## గుర్బాని ప్రత్యక్షప్రసారం అనుమతులపై విపక్షాల ధ్వజం

### నేడు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతున్న మాన్ ప్రభుత్వం

అమృత్‌సర్,జూన్ 19: పంజాబ్ ప్రభుత్వం హర్మిందర్‌సాహిబ్‌నుంచి గుర్బానిని నేరుగా ప్రత్యక్షప్రసారం చేసేందుకు అనుమతించే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడుతోంది. హర్మిందర్‌సాహిబ్ లేదా స్వర్ణదేవాలయం నుంచి గుర్బానిని నేరుగా ప్రసారంచేసే ప్రతిపాదనను భగవంత్‌సింగ్ మాన్ తొలుత ప్రతిపాదించారు. గుర్బాని ప్రతి ఒక్కరి హక్కు అని ఉచితంగానే ప్రసారంచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంజాబ్ చరిత్రలోనే చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని, అందరు భక్తుల డిమాండ్‌మేరకు సిక్కు గురుద్వారా చట్టం 1925లో కొత్త క్లాజ్‌ను చేరుస్తున్నట్లు మాన్ చెప్పారు. స్వర్ణదేవాలయం నుంచి గుర్బానిని నేరుగా ప్రసారంచేయడానికి నిర్ణయించామన్నారు.ఎలాంటి టెండర్ కూడా అవసరం లేదని, 20వ తేదీ కేబినెట్‌లో ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. శిరోమణి గురుద్వారా ప్రబంధక్‌కమిటీ గుర్బాని ప్రత్యక్షప్రసారానికి హక్కులు మంజూరుచేసిందని పిటిసి నెట్‌వర్క్ గుర్బానిని ప్రసారంచేస్తుందని, ఈ నెట్‌వర్క్ బాదల్ కుటుంబానికి చెందినదేనని తెలుస్తోంది. అంతేకాకుండా పిటిసి గుత్తాధిపత్యాన్ని నిరోధించి అన్ని టెలివిజన్ ఛానళ్లకు



ఉచితంగాప్రసారం చేసేందుకు హక్కులు మంజూరు చేస్తోంది. శిరోమణి అకాలీదళ్ పంజాబ్‌లో ఆప్ ప్రత్యర్థిగా ఆధిపత్యంతో ఉంది. అకాలీదళ్‌ను బాదల్ వర్గీయులే వర్గవిస్తున్నారు. అంతకుముందు మాననేసిన ప్రతిపాదనను ఎస్‌జిపిసి, బాదల్ వర్గం, అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఎస్‌జిపిసి చీఫ్ హర్జిందర్‌సింగ్ ధామి మాట్లాడుతూ సిఎం భగవంత్‌మాన్‌జీ సిక్కుల మతపరమైన అంశాల్లో గందరగోళం సృష్టించకూడదని కోరారు. రాజకీయ లబ్ధికోసం సిక్కుల మత స్వేచ్ఛను ముడిపెట్టవద్దన్నారు. గుర్బానిని ప్రసారంచేయడం అంటే సామాన్యవిషయం కాదని, గుర్బాని పవిత్రత, నైతిక నియమావళిని విస్మరించకూడదన్నారు. అకాలీదళ్‌కు చెందిన బల్జీత్‌సింగ్ చీమా పంజాబ్‌సిఎం చేస్తున్న ఈ కార్యాచరణ రాజ్యాంగ వ్యతిరేకమని సిక్కు మత వ్యవహారాల్లో నేరుగా జోక్యంచేసుకోవడమేనన్నారు. సిక్ గురుద్వారా చట్టం పార్లమెంటు పరిధిలో ఉందని, సిక్కుమతస్తులు ఎస్‌జిపిసికి ఓటింగ్‌ద్వారా ఎన్నికవుతారని, గురు ఘర్ ను ప్రాంగణంలో చట్టం ద్వారానే ఎన్నుకుంటారు. ఈ కమిటీ ఇప్పుడు మాన్‌నిర్ణయానికి ఏదైనా ప్రత్యేక తీర్మానం తెచ్చిందా అని చీమా ప్రశ్నించారు. కేజ్రీవాల్ పర్యవేక్షణలో ఈ ఉత్తర్వులు అమలయితే సిక్కుమతస్తులు ఎంతమాత్రం సహించబోరన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్లమెంటుచేసిన సిక్ గురుద్వారా చట్టం మార్పులుచేసేందుకు రాష్ట్రప్రభుత్వానికి ఎంత మాత్రం అధికారం లేదన్నారు. కేంద్రపట్టానికి పంజాబ్‌ప్రభుత్వం ఎలా మార్పులు చేస్తుందని కాంగ్రెస్‌కు చెందిన సుఖ్‌పాల్‌సింగ్ ఖైరా ప్రశ్నించారు.

## మతఘర్షణల్లో చనిపోయిన కుటుంబాలకు పరిహారం చెల్లింపుల్లోనూ బిజెపి ప్రభుత్వం వివక్ష: సిద్ధరామయ్య

బెంగళూరు, జూన్ 19: కర్ణాటకలో 2018 నుంచి ఇప్పటివరకూ మతఘర్షణల్లో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థికసాయం చెక్కురూపంలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య అందచేశారు. ఇకపై రాష్ట్రంలో ఇలాంటి హత్యలు జరగకూడదని కఠినంగా అణిచివేస్తామన్నారు. సిద్దరామయ్య చెప్పిన వివరాలప్రకారం దక్షిణ కన్నడ జిల్లాలో దీపక్ రావు 2018 జనవరి మూడున హత్యకు గురయితే అదేజిల్లాలో మసూద్ 2022 జులై 19వ తేదీ హత్యకు గురయ్యారు. మహమ్మద్‌ఫాజిల్‌ను జులై 28వ తేదీ, అబ్దుల్ జలీల్‌ను డిసెంబరునెలలోను, ఇద్రిస్ పాషా అనే వ్యక్తిని మాండ్యలో 2023 మార్చినెలలోను మతపరమైన ఘర్షణల్లో బలయ్యారు. అలాగే గదగ్ ప్రాంతంనుంచి షమీర్ అనే వ్యక్తిని కూడా 2022 జనవరి 17వ తేదీ ఘర్షణల్లో జరిగిన దాడుల్లో హత్యకు గురయ్యాడని సిద్దరామయ్య తెలిపారు. సిద్దరామయ్య సిఎంగా ఉన్న కాలంలోనే దీపక్‌రావు హత్యకు గురయ్యారు. మిగిలిన ఐదుగురు బిజెపి హయాంలో హత్యకు గురయినట్లు తేలింది. పరిహారం చెల్లింపుల్లోను బిజెపి ప్రభుత్వం పక్షపాతం చూపించిందని, బిజెపి నాయకులకుటుంబాలకు మాత్రమే పరిహారం అందించిందని చెప్పారు.



శివమొగ్గ, దక్షిణ కన్నడ జిల్లాల్లో ఇదే అమలయిందన్నారు. ప్రవీణ్ నెట్టార్ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై సిఎంగా ఉన్న కాలంలోనే హత్యకు గురయ్యారు. బొమ్మై స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి పరిహారం చెక్కు ఇచ్చా రని ఆరోపించారు. అదేసమయంలో మసూద్, ఫాజిల్ ఇళ్లకు కూడా వెళ్లలని కాని అలాజరగలేద న్నారు. హర్ష, ప్రవీణ్‌నెట్టార్ కుటుంబీకులకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చారని, ముస్లిం కుటుంబాలను మాత్రం విస్మరించారని ఆరోపించారు. అందరినీ సమానదృష్టితో చూడాలన్న భావనతోనే ఇప్పుడు అందరికీ పరిహారం చెల్లిస్తున్నామని, అలాగే వారికుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తా మన్నారు. బిజెపి ప్రభుత్వం పరిహారం చెల్లింపుల్లోను పార్టీ వివక్ష చూపించిందని సిద్దరామయ్య ఆరోపించారు. అన్ని మతాలకు చెందిన వారిని పరిరక్షిస్తామని, హిందువులు, ముస్లిమ్‌లు, క్రిస్టియన్లు, సిక్కులు ఎవరైనా సరే సమానత్వంతో చూస్తామని తెలిపారు. చట్టాల్లో వీరికి వివక్ష ఎక్కడా లేదని అందరినీ సమానంగానే చూడాలని ఆదేశించిందన్నారు.

## విద్యార్థులకు అమెరికా వీసా స్లాట్లు విడుదల



చేసింది. మరే దేశానికి ఈ స్థాయిలో వీసాలు ఇవ్వ లేదు. అమెరికాకు వచ్చే ప్రతి ఐదుగురిలో ఒకరు భారతీయ విద్యార్థి ఉంటున్నారని, ఈ యేడాది ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది. ఇటీవల జరిగిన వీసా డే వార్షికోత్సవం సందర్భంగా ఒకేరోజు

న్యూఢిల్లీ, జూన్19: అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించేందుకు సిద్ధమయ్యేవారికి ఊరట కలిగించే విషయం ఎంతోకాలంగా వేచి చూస్తున్న విద్యార్థి వీసా ఇంటర్వ్యూల అపాయింట్‌మెంట్ స్లాట్లు విడుదల య్యాయి. జులై నుంచి ఆగస్టు మధ్య కాలానికి ప్రస్తుతం ఇవి అందుబాటులో ఉన్నాయని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ప్రకటించింది. యుఎస్ ట్రావెల్ డాట్‌కాం. సందర్శించి అపాయింట్‌మెంట్లను బుక్ చేసుకోవాలని సూచించింది. అమెరికాలో ఉన్నత విద్యకోసం యేటా వెళ్లేవారిలో భారతీయులే ఎక్కువగా ఉంటున్నారు. గతేడాది 1.25 లక్షల మంది విద్యార్థులకు వీసాలు జారీ దేశ వ్యాప్తంగా ఉన్న కాన్సులేట్ల ద్వారా 3500 మంది విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వ హించినట్లు అమెరికన్ ఎంబసీ వెల్లడించింది. ఇదిలా ఉంటే అమెరికాలోని విద్యాసంస్థలు ప్రతి సంవ త్సరం రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు, డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మనదేశ విద్యార్థులు అధికంగా వెళుతుంటారు. ఇప్పటికే అనేక మంది భారతీయ విద్యార్థులు వివిధ వర్సిటీల నుంచి 20 ధ్రువపత్రాలను పొందారు. వీరికి ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంతో పాటు హైదరాబాద్,చెన్నై,ముంబయి,కోల్‌కతాల్లోని కాన్సులేట్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు ఉంటాయి.

## కెనడాలో ఖలిస్థాన్ టైగర్‌ఫోర్స్ చీఫ్ కాల్చివేత


న్యూఢిల్లీ, జూన్ 19: ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ చీఫ్, గురునానక్ సిక్ గురుద్వారా సాహిబ్ అధిపతి హర్‌దీప్ సింగ్ నిజ్జర్ (46)ను కెనడాలోని ఓ గురుద్వారాలో కాల్చి చంపారు. ఇద్దరు గుర్తుతెలియని యువకులు గురుద్వారా సాహిబ్ ప్రాంగణంలో ఈ దాడికి పాల్పడ్డారు. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ సభ్యులకు కార్యకలాపాల నిర్వహణ, నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం, శిక్షణ, ఆర్థిక సహకారం వంటివి హర్‌దీప్ సింగ్‌కు సిక్ ఫర్ జస్టిస్ సంస్థతో కూడా సన్నిహిత సంబంధాలున్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాలో ఖలిస్తాన్ మద్దతుదారులు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో కూడా ఇతడి హస్తం ఉంది. హర్‌దీప్ సామాజిక మాధ్యమ ఖాతాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు, చిత్రాలు ఉన్నాయి. గతంలో పంజాబ్ ముఖ్యమంత్రిగా అమరీందర్‌సింగ్ ఉన్న సమయంలో కెనడాకు అప్పగించిన మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఇతడి పేరును కూడా చేర్చారు. 2018లో ఈ జాబితాను కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు అప్పగించారు. పంజాబ్ రాష్ట్రంలో కూడా హర్‌దీప్‌సింగ్‌పై చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే అతడిపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ



అయ్యింది. హర్‌దీప్ పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లోని బహర్‌సింగ్ పుర గ్రామానికి చెందిన వ్యక్తి. అతడికి చెందిన భూమిని పంజాబ్ ప్రభుత్వం సీజ్‌చేసింది. ప్రస్తుతం హర్‌దీప్ సింగ్ కుటుంబీకులు ఎవరూ స్వగ్రామంలో లేరు. ఖలిస్తాన్ లిబరేషన్ ఫోర్స్ నేత అవతార్‌సింగ్ ఖాండా బ్రిటన్‌లోని ఓ ఆసుపత్రిలో గత గురువారం మరణించాడు. వారిస్ పంజాబ్‌దే అధినేత అమృత్‌పాల్‌సింగ్ పరారీ సమయంలో సాయం చేసింది ఇతడే. తీవ్ర అస్వస్థతతో బర్మింగ్‌హామ్‌లోని ఓ వైద్యశాలలో మృతి చెందాడు.

## ప్రేమికులను కాల్చి చంపి, మొసళ్లకు వేసిన కుటుంబ సభ్యులు!

భోపాల్, జూన్ 19: పరువు రెండు నిండు ప్రాణాలను బలి తీసుకుంది. ఇద్దరు ప్రేమికులను యువతి కుటుంబ సభ్యులు దారుణంగా హత్య చేశారు. ఒకేసారి ఇద్దరినీ తుపాకీతో కాల్చి చంపారు. అనంతరం ఆనవాళ్లు దొరకకుండా వారి మృతదేహాలకు బలమైన రాళ్లు కట్టి, మొసళ్లు ఉండే నదిలో పడేశారు. ఈ దారుణ ఘటన మధ్యప్రదేశ్‌లోని మొరేనా జిల్లాలో చోటు చేసుకుంది. జూన్ 3న జరిగిన ఈ పరువుహత్య తాజాగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన లుగా తన కుమారుడితో పాటు, పొరుగు గ్రామానికి చెందిన యువతి కనిపించడం లేదని రాధేశ్యామ్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వారిద్దరూ హత్యకు గురైనట్లు అనుమానించిన ఆయన వారిద్దరి మధ్య సంబంధాన్ని కూడా పోలీసులకు చెప్పాడు. అయితే కుటుంబసభ్యులు వ్యతిరేకించడంతో వారిద్దరూ ఎక్కడికో పారిపోయి ఉంటారని పోలీసులు మొదట భావించారు. కానీ వాళ్లిద్దరూ కలిసి వెళ్లినట్లు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో యువతి



వివరాల ప్రకారం రతన్‌బసాయ్ గ్రామానికిచెందిన శివాని తోమర్ (18), పక్కనున్న మరో ఊరికి చెందిన రాధేశ్యామ్ తోమర్ (21) గత కొన్నాళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం శివాని ఇంట్లో తెలియడంతో కుటుంబీకులు ఆమెను హెచ్చరించారు. ఇకపై అతడిని కలవొద్దని. అయినప్పటికీ ఆమె రాధేశ్యామ్‌తో తన బంధాన్ని కొనసాగించింది. దీంతో ఆగ్రహం చెందిన ఆమె కుటుంబీకులు ఊరి పొలిమేరలో సమీపంలో ఇద్దరినీ తుపాకీతో కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. గత కొన్ని రోజు తండ్రిని, అతడి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించడంతో తామే హత్య చేసినట్లు అంగీకరించారు. అనంతరం మృతదేహాలకు రాళ్లుకట్టి చంబల్‌నదిలో పడేసినట్లు చెప్పారు. దీంతో మృతదేహాలను బయటికి తీసేందుకు గత ఈతగాళ్ల సాయం తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ నదిలో దాదాపు 2500 మొసళ్లు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ భేటీ

న్యూఢిల్లీ, జూన్19: అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ చైనా అధినేత జిన్‌పింగ్‌తో సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశం బీజింగ్‌లోని గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో చోటు చేసుకుంది. నిఘా బెలూన్ ఘటన తర్వాత అమెరికా, చైనా సంబంధాల్లో తలెత్తిన ఉద్రిక్తతలను చల్లార్చడానికి ఈ సమావేశం అత్యంత కీలకంగా మారింది. తొలుత ద్వైపాక్షిక సమావేశంపై స్పష్టత లేదు. సాధారణంగా అమెరికా విదేశాంగ మంత్రులు చైనాలో పర్యటించే సమయంలో చాలాసార్లు వారు దేశాధ్యక్షుడితో భేటీ అయ్యే అవకాశంఉంది. చాలా అరుదుగా మాత్రమే భేటీ జరుగుతుంది. తాజా భేటీ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ ఇరు పక్షాలు చర్చల్లో పురోగతిసాధించి కొన్ని అంశాలపై ఒప్పందానికి వచ్చాయి. ఇది చాలా శుభపరిణామం. అమెరికా, చైనా బంధం బలోపేతం చేయడానికి బ్లింకెన్ పర్యటన సహాయపడుతుంది. దేశాల మధ్య భేటీలు పరస్పర గౌరవం, చిత్తశుద్ధితో సాధ్యమవుతాయి అని పేర్కొన్నారు. ఈ భేటీకి ముందు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ మూడు గంటలపాటు చైనా విదేశాంగ మంత్రి క్విన్‌గాంగ్ అత్యున్నత దౌత్యవేత్త వాంగ్ యీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వాంగ్ యీ మాట్లాడుతూ దిగజారుతున్న అమెరికా, చైనా సంబంధాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు ఆరోగ్యకరమైన సుస్థిరబంధాన్ని పెంచాలి. సరికొత్త తరంలో చైనా, అమెరికా కలిసి ముందుకు వెళ్లేందుకు సరైన మార్గం వెతకాలి అని వ్యాఖ్యానించారు. బైడెన్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక చైనాను సందర్శిస్తున్న అత్యున్నతస్థాయి అమెరికా నేత బ్లింకెన్ కావడం గమనార్హం. ఆయన బీజింగ్ పర్యటన కారణాన్ని ముందు వివరించిన విలేకరులతో మాట్లాడుతూ చైనాతో ఉన్న పోటీని వివాదంగా మార్చదలుచుకోలేదు అని పేర్కొన్నారు. అపార్థాలకు తావు లేకుండా చూడటానికి ఇరు దేశాల నేతల మధ్య కమ్యూనికేషన్లను మెరుగుపరచాల్సి ఉందని భావిస్తున్నట్లు తెలిపారు.

## రాయ్‌గఢ్‌లో రైల్వే ఓవర్‌బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొన్న ప్రైవేటు బస్సు

### 26మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం

రాయ్‌గఢ్, జూన్ 19: ఛత్తీస్‌గఢ్‌లో రాయ్‌గఢ్ జిల్లాలోని ఒ వంతెన రెయిలింగ్‌ను సోమవారం ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి ఢీకొనగా 26 మంది ప్రయాణికులు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. వారిలో తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వారు అన్నారు. ఘర్‌ఘోడ ప్రాంతం సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి దగ్గరిన ఈ ప్రమాదం ఉదయం ఎనిమిది గంటలకు ఈ బస్సు ప్రమాదం జరిగిందని పోలీసు అధికారి ఒకరు చెప్పారు. ఓ ప్రైవేటు బస్సు రాయ్‌గఢ్ నుంచి లైలుంగాకు వెళుతుండగా డ్రైవర్ కు బస్సుపై అదుపు తప్పడంతో బస్సు దూసుకెళ్లి రైల్వే ఓవర్‌బ్రిడ్జికి చెందిన రెయిలింగ్ గోడను ఢీకొని అందులో ఇరుక్కుపోయిందని ఆయన అన్నారు. కాగా ఈ ప్రమాదంలో 26 మంది ప్రయాణికులు గాయపడ్డారని, వారిలో ఎనిమిది మందికి రాయ్‌గఢ్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతున్నదని ఆ అధికారి తెలిపారు. కాగా మిగతా 18 మంది ప్రయాణికులకు ఘర్‌ఘోడ వద్ద ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత డిశ్చార్జి చేశారని అన్నారు. కాగా ప్రమాద స్థలం నుంచి బస్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదం జరిగిన ఘటన స్థలం నుంచి పారిపోయిన డ్రైవర్ ఆచూకీ కోసం గాలిస్తున్నారని ఆ అధికారి అన్నారు.

## ఉపగ్రహ ప్రయోగ వైఫల్యం ఓ పెద్ద లోపం: వెల్లడించిన ఉత్తరకొరియా



న్యూఢిల్లీ, జూన్19: తమ తొలి ఉపగ్రహ ప్రయోగ వైఫల్యం ఓ పెద్ద లోపమని ఉత్తరకొరియా కీలక అధికారులు పేర్కొన్నారు. మరికొద్ది రోజుల్లోనే మరోసారి ప్రయోగం చేపడతామని వారు వెల్లడించినట్లు ఆ దేశ అధికారిక మీడియా కెసిఎన్‌ఎ వెల్లడించింది. ఉత్తరకొరియాలోని వర్కర్స్ పార్టీ మూడు రోజులపాటు నిర్వహించిన సమావేశం ముగిసింది. క్షేమంతప్పిన ఉపగ్రహ ప్రయోగాన్ని తయారీని మరింత వేగవంతం చేస్తామని కిమ్‌జోంగ్, ఆయన సీనియర్ అధికారులు ఈ సమావేశంలో ప్రతిజ్ఞచేశారు. అమెరికా, దక్షిణ కొరియా దళాల కదలికలను గుర్తించేందుకు త్వరగా అంతరిక్ష టెక్నాలజీపై పట్టు సాధించాలన్న కిమ్ ఆశయానికి ఈ వైఫల్యం ఎదురుదెబ్బగా భావించింది. దీంతోపాటు దేశంలోని సాంకేతిక ఆధునీకరణ వంటి అంశాలపై పార్టీ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు కెసిఎన్‌ఎ వెల్లడించింది. ఈ ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించిన ఏర్పాట్లలో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన అధికారులను ఈ సమావేశంలో కొరియన్ వర్కర్స్ పార్టీ నిందించింది. ఈ వైఫల్యాల నుంచి వీలైనంత త్వరగా నేర్చుకుని అతి వేగంగా మరో ఉపగ్రహ ప్రయోగాన్ని చేపట్టాలని వారికి టార్గెట్ నిర్ణయించారు. కానీ ఈ ప్రయోగాన్ని ఎప్పటిలోగా నిర్వహించాలనే అంశం మాత్రం వెల్లడించలేదు. మరోవైపు దక్షిణ కొరియా నిఘా బృందాలు మాత్రం ఈ ప్రయోగ వైఫల్యానికి ఎవరిని బాధ్యులను చేసిందో మాత్రం వర్కర్స్ పార్టీ వెల్లడించలేదు. వర్కర్స్ పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం సందర్భంగా శత్రుదేశాలైన దక్షిణ కొరియా, అమెరికా తీరు వల్ల ఈ ప్రాంతంలో మారుతున్న పరిస్థితులపై సమీక్షించారు. దీంతోపాటు అమెరికా వ్యతిరేక దేశాలకు సంఘీభావంగా పనిచేయాలని నిర్ణయించారు. 2022 నుంచి ఉత్తర కొరియా దాదాపు 100 క్షిపణి పరీక్షలు నిర్వహించింది. వీటిల్లో కొన్ని నిఘా ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించినవి కూడా ఉన్నాయి.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 19 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో తిరుగుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రజల సౌకర్యార్థం మరికొన్ని మాసాల పాటు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుంచి జైపూర్‌కు ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07115 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఆగస్టు 25 వరకు పొడిగించారు. అలాగే జైపూర్ నుంచి హైదరాబాద్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 07116 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ఆగస్టు 27 వరకు, విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 08579 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 26 వరకు, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్ 08580 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూలై 27 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి ప్రతి మంగళవారం మహబూబ్‌నగర్‌కు బయల్దేరే నెంబర్ 08585 ఎక్స్‌ప్రెస్ రైలును జూలై 25 వరకు మహబూబ్‌నగర్ నుంచి ప్రతి బుధవారం విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08586 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 26 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి ప్రతి సోమవారం తిరుపతికి బయల్దేరే నెంబర్ 08583 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 31 వరకు తిరుపతి నుంచి ప్రతి మంగళవారం విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08584 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 01 వరకు, భువనేశ్వర్ నుంచి తిరుపతికి ప్రతి శనివారం బయల్దేరే నెంబర్ 02809 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 29 వరకు, తిరుపతి నుంచి ప్రతి ఆదివారం భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్ 02810 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 30 వరకు, హైదరాబాద్ నుంచి కటక్‌కు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 07165 ఎక్స్‌ప్రెస్ రైలును జూలై 25 వరకు, కటక్ నుంచి ప్రతి బుధవారం హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07166 ఎక్స్‌ప్రెస్ రైలును జూలై 26 వరకు పొడిగించారు. హిస్సార్ నుంచి ప్రతి శనివారం తిరుపతికి బయల్దేరే నెంబర్ 09715 ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 30 వరకు, తిరుపతి నుంచి ప్రతి మంగళవారం హిస్సార్‌కు బయల్దేరే నెంబర్ 09716 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 03 వరకు, షోలాపూర్ నుంచి ప్రతి గురువారం తిరుపతికి బయల్దేరే నెంబర్ 01437 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 27 వరకు తిరుపతి నుంచి ప్రతిశుక్రవారం షోలాపూర్‌కు బయల్దేరే నెంబర్ 01438 ఎక్స్‌ప్రెస్‌ను జూలై 28 వరకు పొడిగించారు.

# 15 రోజుల్లో పార్టీ అనుబంధ విభాగాలు

- ప్రభుత్వ సేవలను అందరికీ అందించటమే జగనన్న సురక్ష లక్ష్యం
- సుస్థిర నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం
- వైఎస్సార్సీనేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి



పార్టీనేతలు, ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న విజయసాయిరెడ్డి

**అమరాతి, జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** సంస్థాగత నిర్మాణంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, సమన్వయంతో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని వైకాపా రాష్ట్ర కోఆర్డినేటర్, రాజ్యసభసభ్యుడు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలతో విజయసాయిరెడ్డి సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటు, త్వరలో ప్రభుత్వం నిర్వహించనున్న 'జగనన్న సురక్ష' కార్యక్రమంపై ఈ టెలి కాన్ఫరెన్స్ లో విజయసాయిరెడ్డి మాట్లాడారు.. పార్టీ సంస్థాగత నిర్మాణంలో అలసత్వం వహించరాదని, సిఎం జగన్ హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతుండటంతో పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాష్ట్రస్థాయి నుంచి మండలస్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగ కమిటీల నియామకాలను 15 రోజుల్లోగా పూర్తిచేయాలని కోరారు. జిల్లాస్థాయి నుంచి మండలస్థాయి పార్టీ కమిటీల ప్రతిపాదనలను పార్టీ కేంద్రకార్యాలయానికి పంపించటంలో జాప్యం జరుగుతోందని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, రీజనల్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకుని జూన్ 21వ తేదీలోగా పార్టీ అధ్యక్షుని ఆమోదం కోసం జిల్లా మండలస్థాయి కమిటీల ప్రతిపాదనలను పార్టీ కేంద్రకార్యాలయానికి పంపించాలని కోరారు. గత రెండు వారాలుగా పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మొత్తం 17 పార్టీ విభాగాలకు సంబంధించిన రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులతో సమావేశాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సమావేశాల్లో విభాగాల తదుపరి కార్యాచరణ కమిటీల నియామకాలపై సమీక్షించటం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షించే క్రమంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల నుంచి సహకారం అందినపుడే పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను ప్రతిపాదించగలమని ఎక్కుశాతం మంది జోనల్ ఇన్‌చార్జిలు, విభాగ జిల్లా అధ్యక్షులు తమకు తెలియజేశారని అన్నారు. సమన్వయం చేసుకుని పార్టీ అనుబంధ కమిటీలను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. పార్టీ పదవుల్లో ఉన్న వారందరికీ పార్టీ ఐడి కార్డులను జారీ చేయటం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర పార్టీ కమిటీ నిర్మాణ క్రమం ఏవిధంగా ఉండాలి అన్న దానిపై పార్టీ ప్లాన్ చేసిన తర్వాత, పార్టీ అధ్యక్షుని ఆమోదం పొందిన తరావ్త మీకు తెలియజేయటం జరుగుతుందన్నారు. అలాగే ఈ పార్టీ కమిటీలకు అధ్యక్షుని ఆమోదం లేకుండా వేసిన కమిటీలకు ఎటువంటి ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు.. ఏ స్థాయి పార్టీ అనుబంధ కమిటీలైనా పార్టీ అధనక్షుడు, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆమోదం పొందిన తర్వాత కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటిస్తునందని వారికి వివరించారు. గతంలో బిసి మహాసభ నిర్వహించిన తరహాలోనే ఎస్సీ, ఎస్టీ, ముస్లీం మైనారిటీ మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. బిసి మహాసభ ఎలా అయితే విజయవంతమైందో అలాగే మిగిలిన అనుబంధ విభాగాల మహాసభలను కూడ విజయవంతం చేయాలని కోరారు. ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సేవలను అందించి వారిలో చిరున్వే లక్ష్యంగా సిఎం జగన్ 'జగన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారంచుట్టారని చెప్పారు.. ఇందులో భాగంగా ప్రతి సచివాలయంలో మండలస్థాయి అధికారులు ఒక రోజు గడుపుతారని తెలిపారు. క్యాంపు నిర్వహించిన రోజున ప్రజలు తమ పరిధిలో ఉన్న సచివాలయాన్ని సందర్శించి సర్టిఫికెట్లు ఇతర సమస్యల పరిష్కారం ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ప్రజల ఇంటివద్దకే సేవలను తీసుకురావటానికి అడ్డంకులు, అవరోధాలు తొలగించటానికి జగన్న సురక్ష శిబిరాలను జూన్ 23 నుంచి ఒక నెల రోజులపాటు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతికుటుంబం, ప్రతిపౌరుడు ప్రభుత్వ లబ్ధిని పొందేలా చూడటమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి పౌరులకు తెలియజేయటం జరుగుతుందన్నారు. శిబిరం నిర్వహించే రోజున ప్రభుత్వం జారీ చేసిన 9 పత్రాలుసంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించటానికి ఈ కార్యక్రమంలో ప్రాధాన్య ఇవ్వబడుతుందని అన్నారు ఎంపి విజయసాయిరెడ్డికి వినతుల వెల్లువ: వైకాపా కేంద్ర కార్యాలయంలో పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి, ఎంపి విజయసాయిరెడ్డి పార్టీ నాయకులు, ప్రజలు నుంచి వినతులు ఫిర్యాదులను స్వీకరించారు. వాటికి పరిష్కారం చేసే దిశగా కృషిచేస్తానని వారికి హామీ నిచ్చారు.

## విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో పలు రైళ్లు రద్దు

**విజయవాడ, జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ రైల్వే డివిజన్ల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన కారణంగా ఈ నెల 25వ తేది వరకు పలు రైళ్లను రద్దు చేస్తోన్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో సిహెచ్ రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు.నెంబరు 17239 గుంటూరు - విశాఖ సింహాద్రి ఎక్స్‌ప్రెస్, సోమవారం నుంచి 25వ తేది వరకు నెంబరు 17240 విశాఖ-గుంటూరు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 20 నుంచి 26వ తేదివరకు రద్దు చేసామన్నారు.ఈ నెల21 నెంబరు 07629 విజయవాడ- తెనాలి, నెంబరు 07874 తెనాలి- రేపల్లె, నెంబరు 07875 రేపల్లె - తెనాలి, ఈ నెల 22న నెంబరు 07282 తెనాలి గుంటూరు, 2ఇ తేదిన నెంబరు 07783 విజయవాడ- గుంటూరు రైలు రద్దు చేస్తున్నామన్నారు.నేటి నుంచి 25 వరకు నెంబరు 07791 కాచీగూడ- నడికుడి, నెంబరు 07792 నడికుడి- కాచీగూడ, నెంబరు 07783 గుంటూరు- విజయవాడ, నెంబరు 07779 గుంటూరు- మాచర్ల,నెంబరు 07780 మాచర్ల-గుంటూరు, నెంబరు 07580 మాచర్ల- నడికుడి, నెంబరు 07579 నడికుడి- మాచర్ల, నెంబరు 17228 గుంటూరు డోన్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేస్తున్నామన్నారు.

## వర్షాకాలం అప్రమత్తంగా ఉండాలి

### - ఆన్‌లైన్‌లో భద్రతా సమీక్ష సమావేశంలో రైల్వే జిఎం జైన్



వర్చువల్ పద్ధతిలో రైల్వే భద్రతా సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 19 ప్రభాతవార్త** నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో వర్షాకాలంలో రైల్వే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. సోమవారం ఆన్‌లైన్ పద్ధతిలో జోన్ పరిధిలోని రైలు మార్గాల, వతెనలు, సిగ్నల్, టెలికాం విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు, నాందేడ్, డివిజన్లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు భద్రతా విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు జీఎం ధనుంజయులు, జోనల్ ప్రిన్సిపల్‌భద్రత ఉన్నతాధికారి రవీంద్రనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ.. వర్షాకాలంలో రైల్వే శాఖ తీసుకోవాల్సి న భద్రతా చర్యల గురించి చర్చించి తగు సహా సూచనలిచ్చారు.

# పవన్! కాకినాడ నుంచి పోటీ చెయ్

# ఓడించకపోతే పేరు మార్చుకుంటా

## ఎమ్మెల్యే ద్వారంపూడి సవాల్

**కాకినాడ బ్యూరోసిటీ, జూన్ 19,ప్రభాతవార్త:** పవన్‌కళ్యాణ్ నిజంగా దమ్ముంటే కాకినాడ నగరం నుంచి తనపై పోటీ చేసి గెలవాలని ఓడించకపోతే తన పేరు చంద్రశేఖర్‌రెడ్డి కాదని పవన్ కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి సవాల్ విసిరారు. వారాహి యాత్ర సభలో తనపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ద్వారంపూడి స్థానిక డి కన్వెన్షన్ హాల్ నందు సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పవన్ కళ్యాణ్‌పై తనదైన శైలిలో విమర్శించారు. తాను ఒక రాజకీయ పార్టీ పెట్టుకుని ప్యాకేజీ కోసం పార్టీని చంద్రబాబుకు తాకట్టు పెట్టారన్నారు. పవన్ కళ్యాణ్ దగ్గర ఉన్న కొంతమంది చెంచాగాళ్ళ మాటలు విని తనపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానన్నారు. రాజకీయ వ్యభిచారి అయిన పవన్‌కళ్యాణ్ 2008 పార్టీ పెట్టి ఎవర్ని ఉద్ధరించారన్నారు. పార్టీ ప్రారంభంలో ఉన్న మాదాసు గంగాధర్, తోట చంద్రశేఖర్ లాంటి నాయకులు జనసేన పార్టీకి ఎందుకు దూరం అయ్యారో పవన్ అంతర్మథనం చేసుకోవాలని సూచించారు. తాను గత ముప్పై సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని సామాజిక పరంగా తక్కువ శాతం ఓట్లు నగరంలో ఉన్న మిగతా సామాజిక వర్గాలందరూ తన వెంట ఉన్నారని రాజు రవితేజ లాంటి వారితో కలిసి పుస్తకం రాసిన నువ్వు ఇప్పుడు వారు ఎక్కడ చెప్పగలవా అని ప్రశ్నించారు. వంటపీటి, జక్కంపూడిలతో కలిసి ప్రయాణం చేసిన తాను మూడు సార్లు పోటీ చేసి రెండు సార్లు విజయం పొందానని పోటీ చేసిన రెండు చోట్ల ఓడిపోయిన పవన్ కళ్యాణ్ తనను విమర్శించే స్థాయి లేదన్నారు. ఈ సంవత్సరం మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావం ముఖ్యమంత్రి చేయనని, జూన్ 14 మళ్ళీ సీఎం అవుతానని అంటున్నావని నీపై నీకే స్పష్టత లేదని చంద్రబాబు దగ్గర ప్యాకేజీ కుదరలేదా అని ఎద్దేవా చేశారు. నీకు సీఎం కావాలనీ ఉంటే ఒక సినియా తీసుకుని దాంట్లో సీఎం క్యారెక్టర్ వేసుకుని తృప్తిపడాలి తప్ప నిజ జీవితంలో కనీసం ఎమ్మెల్యే కూడా కాలేవన్నారు. కాకినాడ పోర్టు నుండి బియ్యం రవాణా చేసి పదిహేను వేల కోట్లు సంపాదించానని నీవు చేస్తు న్న ఆరోపణలు నిజమైతే నిన్ను ఏనాడో కొనేసేవాడినని, యాంకరేజ్ పోర్టు నుండి ఇప్పటి వరకూ ఎగుమతి చెందిన బియ్యం మొత్తం కాకినాడ నుండే ఎగుమతి చేస్తున్నారని పిచ్చోడిలా మాట్లాడవద్దని హితవు పలికారు. పరిటాల రవి నీకు గుండు కొట్టించాడని, నీదగ్గర తుపాకులు ఉన్నాయని నీ అన్న కూతురు ఫిర్యాదు సైతం చేసిందని గుర్తు చేశారు. నేను తలచుకుంటే నీ వారాహి యాత్రకు ఒక్క బ్యానర్ కట్టనివ్వననీ, కాని నాకు సంస్కారం ఉందన్నారు. కాకినాడ నగరంలో నువ్వు మీటింగ్లు పెడుతున్న క్లబ్ ప్రభుత్వ స్థలం కబ్జా చేసి నిర్మించిందని అది తెలియని నీవు అవాకులు చవాకులు వాగితే సహించేది లేదన్నారు. చంద్రబాబు వచ్చిన తర్వాత కులాలు కుంపట్లు వచ్చాయన్నారు. చంద్రబాబుకు జరగబోయే ఎన్నికలు చివరి ఎన్నికలని నాయుడు హాయంలో ఆయనకు పెద్ద న్యాయమూర్తి ఉండేవాడని, ఆయన ప్రతీ విషయంలో చంద్రబాబును కాపాడేవాడన్నారు. నువ్వు నన్ను డి బ్యాచ్.. అంటే నిన్ను నేపు పి.బ్యాచ్ అని కూడా అనగలనని అన్నారు. పర్సనల్ విషయాలు జోలికి పోవద్దని నా మిత్రులు చెప్పారని నేను పర్సనల్‌గా మాట్లాడితే నీ చిట్టా కూడా నా దగ్గర ఉందన్నారు. డిటి నాయక్ మా తాతకు బేడీలు వేశారని నువ్వు ఆరోపిస్తున్నావని నీ దగ్గర ఉన్న చెంచాగాళ్ళు నీకు



అసత్య సమాచారం ఇస్తున్నారని వారి మాటలతో నీవు చాలెంజ్ చేస్తే ఊరికినే విని ఊరుకునే మనిషిని కాదని నన్ను ఓడిస్తానన్న చాలెంజ్ నేను స్వీకరిసు్తన్నానని, నా సీటు మా నాయకుడు జగన్ దగ్గర నుండి ప్రకటించుకుంటానన్నారు. నీకు దమ్మంటే నీ చంద్రబాబును సీటు అడుక్కుని కాకినాడ నుండి పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. డైరెక్ట్‌గా ప్యాకేజీకు అమ్ముడుపోయి, నీ వారాహి వాహనంపై ఎవర్నీ కూర్చోబెట్టుకుంటూ లేదని, నీటోపాటు ఉన్న వారు బలైపోతారన్నారు. ముఖ్యంగా నీ దగ్గర ఉన్న వారు ఆవిషయాన్ని గ్రహించాలన్నారు. నీ గూండాలు నా ఇంటి మీద దాడి చేసేత్ ఊరుకుంటానా నా మనుషులు ఎదురు దాడి చేశారని, నువ్వు చెబుతున్నట్టు వీర మహిళలపై తాము దాడి చేయలేదని వాళ్ళంతా నటన గాళ్ళన్నారు. నీ నియోజకవర్గం ఏంటీ, ఎక్కడ నుంచి పోటీ చేస్తావో నీకు స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. మట్టి మాఫియా అంటూ ఏమీ లేదని సంబంధిత శాఖలన్నీ పర్మిషన్లు ఉన్నాయన్నారు.

# శ్రీవాణి ట్రస్ట్ నిర్వహణ పారదర్శకం !

## నిధుల సమీకరణపై శ్వేతపత్రం - దుష్ప్రచారం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు -టిటిడి ధర్మకర్తలమండలి వెల్లడి

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా వెనుకబడిన వర్గాల ప్రజలు నివాసముంటున్న ఎస్సీ,గిరిజన,బిసి ,మత్స్యకారగ్రామాల్లో దేవాలయాల నిర్మాణం చేయాలనే ఉన్నతాశయంతో శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా సమీకరిస్తున్న నిధుల వినియోగం పారదర్శకంగానే జరుగుతోందని టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు. 2019వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన ఈ ట్రస్ట్‌ద్వారా ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాలతోబాటు తెలంగాణా,పాండిచ్చేరి, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని గిరిజన, ఎస్సీ, మత్స్యకార గ్రామాల్లో మొత్తం 2,445 ఆలయాల నిర్మాణం మొదలైందన్నారు. ఈ ట్రస్ట్ నిధులతో పురాతన ఆలయాల పునరుద్దరణ, నూతన ఆలయాల నిర్మాణం,ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. 250 వరకు పురాతన ఆలయాలను మరమ్మతులు చేశామన్నారు. సోమవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన ధర్మకర్తలమండలి సమావేశం అనంతరం తీసుకున్న కీలక నిర్ణయాల్లో శ్రీవాణి ట్రస్ట్‌పై రాజకీయంగా వ్యాఖ్యలు ,దుష్ప్రచారాలు చేయడాన్ని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, మూరంశెట్టి రాములు, మారుతీప్రసాద్,మధుసూదన్‌యాదవ్, పార్థసారధి, టిటిడి జెఇఒలు సదాభార్గవి,వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీలతో కలసి శ్రీవాణిట్రస్ట్‌పై వస్తున్న ఆరోపణలు, విమర్శలపై తీవ్రంగా స్పందించారు. ఎంతో ఉన్నతాశయంతో శ్రీవాణి ట్రస్ట్‌ను నెలకొల్పి, పురాతన ఆలయాల పునరుద్దరణ, నూతన ఆలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం దాతల సహకారంతో ముందుకెళుతోందన్నారు. ఈ ట్రస్ట్‌పై రాజకీయ,వ్యక్తిగత ప్రయోజనాల కోసం టిటిడిపై దుష్ప్రచారం చేసిన,చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. శ్రీవాణి ట్రస్ట్‌కు ప్రత్యేకంగా బ్యాంకు అకౌంట్ ఉందని, అందులోనే విరాళాలు జమ అవుతాయన్నారు . టిటిడి నుంచి ఒకరూపాయి కూడాపక్కదారి పట్టించే ప్రసక్తేలేదని వివరించారు. శ్రీవాణితో బాటు ఇతర ఏ ట్రస్టుల్లో అయినా అవినీతి జరుగుతోందనే అనుమానం ఉంటే ఎవరైనా వివరాలు తెలుసుకోవచ్చన్నారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులు, ఈ నిధులతో నిర్మిస్తున్న, నిర్మించిన, నిర్మించబోయే ఆలయాల వివరాలు పూర్తిగా ఇఒ ఏవి ధర్మారెడ్డి వివరించారని, అయినా కొందరు పదేపదే ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. శ్రీవాణిటిక్కెట్ తీసుకునే భక్తులకు ట్రస్ట్‌కు విరాళం క్రింద 10వేల రూపాయలకు, దర్శనం టిక్కెట్ కోసం 500రూపాయలకు రెండు రశీదులు ఇస్తున్నామన్నారు.ఆన్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టిక్కెట్ బుక్‌చేసుకున్నా రెండు రశీదులు వస్తాయన్నారు. అయితే ఇటీవల కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం శ్రీవాణి ట్రస్ట్‌కు 500 రూపాయలకు మాత్రమే రశీదు ఇచ్చి మిగిలిన సొమ్మును దోచుకుంటున్నారని కొందరు వ్యక్తిగత లబ్ధికోసం ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు అధికారులుకు ఆదేశాలిచ్చామన్నారు. ఇక ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పారదర్శక పాలన జరుగుతోందని, ఇందుకు సంబంధించి పాలకమండలి టిటిడి ఆస్తులపై 2021 జూన్ 21న శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి దాతలు ,భక్తులు కానుకల రూపంలో అందించిన విరాళాలు బంగారు, నగదు డిపాజిట్లపై 2022 నవంబర్ 5వతేదీన శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 300 పురాతన ఆలయాల జీర్ణోద్ధారణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని ఛైర్మన్ వివరించారు. రాష్ట్రంలో నిరాదరణకు గురైన ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం ప్రతినెలా ఆలయ కమిటీ బ్యాంకు అకౌంట్‌లో 5వేలు రూపాయలు జమచేయాలని ప్రస్తుత పాలకమండలి నిర్ణయించిందన్నారు.



# మైలార్‌దేవ్‌పల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

## ఇద్దరు యువకులు అరెస్ట్ .. ఇంజక్షన్లు స్వాధీనం

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 19, ప్రభాతవార్త :** ఎటువంటి మెడికల్ లైసెన్స్ లేకుండ అక్రమంగా డ్రగ్స్‌కు సంబంధింన ఇంజక్షన్లు విక్రయిస్తున్న ఇద్దరు యువకులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు మంగలవారం అరెస్ట్ చేశారు.ఇద్దరు నింధితులు నుంచి మెఫెంటెర్మైన్ సల్ఫైటై ఇంజక్షన్లు స్వాధీనం చేసుకు న్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడిం చారు. మంగల్‌హాట్ ప్రాంతానికి చెందిన నితిష్ సింగ్ (35) ఆసిఫ్‌నగర్‌లో జిమ్ నిర్వహిస్తు న్నాడు. కాగా మంగళ్‌హాట్‌కు చెందిన రాహుల్ (30)తో కలిసి నితీష్‌సింగ్ డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. 18న మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని దుర్గానగర్ చౌరస్తా వద్ద నితీష్,రాహుల్ కలిసి డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు సమాచారం అందటంతో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శైలజరాణి,మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధులు కలిసి నితీష్‌ను పట్టుకున్నారు.కాగా రాహుల్ పరారీలో ఉన్నాడు. నిందితుడు నుంచి 126 మెఫెంటీర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్లు, సిరంజీలు, ఒక వివో స్మార్ట్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. చాంద్రాయణగుట్ట బార్కస్‌కు చెందిన సోహెల్ నహిదీ (30) జిమ్‌ను నిర్వహిస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో వట్టెపల్లి రైల్వే గేటు సమీపంలో డ్రగ్స్ విక్రయించటానికి ప్రయత్నిస్తున్న సమయంలో పహిదీని పోలీసులు పట్టు కున్నారు.ఈ కేసుకు సంబంధించి ప్రధాన నింధితుడు అహ్మద్ ఖురేషీ అక ్కడ నుంచి పరారీ అయ్యాడు.పోలీసులు స్వాధీనం చేసుకున్న బ్యాగులో ఉన్న 61 మెఫెంటీర్మైన్ సల్ఫైట్ ఇంజక్షన్స్ వైల్స్ (ఫింక్) 61,మెఫెంటీర్మైన్ సల్ఫైట్ ఇంజక్షన్స్ వైల్స్ ఆకుపచ్చ 101,ఏడు మెఫెంటీర్మైన్ సల్ఫైట్ ఇంజక్షన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మెఫంటైర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్ మూడు వందల రూపాయలకు కొనుగోలు చేసి 700 నుంచి 1000 రూపాయలు వరకు విక్రయిస్తున్నారు.వైద్యులు సూచనలు మేరకు ఈ ఇంజక్షన్లు వాడాలి.కాగా ఈ ఇంజక్షన్ వల అదనపు సామర్థ్యంతో ఎక్కువ సమయం వరకు జిమ్ చేసేందుకు అవకాశం ఉంటుంది.ఇంజక్షన్ తీసుకోవటం వల్ల రక్త ప్రసరణ పెరిగి గుండెపోటుతో జిమ్‌చేసే వారు హఠాత్తుగా మరణించే ప్రమాదం ఉంది. కాగా డ్రగ్స్ విక్రయిస్తున్న నితీష్ సింగ్,సోహెల్ నహిదీని పోలీసులు రిమాండ్‌కు తరలించారు.



మీడియా సమావేశంలో రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి కేసు వివరాలను వెల్లడిస్తున్న దృశ్యం

## బాసర ఆర్‌జెకెయూటి వద్ద బిజెపి మహిళా మోర్చా నిరసన

### తల్లిదండ్రులను వర్సిటీలోకి అనుమతించని పోలీసులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో పియూసి రెండవ సంవత్సరం పరీక్షలు పూర్తైయ్యాయని సోమవారం విద్యార్థులను తీసుకెళ్లడానకి వచ్చిన తల్లిదండ్రులను లోపలికి అనుమతిని ఇవ్వలేదు. తల్లిదండ్రులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారికి మద్దతుగా అదే సమయంలో యూనివర్సిటి వద్దకు చేరుకున్న రాష్ట్ర బిజెపి మోర్చా అధ్యక్ష రాలు గీత మూర్తి, బిజెపి నాయకులు బారికేడ్లను తోసుకొని యూనివర్సిటిలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా మహిళా పోలీసులు అడ్డుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యా ర్థినులు మృతి చెందిన ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పోలీసులు ఉన్నది విద్యార్థులకు కాపలాగానా లేకపోతే అరెస్టులు చెయ్యడానికా అని ప్రశ్నించారు. ముందుగా యూనివర్సిటి విద్యార్థులు సమస్యలను పరిష్క రించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. యువ మోర్చా నాయకురాలిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరివెంట నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షురాలు అలివేలుమంగ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రజిని వైద్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సామ భూలక్ష్మి, జిల్లా ప్రధాన కార్య దర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసిమ్మె రాజు, బాసర మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కిషన్, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ భర్తీలు.. ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు షాక్

## ఇంటర్ పాస్ అయితేనే అర్హులంటున్న అధికారులు

## దరఖాస్తులు ఎందుకు తీసుకున్నారు? దేహదారుఢ్య, క్రీడాంశాల పోటీలు ఎందుకు నిర్వహించారంటున్న అభ్యర్థులు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** పోలీసు కానిస్టేబుల్ పోస్టుల భర్తీలో భాగంగా చివరి అంకంగా జరుగుతున్న సర్టిఫికేట్ల పరిశీలనలో ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు షాక్ తగిలింది. 2018లో నిర్వహించిన భర్తీలో ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు పదవ తరగతి పాస్ అయి ఇంటర్ చదివి ఫెయిల్ అయినా సరే ఉద్యోగాలకు అర్హులుగా పరి గణించగా ఈసారి దీనికి భిన్నంగా అందరు కచ్చితంగా ఇంటర్ పాస్ అయి వుండాల్సిందేనని నిబంధన రావడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర వ్యాప్తం గా కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికై సర్టిఫికేట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థుల్లో చాలా మందికి ఈ విషయం తెలియక పోవడంతో సర్టిఫికేట్ల పరిశీలన కేంద్రాలలో అక్కడి అధికారులతో వాదనలకు దిగుతున్నారు. ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు కచ్చితంగా ఇంటర్ పాస్ అయి వుండాలనే నిబంధన వుంటే తమ నుంచి దరఖాస్తులు ఎందుకు తీసు కున్నారని, ఫీజులు ఎందుకు వసూలు చేశారని, దేహదారుఢ్య, క్రీడాంశల పోటీలు ఎందుకు నిర్వహించారని ఈ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు సర్కారును ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో పోలీసు కొలువుల భర్తీలో కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల ఎంపిక చివరి అంకంలో కూడా రగడ తప్పడం లేదు.

కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు ఇంటర్ కచ్చితంగా పాస్ అయివుండాలనే నిబంధన వుండేది కాదు. ఈ కేటగిరీల అభ్యర్థులు ఇంటర్ ఫెయిల్ అయినా కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు అర్హులయ్యేవారు. అయితే ఈసారి ఇచ్చిన నోటిఫికేషన్‌లో అన్ని కేటగిరీల వారు కచ్చితంగా ఇంటర్ పాస్ అయివుండాలని నిబంధన విధించారు. ఈ విషయాన్ని నోటిఫి కేషన్ జారీ చేసే సమయంలో అధికారులు పేర్కొన్నారు కూడా. దరఖాస్తుల స్వీకరణలో పోలీసు వెబ్‌సైట్‌లో ఇంటర్ ఫెయిల్ అయిన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థుల దరఖాస్తులను రిజెక్ట్ చేసే ఆప్షన్‌ను ఉంచకపోవడంతో ఈ కేటగిరీలకు చెందిన రెండు లక్షల మంది వరకు అభ్యర్థులు కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో సుమారు లక్ష మంది ఇంటర్ ఫెయిల్ అయిన వారున్నట్లు అంచనా. వీరిలో 50 వేల మంది వరకు దేహదారుఢ్య, క్రీడాంశాల పోటీలకు ఎంపిక కాగా ఇందులో నుంచి సుమారు 20 వేల మంది వరకు అభ్యర్థులు తుదిరాత పరీక్షల్లో ఉత్తీర్ణులై సర్టిఫికేట్ల పరిశీలన వరకు వచ్చారు. ఇంటర్ ఫెయిల్ అయి తుదిరాత పరీక్షలో ఉత్తీర్ణులైన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులను ఆయా కేంద్రాలలోని అధికారులు అనర్హులుగా ప్రకటించి పంపిచి వేస్తున్నారు.

## నోరు జారిన ఆదిలాబాద్ ఎంపి సోయం బాపూరావు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** సోమవారం జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడిన మాటలు దుమారం లేవుతున్నాయి. ఎంపీ ల్యాడ్స్ నిధులను అందరిలాగా నేను దుర్విని యోగం చేయలేదని, చెబుతూనే ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇల్లు కట్టుకోవడానికి ఉపయోగించుకున్నానని ఎంపీనైన నాకు సరైన నివాస గృహం లేకుంటే ఎలా సమాజంలో చులకనై పోతానని, అదేవిధంగా నా కుమారుని వివాహానికి కొంత ఉపయోగించుకున్నానని బాహాటంగా చెప్పడం, అభివృద్ధి పనుల కోసం నిధులను పంచకపోవడం వాస్తవమేనని చెప్పాడు. నాలా నిజాతీయిగా ఎవరు బయటకు చెప్పరని ఆయన మాట్లాడడము చర్చనీయాంశమైంది. నేను అందరిలా కాదు నిజాయితీపరుడనని చెప్పే ప్రయత్నం చేయడం గమనార్హం. నేను తప్పు చేశానని చెప్పకనే చెప్పడం కొసమెరుపు.

# రాష్ట్రవ్యాప్తంగా 22న సంచలనం సృష్టిద్దాం

- రేపటి యోగా డేను విజయవంతం చేయండి
- 27 నుంచి మేరా బూత్ సబ్ సే మజబూత్ కార్యక్రమాలు
- బిజెపి కార్యకర్తలతో టెలికాన్ఫరెన్సులో బండి సంజయ్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాష్ట్రంలోని కార్యకర్త మొదలు రాష్ట్ర నాయకత్వం వరకు ప్రతి ఒక్కరు తమతమ పోలింగ్ పరిధిలో సగటున వంద ఇండ్లకు వెళ్లి సంచలన సృష్టించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ కోరారు. పోలింగ్ బూతు అధ్యక్షులు, ఆపై నాయకులతో బండి సంజయ్ టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. మంగళవారం శక్తి కేంద్రాల వారీగా సమావేశం నిర్వహించి, ఎవరెవరూ ఏ ప్రాంతాలలో తిరిగి ప్రజలను కలవాలనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఏ ఇంటికి వెళ్లినా ఆ ఇంటికి నరేంద్రమోడి పాలనా విజయాలు, ప్రజలకు చేసిన మేలుపై ప్రచురించిన కరపత్రాలను పంచడంతో పాటు 9090902024 నెంబర్‌రు డయల్ చేసి మిస్డ్ కాల్ ఇచ్చేలా చూడాలన్నారు. ఈనెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా యోగా డే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పోలింగ్ బూత్‌ను శక్తివంతం చేయడమే లక్ష్యంగా మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్ పేరుతో ఈనెల27 నుంచి జూలై 5వ తేది వరకు కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 27న కార్యకర్తలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రసంగిస్తారన్నారు. మేరా బూత్ సబ్ సే మజ్‌బూత్‌లో భాగంగా పార్లమెంటుకు పది మంది చొప్పున తెలంగాణా నుంచి 170 మందిని ఎంపిక చేశామన్నారు. వీరంతా ఇతర రాష్ట్రాలకు వెళ్లి, పోలింగ్ బూత్ కమిటీల బలోపేతంపై దృష్టిసారిస్తారన్నారు. తెలంగాణాకు సైతం ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 900 మంది కార్యకర్తలు ఈ నెల 27న వస్తున్నారని, వీరంతా ఏడు రోజులు పాటు ప్రతి శక్తి కేంద్రంలో పర్యటించబోతున్నట్లు తెలిపారు.



## గాంధీభవన్‌లో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ 53వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నేతలు ఘనంగా నిర్వహించారు. రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా జుబ్లిహిల్స్ పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎమ్మెల్యే విష్ణు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, నాయకులు హర్కర వేణుగోపాల్, నిరంజన్‌లు పాల్గొన్నారు. కాగా గోషామహల్ జాంబాగ్ డివిజన్‌లో రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు కేక్ కట్ చేసి చిన్నపిల్లలకు తినిపించారు. అదేవిధంగా టిపిసిసి ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. దేశాన్ని ఐక్యం చేసిన ధీశాలి రాహుల్‌గాంధీ అంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. నిన్నటి త్యాగలకు వారసుడు, రేపటి భారతావనికి ఆశాజ్యోతి అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మోడి పాలనలో అవినీతిపరులకు జైలు ఖాయం

### బండి సంజయ్‌పై మాజీ ఎంపి పొన్నం వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: ఎన్‌వి సుభాష్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** దేశంలోని మోడి పాలనలో అవినీతి పరులు జైలుకు వెళ్లడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి.సుభాష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

బండి సంజయ్‌కి ఎవరో హైప్ ఇవ్వాల్సిన అవసరం లేదని, బిజెపిలో ఎవరి ప్రాధాన్యత వారిదే అన్నారు. బండి సంజయ్ పాదయాత్రలతో బిఆర్ఎస్, దాని బి టీం కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టాయన్నారు. బిజెపి, కాంగ్రెస్ చీకటి ఒప్పందం జగమెరిగిన రహస్యమే అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కెసిఆర్ డబ్బులు పంచారన్నారు. కాంగ్రెస్‌లో గెలిచే ఎమ్మెల్యేలు చివరికు వెళ్లేది బిఆర్ఎస్‌కే అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ఓటేస్తే, బిఆర్ఎస్‌కు ఓటేసినట్లే అన్నారు.

### యూనిఫామ్ సివిల్ కోడ్‌తో మరింత పటిష్టంగా దేశం: గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన, పటిష్టమైన ప్రజాస్వామ్యం కోసం భారతదేశానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సివిల్ కోడ్ అవసరం అని బిజెపి కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి పేర్కొన్నారు. యునిఫాం సివిల్ కోడ్ అమలు ఆవశ్యకతపై లా కమిషన్ చర్చను ప్రారంభించిందన్నారు. భారతదేశంలో ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి మద్దతు ఇచ్చే వారందరూ యుసిసిసికి అనుకూలంగా ఉండాలన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకట విడుదల చేశారు. వాస్తవానికి యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించిన చట్టం చేయాలని భారత అదత్యున్నత న్యాయస్థానం పార్లమెంటు ఆదేశించిందని పేర్కొన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ కలిగి ఉండటం వల్ల కేసులు త్వరగా పరిష్కరించడానికి, న్యాయాన్ని అందించడానికి సహాయం చేస్తుందన్నారు. భారతదేశంలో యునిఫాం సివిల్ కోడ్‌కు మద్దతు ఇవ్వడానికి బలమైన కారణం ఉందని, మతపరమైన విధేయతతో సంబంధం లేకుండా భారతీయులందరూ దీనికి మద్దతు ఇవ్వాలన్నారు.

## కాశీం, విమలక్క, సంధ్యపై ఉపా కేసులు ఎత్తివేయాలి

### కాలంచెల్లిన దేశద్రోహ చట్టాలను ఎత్తివేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ నేత కూనంనేని లేఖ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యలపై పోలీసులు పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కాలం చెల్లిన దేశద్రోహ చట్టం ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపా కేసును ఎత్తివేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సోమవారం లేఖ రాశారు. తాడ్వాయి పరిధిలో ప్రొఫెసర్ హరగోపాల్ సహా పలువురిపై ఉపా(చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం) దేశ ద్రోహ కేసులను ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు, రాజకీయ పార్టీల అభ్యర్థన మేరకు ఉపసంహరించడం అభినందనీయమని కూనంనేని లేఖలో పేర్కొన్నారు.

పౌరసమాజం నుంచి వచ్చిన స్పందనను పరిగణనలోకి తీసుకొని స్వయంగా పరిశీలించి కేసు ఉపసంహారణకు చొరవ తీసుకోవడాన్ని స్వాగతించారు. అయితే తాడ్వాయిలో 152 మందిపై ఉపా, దేశద్రోహం కేసులు పెట్టినప్పటికీ ప్రొఫెసర్ హరగోపాల్‌తో సహా ఆరుగురిపైనే కేసును ఉపసంహారించుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. కానీ ప్రొఫెసర్ కాశీం, విమలక్క, సంధ్యపై కేసులు ఉపసంహారించబడలేదని లేఖలో పేర్కొన్నారు. వీరంతా ప్రజా జీవితంలో ఉంటూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటంలో క్రియాశీలకంగా పనిచేశారని గుర్తు చేశారు. ప్రొఫెసర్ కాశీం తెలంగాణ ఉద్యమంలో తన ఉపన్యాసాలు, రచనలతో చైతన్యపరిచారని తెలిపారు. కాశీం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చి కష్టపడి ప్రొఫెసర్ స్థాయికి ఎదిగారని తెలిపారు. కాబట్టి వారిపై ఉన్న ఉపా కేసులను ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే పెన్షన్ విడుదల చేయండి

- సిఎం కెసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ బహిరంగ లేఖ

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటున్న మీ ప్రభుత్వం అసలు వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులతో పాటు, పెన్షనర్ల కుటుంబాలు ఎలా ఉన్నాయో, ఎప్పుడైనా అడిగి తెలుసుకున్నారా అంటూ ప్రశ్నించారు. ఉద్యోగులకు నెలనెల సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదని, రిటైర్డ్ ఉద్యోగులకు సైతం సకాలంలో పెన్షన్ ఇవ్వకపోవడం దారుణమని మండి పడ్డారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. గత రెండు నెలలుగా చాలా జిల్లాల్లో రిటైర్డ్ ఉద్యోగులను పెన్షన్ ఇవ్వలేదు, రిటైర్డ్ ఉద్యోగులకు వృద్ధాప్యంలో అనేక ఆరోగ్య సమస్యలు ఉంటయాన్నారు. ఆఉపత్రులకు, మెడిసిన్, పౌష్టికాహారం కోసం డబ్బులు తప్పనిసరిగా అవసరం అవుతాయన్నారు. ఇది తెలిసి కూడా వారికి పెన్షన్ సకాలంలో చెల్లిచకపోవడం అమానవీయం అన్నారు. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణ మీ పాలన కారణంగా అప్పుల కుప్పగా మారిందన్నారు. ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వడం లేదన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు అదే రోజున రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పిన మీ మాట ప్రకటనలకు పరిమితమైందన్నారు. నెలల తరబడి రిటైడర్డ్ ఉద్యోగులంతా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 460 మంది ఉద్యోగుల పెన్షన్ ఫైళ్లు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులందరిది ఇదే పరిస్థితి అన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్‌స్కీంను నిర్వీర్యం చేసి, వారికి వైద్య సేవలు అందకుండా చేశారన్నారు. పదోన్నతులు, పోస్టింగులు మీ వదిమాగదులను నియమించుకుని అర్హులకు అన్యాయం చేశారన్నారు. ఈ ప్రభుత్వం నియమించిన పిఆర్‌సి కమిషన్ ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించి ఎన్నో విలువైన సూచనలు చేసినా అమలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. ఇదేనా ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు.

ఈనెలాఖరుతో మొదటి పిఆర్‌ఎసి గడువు ముగియబోతుంది. వచ్చేనెల నుంచి కొత్త పిఆర్‌సి అమలులోకి రావాలన్నారు. కానీ ఇప్పటి వరకు మీరు కనీసం పిఆర్‌సి కమిషన్‌ను నియమించంచకపోవడమంటే ఉద్యోగులను, ఉపాధ్యాయులను దగా చేయడమే అన్నారు. కొత్త పిఆర్‌సిఇ అసలు అవసరమే లేదని, ఉద్యోగులు, పెన్షనర్లు మీకు ఓటేయ్యరని మీరు మీ సన్నిహితులతో అన్నట్లు వాస్తవలు వస్తున్నాయన్నారు. మీకు ఓట్లు, సీట్లే తప్ప ప్రజల బాగోగులు పట్టకపోవడం దుర్మార్గం అన్నారు. తక్షణమే పిఆర్‌సి వేసి ఉద్యోగులు, పెన్షనర్లు ఆశిస్తున్న విధంగా వేతనాలు, డిఏ పెంచాలని బిజెపి తెలంగాణ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యయుల పక్షాన బిజెపి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

## జిమ్‌ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్.. ఒకరి అరెస్టు

**హైదరాబాద్ (మూసాపేట), జూన్ 19, ప్రభాతవార్త:** సనత్‌నగర్, ఫతేనగర్ ప్రాంతాల్లో జిమ్ ట్రైనర్లకు అక్రమంగా నార్కోటిక్ డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ వ్యక్తి పేరు హరి సేనాపతి. ఒడిశాకు చెందిన హరి, బంజారాహిల్స్‌లో హెల్త్ అండ్ వెల్‌నెస్ పేరుతో ప్రొటీన్ ప్రొడక్ట్స్ అమ్మే షాప్ నిర్వ హిస్తున్నాడు. ఈ షాప్ ముసుగులో అతడు హానికారక స్టెరాయిడ్స్‌ని అమ్ము తు న్నాడు. ఇతనికి ఫేస్‌బుక్ ద్వారా చెన్నైకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. శ్రీనివాస్ వద్ద నుంచి స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో జిమ్ ట్రైనర్లకు అమ్ముతున్నట్లు పోలీసులు సమాచారం అందింది. వెంటనే రంగం లోకి దిగిన సనత్‌నగర్ పోలీసులు హరి సేనాపతిని అరెస్ట్ చేశారు. అతని వద్ద 33 రకాల ఇంజెక్షన్లు, ట్యాబ్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు. కాగా శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. ఈ కేసు గురించి డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మెఫెంటరమైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను ఉన్న హరి సేనాపతిని తాము అరెస్టు చేశామన్నారు. అతని వద్ద ఉన్న 288 ఇంజెక్షన్లను తాము సీజ్ చేశామని, వీటిని మార్కెట్‌లో 1000 రూపాయల నుండి 1400రూపాయల వరకు అమ్ముతున్నారని అన్నారు. ఈ ఇంజెక్షన్లను వైద్యులు ఆపరేషన్ థియేటర్‌లో వినియోగిస్తారని, బిపి లెవెల్స్ తక్కు వగా ఉన్నప్పుడు పెంచడానికి ఈ ఇంజెక్షన్ వాడతారని వివరించారు. అయితే డాక్టర్ ప్రిస్క్రిప్షన్ మేరకు వీటిని వినియోగించాల్సి ఉంటుందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అహ్మద్ ఖురేషి పరారీలో ఉన్నాడన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా ఇస్తున్న తెలంగాణ



**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి విద్య మెరుగైన వసతి, మంచి భోజనం పెట్టాలని, భావితరాలు ఆరోగ్యంగా ఉననతంగా ఎదగాలని తెలంగాణ ప్రభుత్వ ఆశయం.. ఆలోచన. విద్యార్థులపై పెట్టే ఖర్చును భావితరం బాగుకోసం పెట్టే పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తున్నది. అందుకే విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు కూడా సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ స్థానిక సంస్థలకు చెందిన బడులకు ప్రైవేటు విద్యా సంస్థల నుంచి విద్యార్థుల వలసలు పెరుగుతున్నాయి. 2022-23 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగింది. లక్షకు పైచిలుకు విద్యార్థులు

### ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసిన సర్కార్

కొత్తగా ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పొందారు. నాణ్యమైన విద్యా విధానం, ఇంగ్లీష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్రప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల నమోదు పెరిగింది. విద్యారంగంలో అత్యధిక గురుకులాలను కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రంలో 1002 గురుకుల పాఠశాలల్లో 5,99,537 మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన జరుగుతుంది.

మన ఊరు- మన బడి మరియు మన బస్తీ- మన మడి పథకం కింద దశల వారీగా రూ. 7289 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 26,815 ప్రభుత్వ పాఠశాలల్లో 23,35,952 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సర్వశిక్షా అభియాన్ కింద 44,588 పనులను చేపట్టి 38,182 పనులను పూర్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 3 సంవత్సరాలలో 3 దశలుగా 26,065 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం రూ. 7289 కోట్లు ఖర్చు చేయనుంది. మొత్తం 12 రకాల సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించనున్నారు. మొదటి దశలో 2021-22 విద్యా సంవత్సరానికి గాను 9123 పాఠశాలలు అంటే 35 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, బలోపేతానికి రూ. 3497.62 కోట్ల అంచనా బడ్జెట్‌తో పనులు చేపట్టడం జరిగింది. ఇంటర్మీడియట్ కాలేజీల్లో ప్రతి ఏటా 10 శాతం విద్యార్థుల సామర్థ్యం పెంచుతూ వస్తున్నది. 2015-16 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థుల నుంచి ఎలాంటి ట్యూషన్ ఫీజులను వసూలు చేయకుండా ప్రభుత్వం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తుంది. పరీక్షల సమయంలో విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడం కోసం సైకాలజిస్టులను నియమించారు. ఈ ఆఫీసు విధానాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తుంది. రాష్ట్రంలోని 34 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించారు. అత్యంత పారదర్శకంగా డిగ్రీ కాలేజీలోలన అడ్మిషన్ల కోసం దోస్త్ విధానాన్ని 2016-17 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు. రాష్ట్ర ఆవిర్భావం కంటే ముందు 450 మంది ఉన్న అధ్యాపకుల సంఖ్య మార్చి 31, 2023 నాటికి 1940కి పెరిగింది. ఉత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటించినందుకు 2019-20 సంవత్సరంలో 96 కాలేజీలకు ఐఎస్‌వో సర్టిఫికేషన్ లభించింది. సాంకేతిక విద్యలో 17 కొత్త భవనాలను రూ. 127.33 కోట్లతో నిర్మించారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత 12 కొత్త ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను స్థాపించారు. విద్యార్థుల్లో మార్కుల వల్ల కలిగే మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు గ్రేడింగ్ విధానాన్ని తీసుకొచ్చారు. డిప్లమా పరీక్షల జావాబుపత్రాల మూల్యాంకనాన్ని ఆన్‌స్క్రీన్ డిజిటల్ ఎవల్యూషన్ సిస్టమ్(ఓఎస్‌డీఈఎస్) విధానాన్ని ప్రవేశ పెట్టారు. డిప్లమా కోర్సుల్లో ఓపెన్ బుక్ సిస్టమ్ విధానానిన ప్రవేశ పెట్టారు. సాంకేతిక విద్యాశాఖ తీసుకొచ్చిన సంస్కరణలతో డిప్లమా కోర్సుల పరీక్షా ఫలితాల్లో 39 శాతం పురోగతి సాధ్యమైంది.

## సుస్థిర నగరాల అభివృద్ధికి టి హాబ్, అర్బాంకో భాగస్వామ్యం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** సుస్థిరమైన నగరాల అభివృద్ధికి టి హాబ్, అర్బాంకో భాగస్వామ్యంతో ముందుకు వెళ్లనున్నాయి. పర్యావరణ వ్యవస్థ, మాల్దీవులలో అగ్రగామి పట్టణాభివృద్ధి సంస్థ అయి అర్బాంకో వ్యూవహాత్మకంగా భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. మాల్దీవు నగరాలను స్మార్ట్, స్థిరమైన పట్టణ కేంద్రాలుగా మార్చాలనే అర్బాంకో సహకారం అందించాలన్న టి హాబ్ లక్ష్యం. స్టార్టప్, నెట్‌వర్క్‌ను, మాల్దీవుల ప్రత్యేక పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా వినూత్న పరిష్కారాలను అకూకూలించడానికి అమలు చేయడానికి నైపుణ్యాన్ని ఉపయోగించుకోనున్నారు.

టి.హబ్ సిఈఓ మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ మాల్దీవులలో స్మార్ట్, స్తిరమైన నగరాలను సృష్టించే ప్రయత్నంలో అర్బాంకోతో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.

టి హాబ్ శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, ఆవిష్కరణలో లోతైన నైపుణ్యం అర్బాంతో విజయన్ రియాలిటీగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. టి హాబ్‌తో భాగస్వామ్యం మాల్దీవులలో స్మార్ట్, స్థితరమైన నగరాల అభివృద్ధిని వేగవంతం చేస్తుందని తాము నమ్ముతున్నామని అర్బాంకో మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ లతీఫ్ అన్నారు.

## ముగిసిన పాలీసెట్ మొదటి విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్

### రేపటి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న పాలీసెట్-2023 మొదటి విడత కౌన్సెలింగ్‌లోని సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగిసింది. సోమవారం వరకు రాష్ట్ర వ్యాప్తంగా 25,706 మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసినట్టు సాంకేతిక విద్య కమిషనర్ వాకాటి కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతకు సంబంధించి వెబ్ ఆప్షన్లకు రేపటి(బుధవారం) వరకు అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు 12,274 మంది విద్యార్థులు తమకు ఏ కాలేజీలో సీటు కావాలో పేర్కొంటూ వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. రేపటితో ముగియనున్న వెబ్ ఆప్షన్ల అనంతరం సీట్ల కేటాయింపును చేపడతారు.

## దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండి పడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్, ప్రేమలతా అగర్వాల్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలు కాకున్నా దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారన్నారు. కెసిఆర్ పాలనలో ఆయన కుటుంబం రాష్ట్రాన్ని కొల్లగొట్టారన్నారు. హరితహారం పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నా రన్నారు. హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేశామని కెసిఆర్ చెప్తున్నారన్నారు. రాష్ట్రంలో హరితహారానికి 11వేల కోట్లు ఖర్చుచేస్తే మొక్కలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. చెప్పిన లెక్కలకు వాస్తవానికి చాలా తేడా ఉందన్నారు. హరితహారం కోసం చేసిన ఖర్చులో 70శాతం డబ్బులను దోచేశారన్నారు. హరితహారంలో విచ్చల విడిగా డబ్బులను దోచుకున్నారన్నారు. సర్కారు చెబుతున్నట్లు నాటిన మొక్కల రాష్ట్ర భూమి సరిపోదన్నారు. హరితహారంలో ప్రభుత్వం చెబుతున్నవన్ని కాకి లెక్కలన్నారు. కెసిఆర్ చెప్పేవన్నీ వాస్తవాలు అయితే సమగ్ర విచారణకు ఆదేశించాలన్నారు. నీళ్ల దోపిడి, ఇసుక దోపిడి, చెట్ల పేరుతో దోడిపి, ప్రాజెక్టుల పేరుతో దోపిడి, లిక్కర్ దోపిడి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హరితహారం అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు. మొక్కమొక్కకు లెక్క తీస్తామన్నారు. సచివాలయంలో అవినీతి జరిగిందని, అమరవీరుల స్థూపంలో కూడా అవినీతి జరిగిందని, దీనిపై నిపుణుల కమిటీ వేసి విచారణ జరిపిస్తామన్నారు.





అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, విహెచ్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, ఎర్రసత్యనారాయణ తదితరులు

## రూ. లక్ష రుణం అన్ని కులాలకు ఇవ్వాలి

### పెండింగ్‌లో ఉన్న 5.77లక్షల దరఖాస్తులకు తక్షణమే రుణాలు మంజూరు చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 19 ,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 14బిసి కులవృత్తులకు లక్షరూపాయల సహాయం ప్రకటించిందని దీనిని బిసి జాబితాల్లోని 130 కులాలకు వర్తింపజేయాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన బిసిబంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని గత ఎన్నికలకు ముందు దరఖాస్తు చేసుకున్న 5లక్షల 77వేల మందికి వెంటనే సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కాచిగూడలోని ఓహోటల్‌లో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్‌ల ఆధ్వర్యంలో బిసి సంక్షేమసంఘం స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ఈవేడుకల్లో కృష్ణయ్యతో పాటు మాజీ ఎంపి వి.హనుమంతరావుతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బిసిలు అన్నివిధాలుగా అన్యాయానికి గురవుతున్నారని 9ఏళ్ల కేసిఆర్ పాలనలో బిసిలకు సబ్సిడీ రుణాలు విడుదల కాలేదని ఆరోపించారు. బిసి కార్పొరేషన్‌లోని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపి వి.హనుమంతరావు మాట్లాడుతూ త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో బిసి కులగణన చేపట్టాలని, మండల్ మిషన్ సిఫార్సులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిల కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆర్.కృష్ణయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా బిసి కళాకారుడు రామలింగం పాడిన పాటకు విహెచ్ నృత్యం చేసి అందరినీ ఉత్తేజపరిచారు.

# 8వ అంతస్తు పైనుంచి దూకి ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్య



ఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

### అదనపు కట్నం కోసం నిత్యం భర్త వేధింపులే కారణం!

**హైదరాబాద్ (సికిందరాబాద్), జూన్ 19, ప్రభాతవార్త:** అదనపు కట్నం కోసం భర్త పెడుతున్న వేధింపులు తాళలేక ఓ మహిళ తన ఇద్దరు పిల్లలు సహ ఆత్మ హత్య చేసుకుంది. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సికిందరాబాద్ బన్సీ లాల్‌పేట్ డివిజన్‌లోని జీవైఆర్ బస్తీలో ఈ సంఘటన జరిగింది. కవల పిల్లలైన ఇద్దరిని 8వ అంతస్తు పైనుంచి తోసేసిన మహిళ తాను కూడా దూకి ఆత్మహత్య చేసుకుంది. బన్సీలాల్‌పేట్‌లోని జీవైఆర్ బస్తీలో నివాసం ఉండే సౌందర్య, తన ఇద్దరు రెండు సంవత్సరాల (కుమారుడు, కుమార్తె) నిత్య, నిదర్శన కవల పిల్లలు సోమవారం మధ్యాహ్నం ఎనిమిదవ అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అదనపు కట్నం కోసం భర్త నిత్యం పెట్టే వేధింపులు తట్టు కోలేకపోయారు. కొన్నిరోజుల కిందట సౌందర్య కుటుంబసభ్యులకు విషయం చెప్పగా వారు కూడా కోరిన కట్నం కొన్ని రోజుల తరువాత ఇస్తామని చెప్పినప్పటికి వేధింపులు ఆపలేదు. దీంతో సౌందర్య తన పిల్లలను బిల్డింగ్ పైనుంచి తోసేసి తాను కూడా దూకడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులకు సమచారం అందడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కొద్ది సమయం కిందటి వరకు సౌందర్య తమతోనే చలాకీగా మాట్లాడుతుండగా పిల్లలు ఆడుకుంటుండడం కనిపించిందని, ఇంతలోనే ఆత్మహత్య చేసుకోవడం ఊహించుకోలేపోతున్నామని స్థానికులు ఆవేదన చెందారు. వారింట్లో తరచుగా గొడవలు జరిగేవని, తాముకూడా వారికి సర్ది చెప్పేవారమని తెలిపారు.

**మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ సంతాపం..**

సౌందర్య తన ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సంఘటనకు కారణమైన నిందితుడిపై పోలీసులు కఠినచర్యలు తీసుకుంటారని మంత్రి హామీ ఇచ్చారు. వీరికి ఏరకమైన సహాయం చేయడానికైనా ప్రభుత్వం, మంత్రిగా తాను సిద్ధంగా ఉంటామని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మృతులకు తన ప్రగాఢసంతాపాన్ని తెలిపారు.




# కౌలు రైతులకు సాగుహక్కు పత్రాలు పంపిణీ వేగవంతం చేయాలి

## జేసీ లావణ్య

ప్రభాతవార్త–ఏలూరు : కౌలు రైతులకు సాగుహక్కు పత్రాలు తప్పనిసరి అని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు సాగుహక్కు పత్రాలు అందజేస్తుందని దీని ద్వారా కౌలు రైతులకు ధాన్యం కొనుగోలు, పంట రుణము, పంట భీమా మరియు ఇన్ పుట్ సబ్సిడీ, పంటనష్టం వంటి పథకాలను కౌలు రైతు పొందవచ్చుని దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని ప్రతి మండలంలో కౌలు రైతులకు సాగుహక్కు పత్రాలపంపిణీ వేగవంతం చేయాలని, మండల వ్యవసాయ అధికారులు పంపిణీ పర్యవేక్షణ చేయాలని వ్యవసాయశాఖ అధికారులను జేసి ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందనలో అందిన ప్రతి అర్జీని క్షుణంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి తెలిపారు. పరిష్కరించిన అర్జీలను ప్రతిసోమవారం మండలస్థాయి కమిటీ ఆడిట్ చేసి జిల్లా ప్రధాన ఆడిట్ కమిటీకి నివేదికను అందించాలని తెలిపారు. స్పందనలో వచ్చే అర్జీలు పరిష్కారంలో ఫొటో మరియు ఎండార్స్ మెంట్, అర్జీదారుడి సంతకంతో ఆన్ లైన్లో అప్ లోడ్ చేయాలని జేసి ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 314 అర్జీలు స్వీకరించినట్లు జేసి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు రెవిన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు, పేదలందరికి ఇళ్లు పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, ఫించన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు సీట్లు కేటాయింపు తదితర సమస్యలపై



అర్జీలు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎన్ఎస్ మూర్తి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిఆర్డిఏ పిడి విజయరాజు, ఆర్డిఓ కె. పెంచల కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణరెడ్డి, సత్యనారాయణ లతో కలిసి అర్జీలు జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష లక్ష్యం నెరవేరాలి

భీమవరం.జూన్ 19 ప్రభాతవార్త : ప్రభుత్వ సేవలు పూర్తి సంతృప్తి స్థాయిలో ప్రతి కుటుంబానికి అందిచడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశం అని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి అన్నారు.సోమవరం జిల్లా కలెక్టరు కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జగనన్న సురక్ష కార్యక్రమం పై నియోజక వర్గ ప్రత్యేక అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, పురపాలక సంఘం కమిషనర్లు,యం పి డి వో లతో జిల్లా జాయింటు కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్యం తొమ్మిది రకాల సేవలు ఉచితంగా అందించడమే జగనన్న సురక్ష ప్రధాన లక్యం అన్నారు. కులం, అదాయం,పుట్టిన తేది,మరణం, వివాహం, ఈ పాస్ బుక్,కుటుంబ సభ్యుల,ఆధార్ కార్డు నందు మొబైల్ నెంబరు నమోదు, కౌలు రైతు కార్డులు తది తర ధ్రువీకరణ పత్రాలు ఉంచితంగా అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏ ఒక్క కుటుంబం ఆ సేవలు పొందలేకపోయినా గాని టెక్నికల్ ఇంబ్బందులు వలన పొందలేక పోయినా గుర్తించి వారికి కావలసిన సేవలు అందించాలన్నారు.దీనిలో భాగంగా జూలై 1 వ తేదీ నుండి ప్రతి సచివాలయం పరిధిలో సచివాలయం , వాలంటీర్లు కలసి తహాశీల్దారు ఒక టీమ్ నెంబరు 1,యం పి డి వో టీమ్ నెంబరు 2 లు పని చేసి ప్రతి కుటుంబాన్ని కలవాలన్నారు.ప్రతి కుటుంబాన్ని 10 నిమిషాలు మాట్లాడి వారికి కావసిన సర్టిఫికెట్స్,అర్హత ఉండి ప్రభుత్వ పథకం పొందలేని వివరాలు నమోదు చేసుకోవా లన్నారు.డిజిటల్ అసిస్టెంట్స్ ద్వారా ఆన్లైన్ చేయించి మండల




స్థాయి టీమ్ ఇండ్లకు వెళ్ళినప్పుడు వారు అడిగిన సర్టిఫికెట్స్ గాని డాక్యుమెంట్ గాని అందజేయా లన్నారు. 9 రకాలు సేవలే కాకుండా ప్రభుత్వ నిర్దేశించిన సేవలలో ఉన్న అంశములు కూడా పరిగణించ బడతాయన్నారు. హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్క్, వెరిఫికేషన్ డెస్క్, సర్వీస్ రిక్వెస్ట్ డెస్క్, జె కె సి డెస్క్ ఏర్పాటు చేసుకుని ఇందుకు సంబంధించిన కూడా బ్యానర్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం జరుగు రోజున ప్రతి సచివాలయంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసుకోవలెనని, ఇందుకు సంబందించిన కుర్చీలు , టెంటు, మైకు , కుర్చీలు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలతో పాటు మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజన్ అధికారి దాసి రాజు, డి యల్ డి వో కె సి హెచ్ అప్పారావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు,జిల్లా సివిల్ సప్లై డి యం టి శివ రామ ప్రసాదు, నియోజక వర్గ,మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, పురపాలక సంఘం కమిషనర్లు , యం పి డి వో లు , తది తరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేశారు

## అవినీతి రహిత పరిపాలనను ప్రజలకు అందిస్తున్నారు... చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం ప్రభాతవార్త : సీఎం జగన్ ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేశారని,అవినీతి రహిత పరిపాలనను ప్రజలకు అందిస్తున్నారని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.నరసాపురం చీఫ్ విప్ వారి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ, నరసాపురం మండలం మొగల్తూరు మండలం గ్రామ పార్టీ అధ్యక్షులు సమావేశం,రాష్ట్ర ప్రగతి సంక్షేమం, గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి 4 సంవత్సరాలు పూర్తయిందని,ప్రభుత్వానికి పునాది పార్టీ అని ఏ ప్రభుత్వానికైనా పార్టీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని అన్నారు.సీఎం జగన్ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గ్రామ పార్టీ అధ్యక్షులు చాలా కీలకం అని నరసాపురం నియోజకవర్గంలో 1450 కోట్లు సంక్షేమానికి, 4000 కోట్లు అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.కుల,మత,ప్రాంత,వర్గ, పార్టీ అని తారతమ్యం లేకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని,నరసాపురం నియోజకవర్గంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని,నరసాపురం నియోజకవర్గంలో అన్ని పెద్ద ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసుకున్నామని ఈ సందర్భంగా అన్నారు.కొన్ని ప్రాజెక్టులకు ప్రతిపక్షాలు కోర్టుల్లో వేసి అడ్డంకులు సృష్టిస్తున్నాయని, అభివృద్ధి చూసి ఓర్వలేక కుట్ర పూరిత ఆలోచనలు చేస్తున్నారని అన్నారు.నరసాపురం నియోజకవర్గానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 13 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 90 శాతం పనులు పూర్తి



చేసి రాష్ట్రంలో నరసాపురం నియోజకవర్గం ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు.ఎగతాళి చేసే నాయకులకు జగన్ గారి పరిపాలన ఒక చెంపపెట్టు లాంటిదని ఎద్దేవా చేశారు.సమిష్టిగా పని చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలపరుద్దామని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ సమావేశంలో కేంద్రపాలక మండలి సభ్యులు పీడీ రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, జడ్పిటిసిలు బొక్క రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, బర్రె శంకర్,అందే భుజంగరావు, మైలబత్తుల శ్రీను, నరసాపురం ,మొగల్తూరు మండల అధ్యక్షులు దొంగ మురళీకృష్ణ, కర్రీ ఏసుబాబు, పట్టణ అధ్యక్షులు బూసారపు జయప్రకాష్, కటికల సూర్యారావు, ఇంజేటి జాన్ కెనడి, కడలి రాంబాబు, కామన బాల సత్యనారాయణ, వై కే ఎస్, బులిమస్తాన్,గుబ్బల నారాయణమూర్తి, కావలి నాని, రేవు రాంబాబు, కొల్లబత్తుల రవికుమార్, పడవల సత్యనారాయణ, చాగంటి సత్యనారాయణ, తిరుమని నాగరాజు, గోరు సత్తిబాబు, ఒడుగు జనార్దన్ రావు, పప్పుల రామారావు పాల్గొన్నారు.

# సంజీవ్ నగర్ స్కూల్ లో జగనన్న ఆణిముత్యాలు

## ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధన : కర్రి భాస్కరరావు



తాడేపల్లిగూడెం,జూన్19,ప్రభాతవార్త : స్థానిక పాతూరు సంజీవనగర్ మున్సిపల్ హైస్కూల్ లో సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు హైస్కూల్ హెడ్ మాస్టర్ పుల్లేటికుర్తి బ్రహ్మం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, అతిథులుగా 10వ వార్డు ఇన్‌ఛార్జి చామన సూర్యచంద్రరావు మాస్టారు, 12వ వార్డు ఇన్‌ఛార్జి అద్దాల నరసింహరావు, ఎస్ఎంసి ఛైర్మన్ ఆరిమిల్లి రవి, ఏఎంసి డైరెక్టర్ కోడే సత్యశ్రీనివాస్ లు పాల్గన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలుగా ఎంపికైన టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులకు పతకం, సర్టిఫికెట్ తో పాటు నగదు పురస్కారాలు అందజేసారు. గుత్తికొండ సిరి చందన అనే విద్యార్థిని 568 మార్కులతో ప్రథమ స్థానం, తాటికొండ రాఘవేంద్ర నాగ సాయికుమార్ అనే విద్యార్థి 534 మార్కులతో ద్వితీయ స్థానం, ఆరుగొలను ప్రవల్లిక ప్రియా 525 మార్కులతో తృతీయ స్థానం సాధించి జగనన్న ఆణిముత్యాలుగా నిలిచారు. వీరికి రూ.3 వేలు, రూ.2 వేలు, వెయ్యి రూపాయలు చొప్పున నగదు పురస్కారాలు అందజేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కర్రి భాస్కరరావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. మన విద్యా రంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. నాడు–నేడు లో కోట్లాది రూపాయలు వెచ్చించి పాఠశాలలకు ఆధునిక వసతులు సమకూర్చారన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని తరగతి గదుల్లో డిజిటల్ విద్యా బోధనను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారన్నారు. ఈ విధానం వేలు, లక్షల రూపాయలు ఫీజులుగా వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కూడా లేదన్నారు. డిజిటల్ విద్యా బోధన తో భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో సీటు దొరకని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, విద్యా దీవెన, విద్యా వసతి దీవెన, ఫీజు రియంబర్స్‌మెంట్, ఇంగ్లీష్ మీడియం, మూడో తరగతి నుంచి సబ్జెక్టు టీచర్లు, జగనన్న గోరుముద్ద ఇలా అనేక విప్లవాత్మకమైన మార్పులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా రంగాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్త పుంతలు తొక్కిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రోత్సహించేందుకు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థులకు ఇది ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ప్రభుత్వ కృషికి ఉపాధ్యాయులు సహకారం తోడైతే మన విద్యారంగం మరింత రాణిస్తుందని మాజీ మునిసిపల్ వైస్ ఛైర్మన్ కర్రి భాస్కరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో చామన ప్రసాద్, పెనుగొండ ఆంజనేయులు, ఎం.మేరీ, టి.శ్యాంబాబు, కాకర్ల వాసు, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గన్నారు.

# కిక్కిస తొలగింపునకు కలెక్టర్ ఆదేశాలు



భీమవరం: జూన్ 19 ప్రభాతవార్త : బొండాడ డ్రైన్ లో కిక్కిస తొలగింపుకు యుద్ధప్రాతిపదికన శాశ్విత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులన ఆదేశించారు. సోమవారం అనాకోడేరు వద్ద బొండాడ డ్రైన్ ను జిల్లా కలెక్టర్ ప్రశాంతి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బొండాడ డ్రైన్ ప్రాంతంలోని సుమారు 350 ఏకరాల ఆయకట్టదారులు బొండాడ డ్రైన్ బ్యాక్ వాటర్ కారణంగా వరి సాగుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న విషయం ఇటీవల జిల్లా వ్యవసాయదారుల సలహా మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్వయంగా బోండాడ డ్రైన్ ను పరిశీలించారు. ఇటీవల గుర్రపుడెక్క తొలగింపుకు మందును పిచికారి చేయించిన కిక్కస గుర్రపు డెక్కతో పేన వేసుకుపోవడంతో చనిపోయిన గుర్రపు డెక్క తొలగింపుకు ప్రయోజనం లేకుండా ఉంది. అలాగే కిక్కిస బలంగా నాటుకు పోవడం కారణంగా నీటి ప్రవాహానికి అడ్డుతగులుతు బ్యాక్ వాటర్ పంట పొలాల్లోనికి రావడం జరుగుతుంది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఖరీఫ్ పంట ఉడుపులు ప్రారంభం నాటికంటే ముందుగానే సమస్యను శాశ్వితంగా పరిష్కరించాలని ఆదేశించారు. శాశ్వత పరిష్కారానికి అవసరమైన చర్యలకు వ్యవసాయ శాఖ స్థానిక రైతులతో సమావేశం నిర్వహించి పూర్తిస్థాయి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ప్రతిపాదన64ను సిద్ధం చేసి పంపితే అవసరమైన నిధులు కొరకు ఈ విషయమై ప్రభుత్వంతో మాట్లాడటం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నీటి వనరుల శాఖ డిఈ టి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, తహాసిల్దార్ రవికుమార్, తదితరులు ఉన్నారు.

# చేనేత ఐక్య కార్యాచరణ ధర్నా సబ్ కలెక్టర్ సూర్య తేజ కు వినతి పత్రం



నరసాపురం జూన్ 19 ప్రభాతవార్త :చేనేత కార్మిక సమస్యలు పరిష్కరించాలని చేనేత ఐక్య కమిటీ రాష్ట్ర పిలుపు భాగంగా నరసాపురం స్థానికహా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం సబ్ కలెక్టర్ సూర్య తేజ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు పట్టణకార్యదర్శిహా ముచ్చర్ల త్రిమూర్తులు,హా వీవర్స్ యూనిటెడ్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ కనకం వరప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జాతీయ ఉద్యమంలోచారిత్రకపాత్ర నిర్వహించిన మానవహాహా సమాజానికి నాగరికతను అందించిన చేనేత వృత్తి నేడుహా కష్టాల కడలిలో చిక్కుకొని విలవిల్లాడుతోందిఅని ఉద్యమం ద్వారా సాధించుకున్న చేనేతకు 11 రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని సక్రమంగాహా అమలు జరపకుండాహా ఉల్లంఘించినవారిపైనహా చర్యలుతీసుకోకుండా చేనేత కార్మికులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని నేతన్న నేస్తం పథకాన్ని ప్రతి చేనేత కార్మికుడికి (పెద్ద చేనేత కార్మికులకి, ఉపవృత్తుల కార్మికులకి) వర్తింప చెయ్యాలని చేనేతపైన జి.ఎస్.టి.ని పూర్తిగా రద్దు చెయ్యాలిఅని కేంద్ర ప్రభుత్వం 2023–24 వార్షిక బడ్జెట్ రు. 45,03,097 (నలభై ఐదు లక్షల 3 వేల 97) కోట్ల బడ్జెట్ లో చేనేతకు రు. 200 కోట్లు మాత్రమే కేటాయించారు. 25 వేల కోట్లు కేటాయించాలిఅనిఅన్నారుఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బూడిద జోగేశ్వరరావు, వాసా రామలింగం, గుడిమెట్ల సుబ్బారావు,వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీరక ప్రసాద్,ఒగ్గు సత్యనారయణ,దేశెట్టి సత్యనారాయణ, రొబ్బి భాస్కరరావు, రాపాత్తిసత్యనారాయణ, దైవపు మురుగులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపేట అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన తపన ఫౌండేషన్

ప్రభాతవార్త–ఏలూరు : కుక్కునూరు మండలం గణపవరం పంచాయతీ ఇబ్రహీంపేటలో ఈ నెల 17న అగ్ని ప్రమాదం జరిగి నాలుగిల్లు దగ్ధం గాక బాధిత కుటుంబాలకు తపన ఫౌండేషన్ అండగా నిలిచింది. అగ్ని ప్రమాద ఘటన తెలిసిన వెంటనే స్పందించిన తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి తపన ఫౌండేషన్ వాలంటీర్ల ద్వారా సోమవారం సాయంత్రం బాధిత కుటుంబాలకు 30 వేల రూపాయలు విలువైన గ్యాస్ పొయ్యతో పాటు నిత్యవసర వస్తువులు, సిమెంట్ ఇంటి



రేకులతో పాటు ఆర్థిక సహాయాన్ని కుక్కునూరు మండలం బిజెపి అధ్యక్షుడు తూము వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్కమ్ బాలకృష్ణ, కుంజే నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పఠన దినోత్సవం



తణుకు, అత్తిలి –ప్రభాత వార్త: తణుకుమండల, వెంకటరాయపురం ప్రాథమిక పాఠశాల లో జాతీయ పఠన దినోత్సవం నిర్వహించారు. అధ్యాపకుడు, ప్రముఖ అక్షరాస్యతా ఉద్యమకారుడు పి ఎన్ పనికర్ వర్ధంతి ని జూన్ 19 న జాతీయ పఠనాదినోత్సవం ప్రతి యేటా నిర్వహిస్తారని ప్రధానోపీధ్యాయుడు పెదపాటి గోపాలకృష్ణ ప్రసాద్ తెలిపారు. చదవడం అనేది మనం విశ్రాంతి తీసుకోవడమే కాకుండా. కమ్యూనికేషన్ నైపుణ్యాలు నేర్చుకోవడం లోను, దృష్టిని మెరుగుపరుచు కోవడానికి ఉపయోగ పడుతుందని ఆయన విద్యార్థులకు వివరించారు. కేరళలో గ్రంథాలయ ఉద్యమ పితామహుడిగా పిఎన్ పనికర్‌ను తరచుగా పిలుస్తుంటారు. అతని వారసత్వాన్ని స్మరించుకునే మార్గంగా, అతని వర్ధంతి సందర్భంగా జాతీయ పఠన దినోత్సవాన్ని జరుపుకుంటారు. కేరళలోని విద్యా మంత్రిత్వ శాఖ జూన్ 19 నుండి 25 వరకు వాయన వరం అని పిలువబడే పఠన వారాన్ని కూడా పాటిస్తుంది. పిఎన్ పనికర్ ఉపాధ్యాయుడు,సనాదన ధర్మ గ్రంథాలయ స్థాపకుడు. 1945లో, అతను ట్రావెన్‌కోర్ లైబ్రరీ అసోసియేషన్‌ను ప్రారంభించాడు. 1956లో కేరళ ఏర్పడిన తర్వాత, దాదాపు 6,000 లైబ్రరీలను చేర్చడానికి పనికర్ నెట్‌వర్క్‌ను విస్తరించారు. 1977లో కేరళ ప్రభుత్వం కెజిఎస్ సంస్థను స్వాధీనం చేసుకునే వరకు పనికర్ కెజిఎస్ కార్యదర్శిగా పనిచేశారు. అతని నాయకత్వంలో 1975లో యునెస్కో క్రుప్సకాయ అవార్డును అందుకుంది. పుస్తకాలలో లభించే జ్ఞాన సంపదను అన్వేషించడానికి, వ్యక్తులను, సంఘాలను అత్యుత్తమం గా రూపొందించడానికి ఉపయోగపడతాయని ఉపాధ్యాయిని అమ్మాజీ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్దులకు పఠనా పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రధానం చేసారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దు : ఎస్పీ ప్రశాంతి సూచన

ప్రభాతవార్త–ఏలూరు : ఆన్లైన్లో బహుమతులు వచ్చాయని చెప్పి మభ్యపెట్టి మోసగించే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి సూచించారు. సోమవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఎస్పీ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు మీకు ఆన్లైన్లో బహుమతులు వచ్చాయని చెప్పి పంపించే మెసేజ్ లు గాని, లింకులకుగాని స్పందిస్తే మీ యొక్క బ్యాంక్ ఎకౌంట్ ఖాళీ అవుతుందని చెప్పారు. అమెజాన్, ఫ్లిప్కార్ట్ మొదలగు సంస్థలలో బహుమతులు వచ్చాయని వచ్చే మెసేజ్లు పట్ల, మరియు మీరు బుక్ చేయనటువంటి విషయాలపై క్యాన్సిల్ చేయాలంటే మీకు ఓటిపి వస్తుందని చెప్పి ఆ ఓటీపీ నెంబర్ అడిగి మోసగించే సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఓటీపీ నెంబర్ చెప్పిన యెడల మీ బ్యాంకు అకౌంట్లో ఉన్న డబ్బులు అన్ని సైబర్ నేరగాళ్లు తస్కరిస్తారని సూచించారు. ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి జిల్లా ఎస్పీకి పిర్యాదులను ఎక్కువగా వరకట్నం వేదింపులు, సరిహద్దుల విషయములో గొడవలు, సివిల్ వివాదలపై పిర్యాదులు ఇవ్వగా వాటిని చట్టపరంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏలూరు మండలం దుగ్గిరాల గ్రామం నుండి ఒక మహిళ ఎస్పీకి స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తూ తనకు గతంలో ఒక వ్యక్తితో వివాహం జరిగినట్లు సదరు వ్యక్తి వేరే ఒక అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని తనతో పాటు తన పిల్లలను వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఏలూరు మండలం నుండి ఒక మహిళ ఎస్పీకి స్పందన కార్యక్రమంలో కలిసి తన కుమార్తెను మాయమాటలు చెప్పి ఇంట్లో నుండి బలవంతంగా తీసుకెళ్లి పోయిన విషయంపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఇంత వరకు తన కుమార్తె సమాచారం తెలియలేదని అందువల్ల తన కుమార్తెను తన వద్దకు చేర్చాలని కోరింది. ఏలూరు నుండి ఒక వ్యక్తి ఎస్పీకి స్పందన కార్యక్రమంలో కలిసి ఫైనాన్స్ కంపెనీలో



భాగస్వామ్యం ఇస్తానని చెప్పి తన వద్ద నుండి డబ్బులు తీసుకుని ఇవ్వకుండా కాలయాపన చేస్తూ డబ్బులు సొమ్మును తిరిగి ఇవ్వాలని అడిగినందుకు తన ఇంటి పైకి వచ్చి దౌర్జన్యం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. స్పందన కార్యక్రమానికి వచ్చిన సుమారు 40 ఫిర్యాదులన్నింటిపై సత్వరమే చట్ట ప్రకారం విచారణ జరిపి, ఫిర్యాదుదారుల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఎస్పి మేరీ ప్రశాంతి ఆదేశించారు.

# 25న నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల సమావేశం

భీమవరం జూన్ 19 ప్రభాతవార్త : భీమవరం ప్రాంతీయ నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంస్కృతిక సంక్షేమ సంఘ సమావేశం ఈనెల 25వ తేదీ ఆదివారం భీమవరంలో జరుగుతుందని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం సత్యనారాయణ, సిహెచ్ బంగారురావు, కోశాధికారి పి వి వి సత్యనారాయణలు తెలిపారు. సోమవారం భీమవరంలో మీడియాకు వివరాలు అందించారు. భీమవరం నియోజకవర్గం పరిధిలోని భీమవరం, వీరవాసరం, ఉండి నియోజకవర్గంలోని ఉండి, ఆకివీడు, పాలకోడేరు, కాళ్ళ మండలాలకు చెందిన నాయి బ్రాహ్మణ ఉద్యోగులందరూ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా భీమవరం ప్రాంతీయ నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంస్కృత సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయుటం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ



సాయి సంగీత కీర్తనల ఆధ్యాత్మిక సంగీత విద్వాన్ పిప్పల ప్రసాద్ గారికి సన్మానం కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు కూడా పాల్గొంటున్నట్లు చెప్పారు .


# జడ్పీ హైస్కూల్లో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం

మొగల్తూరు జూన్ 19 ప్రభాతవార్త : మండలంలోని స్థానిక పెనుమత్స రంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ప్రధాన ఉపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్ అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారుపదవ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం లభించిన పిప్పళ్ళ జీవన నాగశ్రీ, ద్వితీయ స్థానం లభించిన వేంద్ర కుమార్ ,తృతీయ స్థానం లభించిన పాలు యామిని లకు 3,000 2,000,1000, నగదు ప్రశాంత ప్రత్రాలు మమేథల్స్ జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ చేతులు మీ దుగా అందించారు ఈ



కార్యక్రమంలో మండల పరిషత్ వైయస్ ఎంపీ పి కైలా సుబ్బారావు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ పాలిటెక్నిక్ లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



పెనుమంట్ర, జూన్-20, ప్రభాతవార్త: గుంటూరు లోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వ్యవసాయ పాలిటెక్నిక్ లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఎ.డి.ఆర్. మరియు ప్రిన్సిపాల్ డా. యం. భరతలక్ష్మి తెలిపారు. ఈ సందర్భాంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన విధ్యార్ధులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ వ్యవసాయ పాలిటెక్నిక్ లు మరియు విశ్వవిద్యాలయ గుర్తింపు పొందిన ప్రైవేటు పాలిటెక్నిక్ లలో సీట్లు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియకు సంబందించిన అన్ని వివరాలు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి వెబ్ సైట్ లో ఇవ్వటం జరిగింద న్నారు. ఇతర వివరాల కొరకు విశ్వవిద్యాలయం వారి వెబ్ సైట్ లేదా కార్యాలయ పని వేళలలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లేదా వ్యవసాయ పాలిటెక్నిక్ లలో సంప్రదించవలసినదిగా ఆమె తెలిపారు.

# అఖిలభారత యువజన సమైక్య విద్యవైద్యానిక శిక్షణా తరగతులు

లింగపాలెం చింతలపూడి ప్రభాకర్ జూన్ 20.... కలుగుతుంది అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులు ఈనెల 27 నుంచి 30 తేదీ వరకు గుంటూరు నగరంలో జరుగుతున్నాయని ఈ శిక్షణా తరగతుల్లో ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులు ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ సచివాలయాల్లో ఖాళీ పోస్టుల భర్తీ గ్రూప్ 1 గ్రూప్ 2 నియమకాలకు సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని లేనిపక్షంలో నిరుద్యోగులకు నెలకు పదివేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఈ అన్ని అంశాలపై శిక్షణా తరగతులు నాలుగు రోజులు నిరూపిస్తున్నారని యువతను సైద్ధాంతికంగా తయారుచేసి పోరాటాల రూపకల్పనకు ఈ శిక్షణా తరగతులు దోహదపడతాయని వీటిని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనర్ చాకిరి సురేష్ జిల్లా కో కన్వీనర్ తుర్లపాటి రాజు పిలుపునిచ్చారు ఈ శిక్షణా తరగతులకు జిల్లా నుంచి



20 మంది హాజరవుతున్నారని ఏలూరు జిల్లా నిరుద్యోగుల సమస్యలపై శిక్షణా తరగతులు అనంతరం రాష్ట్ర సమితి సమావేశంలో సమీక్షించి ఉద్యమ స్వరూపాన్ని రూపొందిస్తామని తెలిపారు ఈ రాష్ట్ర శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ ఆవిష్కరణలో జిల్లా కన్వినింగ్ కమిటీ మెంబర్ వద్దే రామారావు బొల్లవరపు విజయ శేఖర్ బలువురు శేఖర్ ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు తొర్లపాటి బాబు పాల్గొన్నారు

# దోషులను కఠినంగా శిక్షించాలి

కామవరపుకోట, జూన్ 19, ప్రభాతవార్త : రేపల్లె నియోజకవర్గం ఉప్పాల వారి పాలెం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి అమర్నాథ్ గౌడ్ పై పెట్రోల్ పోసి అతి కిరాతకంగా హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలంటూ సోమవారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కామవరపుకోట చౌతన సెంటర్ వద్ద రోడ్డుపై బైటాయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ సోదరిని వేధింపులకు గురి చేస్తున్న సంఘటనను గ్రామ పెద్దలు,వారి కుటుంబ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లారన్ననెపంతో అమర్నాథ్ గౌడ్ ను దారికి అడ్డగించి కాళ్ళు, చేతులు కట్టి పెట్రోల్ పోసి అతి దారుణంగా హత్య చేసిన వెంటేశ్వరరెడ్డిని



అతని అనచరులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. వైసిపి పాలనలో శాంతిభద్రతలు లోపించాయాన్నారు. ఇంత జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గాని గౌడ సామాజిక వర్గానికి చెందిన మంత్రి జోగి రమేష్ గాని స్పందించకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండలములోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యా కానుక కిట్లు అందజేత

కామవరపుకోట, జూన్ 19, ప్రభాతవార్త : కామవరపుకోట మండలం తడికలపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను జడ్పిటిసి కడిమి రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సద్వినియోగం చేసుకోవాలన్నారు.గత ఏడాది పదవతరగతి పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన పార్థసారథి, స్టీఫిన్ జై, చైతన్య లక్ష్మి లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో



చింతలపూడి మార్కెట్ కమిటీ మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్, కొత్తపల్లి రజిని శ్రీనివాస్, ఎంపీటీసీ గంగుల కడియాలు,కొవ్వర్తి లక్ష్మి,పేరెంట్స్ కమిటీ చైర్మన్, నాగరాజు,ప్రధానోపాధ్యాయులు ఏ సర్వేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వాటర్ కూలర్ బహూకరణ

గణపవరం జూన్ 19 ప్రభాతవార్త: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పుచ్చకాయల రాజేశ్వరమ్మ శేషమ్మ ట్రస్ట్ తరుపున చైర్మన్ పుచ్చకాయల బ్రహ్మాజీ రావు సుమారు 40 వేల రూపాయల విలువ గల బ్లూ స్టార్ 80 లీటర్ల కెపాసిటీ గల వాటర్ కూలర్ ను ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బ్రహ్మాజీరావు బహూకరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. సోమవారం కళాశాలకు అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీరావుని కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్



పి మధురాజు, డాక్టర్ జి వెంకటరమణ, డాక్టర్ టి అక్కిరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి వి వి చిన సత్యనారాయణ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

కామవరపుకోట, జూన్ 19, ప్రభాతవార్త. : కామవరపుకోట శివారు జోగడిగూడెం మండల ప్రాథమిక పాఠశాల నందు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థిని, విద్యార్థులకు కామవరపు కోట మానవతా సంస్థ అధ్యక్షులు పొన్ను బోయిన సురేష్ ఆధ్వర్యంలో సోమవారం నోట్ బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మళ్ల రాజు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతైనా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల మానవతా కన్వీనర్ త్రిపుర రమేష్, మానవతా సంస్థ సభ్యులు వంగల శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేయింగ్ స్కేల్స్ ను అంగన్వాడీ కేంద్రాలకు అందజేత

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు బరువు తూచుట కొరకు వేయింగ్ స్కేల్స్ ను అంగన్వాడీ కేంద్రాలకు అందించడం నిమిత్తం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సియస్ఆర్ నిధుల కింద రూ.5 లక్షలు మంజూరు చేశారని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి తెలియచేశారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో సియస్ఆర్ నిధులు రూ.5 లక్షలతో కొనుగోలు చేసిన వేయింగ్ స్కేల్స్ లో ఏలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల 5 అంగన్వాడీ కేంద్రాలకు ఇన్ ప్యాట్ వేయింగ్ స్కేల్స్ మరియు హైట్ స్కేల్స్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అంగన్వాడీ కేంద్రాలకు అందజేయడం జరిగిందని తెలిపారు. వీటి ద్వారా ఎప్పటికప్పుడు చిన్నారుల యొక్క ఎత్తు మరియు బరువు తెలుసుకోవడం వల్ల




వారి యొక్క పెరుగుదలను పర్యవేక్షించవచ్చని తెలిపారు. జిల్లాలోని 10 ఐసిడిఎస్ ప్రాజెక్టు లకు మొత్తం 190 ఇన్ ప్యాట్ వేయింగ్ స్కేల్స్ మరియు 250 హైట్ స్కేల్స్ ను అందచేయడం జరుగుతుందని తెలిపారు.

## ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు గా స్కూల్ అసిస్టెంట్ కృష్ణంరాజు

మొగల్తూరు జూన్ 19ప్రభాతవార్త : మండలంలోని ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గాది వెంకట సూర్యనారాయణ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పెనుమంట్ర మండ ల ఎంఈఓ 2 గా బదిలీ అయ్యారు. ప్రస్తుత ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులుగా స్కూల్ అసిస్టెంట్ కె ఎస్ జి కృష్ణంరాజు ఛార్జ్ తీసుకున్నారు. త్వరలో విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో ప్రధానోపాధ్యాయులు నియమించే వరకు ఇన్చార్జి హెచ్ఎం గా తాను కొనసాగుతున్నట్లు కృష్ణంరాజు వార్త ప్రతినిధికి తెలిపారు.

## ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు గా స్కూల్ అసిస్టెంట్ కృష్ణంరాజు

మొగల్తూరు జూన్ 19ప్రభాతవార్త : మండలంలోని ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గాది వెంకట సూర్యనారాయణ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పెనుమంట్ర మండ ల ఎంఈఓ 2 గా బదిలీ అయ్యారు. ప్రస్తుత ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులుగా స్కూల్ అసిస్టెంట్ కె ఎస్ జి కృష్ణంరాజు ఛార్జ్ తీసుకున్నారు. త్వరలో విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో ప్రధానోపాధ్యాయులు నియమించే వరకు ఇన్చార్జి హెచ్ఎం గా తాను కొనసాగుతున్నట్లు కృష్ణంరాజు "ఆంధ్ర పత్రిక ప్రతినిధి"కి తెలిపారు.

# ప్రజలు ఫ్యామిలీ ఫిజీషియన్ ఉపయోగించుకోవాలి డాక్టర్ ప్రియాంక

గణపవరం జూన్ 19 ప్రభాతవార్త: గణపవరం మండలం సి.హెచ్.అగ్రహారం గ్రామంలో వై యస్ ఆర్ ఫ్యామిలీ ఫిజిషియన్ కానెస్పెట్, 104 కార్య క్రమం సోమవారం పిప్పర పి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ కె.ప్రియాంక నిర్వహించారు. ఈ క్లినిక్ ద్వారా 6గురు గర్భిణీ స్త్రీలను, 4కిశోర్ బాలికలు,వృద్ధుల ను, సుగర్,బి.పి వ్యాధి గ్రస్తులను అంగన్ కేంద్రంలో పిల్లలను, బెడ్ రిడెన్ వ్యాధి గ్రస్తులను ,సాధారణ వ్యాధి గ్రస్తులను పరీక్షించి మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.ప్రియాంకా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫ్యామిలి ఫీజిషియన్ కాన్సెప్ట్ విలేజ్ నందు జరిగే కార్య క్రమంలో మీకు అతి దగ్గరలో వున్న వైద్యులు, మీ గ్రామములో ఉండే ఎం ఎల్ హెచ్ పి, ఏ ఎన్ ఎం లు ద్వారా విలేజ్ హెల్త్ సెంటర్ ద్వారా వైద్య సేవలు పొంది ఆరోగ్య వంతమైన జీవితం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య



సహాయకుడు నామాల రాజు, పీహెచ్ఎన్ వి అన్న కుమారి, డేటా ఆఫ్ రేటర్ జి. వసంత, మాధురి ప్రకాష్, యూపీ పాఠశాల హెచ్ఎం రవికుమార్, అంగన్వాడి టీచర్ దేవి, ఏ ఎన్ ఎం ఏసమ్మ, ఆశ కార్య కర్త పి.దుర్గ,బి.లక్ష్మీ భవాని తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ శాఖ తరపున అభినందనలు

కామవరపుకోట, జూన్ 19, ప్రభాతవార్త : కామవరపుకోట మండల విద్యాశాఖ అధికారి -1 గా నియమితులైన డి. సుబ్బారావును, మండల విద్యాశాఖ అధికారి-2 గా నియమితులైన సిహెచ్ ప్రశాంత్ కుమారులను సోమవారం కామవరపుకోట మండల యుటిఎఫ్ శాఖ అధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు నల్లమోతుల సత్యనారాయణ, భూషణ రాజులు మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలియజేశారు.



# నిడదవోలులో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన శ్రేణులు

నిడదవోలు జూన్ 19 (ప్రభాతవార్త) : కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను నిడదవోలులో పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు కారింకి వెంకటేశ్వర రావు అధ్యక్షతన నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జ్ పెద్దిరెడ్డి సుబ్బారావు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వా హాస్పిటల్ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు యువకులు భారీ ఎత్తున రక్తదానం చేశారు. అనంతరం రోడ్లమీద ఉన్నటువంటి నిరుపేదలకు భోజనాలు ప్యాకెట్లను అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ దేశానికి రక్షణ ప్రజలకు భద్రత ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అంతేకాకుండా దేశంలోని



యువత ప్రజలు రాహుల్ గాంధీ పాలన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు అగర్వాల్ హీరాలాల్, మండల అధ్యక్షులు స్థానాపతి ఉషారాణి, షేక్ ఖాసిం, జీవి సత్యనారాయణ, మహమ్మద్ అన్వర్ ఖాన్, పుచ్చకాయల వరప్రసాద్, చిన్నం విజయేంద్ర, భావన రమేష్, ప్రగల్లపాటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్

నిడదవోలు జూన్ 19 (ప్రభాతవార్త) నిడదవోలు పట్టణంలో 8.69 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. 21వ వార్డులో హెడ్ వాటర్ వర్క్స్ ప్రాంగణంలో పబ్లిక్ హెల్త్ వెహికల్స్ షెడ్ నిర్మాణానికి 6.19 లక్షలు పురపాలక సంఘ కార్యాలయం నందు బోర్వెల్ నిర్మాణానికి 2.50 లక్షలు మున్సిపల్ సాధారణ నిధులు 15 ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కేవీ పద్మావతి వైస్ చైర్మన్ ఎలగాడ బాలరాజు కౌన్సిలర్లు కామిశెట్టి సత్యనారాయణ గోపిరెడ్డి శ్రీనివాస్ ఆరుగొలు వెంకటేశ్వరరావు తోలేటి కోట



సత్యనారాయణ దాకే అనిల్ కృపానందం కొత్తూరు శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు ఏ మాధవి డిప్యూటీ ఇంజనీర్ ఎస్. సుప్రియ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎన్ హెచ్ కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి కొట్టు పరామర్శ



తాడేపల్లిగూడెం,జూన్19,ప్రభాతవార్త : స్థానిక కృష్ణుడు చెరువు ప్రాంతంలో నివసిస్తున్న పంచాయతీరాజ్ డిఇ వేణుగోపాల్ తండ్రి సత్యనారాయణ మూర్తి ఇటీవల కన్ను మూసారు. అలాగే స్థానిక జువ్వలపాలెం ప్రాంతానికి చెందిన పాలూరి సాయికుమార్ ఇటీవల మృతి చెందారు. ఈ కుటుంబాలను స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ సోమవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డిఇ వేణుగోపాల్ కు, పాలూరి దొరబాబు కు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముప్పిడి సంపత్కుమార్ తదితరులు పాల్గన్నారు.

# ఆకుతీగపాడులో గడప గడపకు



తాడేపల్లిగూడెం,జూన్19,ప్రభాతవార్త : జగనన్న సంక్షేమ పథకాలు కొనసాగేందుకు, తాడేపల్లిగూడెం అభివృద్ధి సాధించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ కోరారు. పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో ఆదివారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికీ అందిన పథకాల లబ్ధి చూస్తుంటే లక్షల రపాయల్లోనే ఉందన్నారు. చరిత్రలో నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ సినిమాల్లో హీరో గాని రాజకీయాల్లో జీరో అన్నారు. 2004 లో తాను ఎమ్మెల్యే అయ్యేనాటికి తాడేపల్లిగూడెంలో రౌడీ మూకలు కత్తులతో స్వైర విహారం చేసేవని అలాంటి పరిస్థితి నుంచి శాంతిభద్రతలు నెలకొల్పి ప్రజలు ప్రశాంతమైన జీవనం సాగించేలా పరిస్థితి నెలకొల్పానన్నారు. మహిళలు, యువతులు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితులు కల్పించానన్నారు. తనతోపాటు తెలుగుదేశం, జనసేన తరపున పోటీ పడే అభ్యర్ధుల గత చరిత్ర, వారి గుణగణాలను చూడాలని మంత్రి కొట్టు కోరారు. జూదాల రాయుళ్ల మనకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు. జగనన్నసంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, తాడేపల్లిగూడెం అభివృద్ధి సాధించాలన్నా, శాంతిభద్రతలు పరిరక్షించబడాలన్నా అక్కడ జగన్‌ను ఇక్కడ తనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు ఎంపిపి దాసరి హైమావతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, దర్శిపర్రు సొసైటీ ఛైర్మన్ గుండుమోగుల సాంబయ్య, ఆకుతీగపాడు సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి కొణతం వెంకటరావు, పెంటపాడు ఎమ్పీటీసీ రెడ్డి సూరిబాబు, అలంపురం సొసైటీ ఛైర్మన్ కొలనువాడ సత్యనారాయణ రాజు (దత్తుడు), వైకాపా నాయకులు మైలవరపు పెదబాబు, పసల చంటి తదితరులు పాల్గన్నారు


## జగనన్న ఆణిముత్యాలు మొదటి బహుమతి పొందిన రుబెన్



ఆగిరిపల్లి జూన్ 19 ప్రభాతవార్త: ఆగిరిపల్లి ఉన్నత పాఠశాలలో547మార్కులుసాధించి జగనన్న ఆణిముత్యాలు లోస్కూల్ మొదటి బహుమతి పొందిన ముల్లంగి రూబెన్ కు సర్టిఫికెట్ గోల్డ్ మెడల్ 3000 రూపాయలు క్యాష్ ప్రైజ్ సోమవారం ఇవ్వడం జరిగింది. 523 మార్కులు సాధించిన పలగాని మణికంఠకు రెండో బహుమతి సర్టిఫికెట్ సిల్వర్ మెడలు 2000 రూపాయలు. 518 మార్కులు సాధించిన ముల్లంగి సుప్రీమ్ అజయ్ కుమార్ మూడో బహుమతి సర్టిఫికెట్ బ్రాంజ్ మెడల్ వెయ్యి రూపాయలు నగదు బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు .

## ములగలంపాడు లో పేకాట రాయుడు పై మెరుపు దాడులు

లింగపాలెం జూన్ 19.... లింగపాలెం మండలం ధర్మాజీగూడెం ఎస్సై చెన్నారావు సోమవారం ములగాలంపాడు గ్రామం లో పేకాట ఆడుచున్న వ్యక్తిలపై దాడులు చేసి 7 వ్యక్తులను 5500 నగదు 52 పేక ముక్కలను స్వాదిన చేసుకున్నామని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెన్నారావు తెలిపారు



# పోడుసాగుదారులకు పోడు పట్టాలివ్వాలి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్రంలో పోడు భూములు సాగు చేస్తున్న ఆదివాసీ, గిరిజనేతర పేదలకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వడంలో పాలకులు విఫలమవుతున్నారని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య తీవ్రంగా విమర్శించారు. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జంగారెడ్డిగూడెం డివిజన్ కమిటి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ఆదివాసీలకు, గిరిజనులకు, గిరిజనేతర పేదలు సాగు చేస్తున్న పోడు భూములకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇవ్వాలని కోరుతూ వేలాది మంది సాగుదారులతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి డివిజన్ కమిటి కార్యదర్శి ఎస్.కె.గౌస్ అధ్యక్షత వహించారు. తొలుత స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఆదివాసీలు గిరిజన సాంప్రదాయ డోలు, కొయ్యలతో నృత్యాలు చేశారు. అరుణోదయ కళాకారులు డప్పు వాయిద్యాలతో నృత్య ప్రదర్శన చేశారు. ధర్నానుద్దేశించి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రసంగిస్తూ ఆనాటి నుంచి నేటి వరకు ఆదివాసీలు, గిరిజనులు అన్యాయానికి గురవుతున్నారని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం పాలకవర్గాలు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నామని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ అవి ఆదివాసీలకు చేరడం లేదని, మధ్య దళారులు, దోపిడీదారులు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. 2006 అటవీ హక్కు చట్టం, పోడు సాగుదారులకు అటవీ హక్కుల చట్టాన్ని గుర్తింపు చట్టం అమలుకు పాలకవర్గాలు నిర్లక్ష్య వైఖరితో ఉన్నాయని విమర్శించారు. రాష్ట్ర నాయకులు కెచ్చెల గంగారెడ్డి మాట్లాడారు. అనంతరం ఆర్డీవో ఝూన్సీరాణికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జి.ముత్యాలరావు, లక్ష్మయ్య, డివిజన్ నాయకులు వీరాస్వామి, చంద్రరావు, మల్లేష్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు ....

ఉండి .జూన్19. ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ,ఏఐసిసి మాజీ అధ్యక్షులు , రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా ఉండి పెదవంతెన సెంటర్లో కాంగ్రెస్ స్థూపం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంట్ మాజీ సభ్యులు కనుమూరి బాపురాజు మాట్లాడుతూ దేశం కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన కుటుంబం ఈ దేశంలో ఏదైనా ఉందంటే అది గాంధీ కుటుంబం అని అన్నారు .సిద్ధాంతపరమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు .ప్రజాస్వామ్య విలువలు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీని తెలిపారు .రాహుల్ గాంధీని ప్రధానమంత్రి పదవిని చేపట్టమని స్వయంగా అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అభ్యర్థించిన తిరస్కరించిన మహోన్నత వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు .రాహుల్ గాంధీ పదవులు కోసం చూసే వ్యక్తి కాదని దేశం కోసం, ప్రజల కోసం ,పని చేసే వ్యక్తిఅని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎవరైనా రాజకీయ విమర్శలు ఎక్కువగా చేయొద్దని హితవు పలికారు .కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేస్తుందో అని మాత్రమే చెప్పండి అని పిలుపునిచ్చారు .ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో ఘన చరిత్ర గల పార్టీ అని కొనియాడారు .భారత్ జోడోయాత్రతో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చిందని గుర్తు చేశారు .రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు .కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు చింత ఆదిశేషు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విలువలతో కూడిన పార్టీ అని తెలిపారు .కష్టపడే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో విలువ ఉంటుందన్నారు. ఈ దేశానికి ,ఈ రాష్ట్రానికి, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎంతైనా అవసరం ఉందన్నారు .ప్రజాసేవ శ్రేయస్సుకోసం పనిచేసే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు .అనంతరం ఇందిరాగాంధీ ,రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.రాహుల్ గాంధీ పుట్టిన రోజుకేక్ ని కట్ చేసి అందరికీ అందించారు .రాహుల్ గాంధీ



పుట్టిన రోజును పురస్కరించుకొనిఅందరికీ పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోంబాబు, మాజీ అధ్యక్షులు అంకెంసీతారాం ,ఆకివీడు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కనుమూరి వెంకటరామరాజు ,ఉండి మండల పార్టీ అధ్యక్షులు వారాద కొండలరావు ,బుర్ర పార్థు ,ఉండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడబాల అడబాల శ్రీనివాస్ ,కాల మండలం నుండి సోడదాసి గంగయ్య ,పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# చెత్తను తొలగించిన పంచాయతీ



ఆగిరిపల్లి జూన్ 19 ప్రభాతవార్త : నూజివీడు విజయవాడ ప్రధాన రహదారిపై శ్రీ శోభనాల లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంకువెళ్లే దారిలో చింత చెట్టు వద్ద రోడ్డుపై మురుగు నీరు చెత్త అనే శీర్షికపై స్పందించిన అధికారులు ఈవో ప్రసాద్ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది సోమవారం చెత్తను తొలగించి కాలువను పునరుద్ధరించి రోడ్డుపైకి నీళ్లు రాకుండా చేయడం జరిగింది. ఈవో ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో పంచాయతీ పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చేపడుతోందని తెలిపారు. విద్యుత్ శాఖ వారు కొమ్మల తొలగించే కార్యక్రమంలో భాగంగా కొమ్ములు అక్కడ వేయటం వల్ల అసౌకర్యం ఏర్పడిందని ఈరోజు వాటిని తొలగించడం జరిగిందని తెలిపారు.

# రానున్న ఎన్నికల్లో మళ్ళీ వైకాపాదే విజయం ఎమ్మెల్యే బాలరాజు

జీలుగుమిల్లి, జూన్-20, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో మళ్లీ వైకాపానే అధికారంలోకి వస్తుందని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మండలంలోని కామయ్యపాలెంలో ఆ పార్టీ నేత సందా ప్రసాద్ తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని పొందుతున్నారని అన్నారు. అధికారంలో ఉండగా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఒక మంచి పని కూడా చేయలేదని విమర్శించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఒక నాయకుడిగా మాట్లాడడం లేదని అన్నారు. అదేవిధంగా గ్రామంలో పలువురు మహిళలు వీధి రోడ్ల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే బాలరాజులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోర్సపోచమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, జడ్పిటిసి మల్ల వసంతరావు, సోమగాని, మండల సచివాలయాల కన్వీనర్ వనమా రామకృష్ణ, వైకాపా నాయకులు గూడవల్లి శ్రీనివాసరావు, బోధా శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల రాంపండు, తాటిఆకుల గూడెం ఎంపీటీసీ సున్నం సురేష్, కక్కిరాల రాము, ప్రేమ్ కుమార్, మండల తాసిల్దార్ జి



సుందర్ సింగ్, ఎంపీడీవో కే ఆర్ ఎస్ కృష్ణ ప్రసాద్, వైఎస్ఆర్ క్రాంతి పథం ఏపీవో ఏ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బాబా వారి గ్రామోత్సవాలు



ఆగిరిపల్లి జూన్ 19 ప్రభాతవార్త :ఆగిరిపల్లి సింగన్నగూడెం బస్టాప్ వద్ద గల శ్రీ సర్వకార్య సిద్ధి షిరిడి సాయిబాబా వారి ఆలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా గత మూడు రోజులుగా మండలంలోని గ్రామాలలో సాయిబాబా వారి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. సోమవారం ఆగిరిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈనెల 28 నుంచి బాబా వారి ఆలయం వద్ద సాయి నామ సప్తాహం జరిగిందని, మూడో తేదీ గురుపూర్ణిమ ఉత్సవం, ఐదో తేదీన 16 వార్షికోత్సవం అన్న ప్రసాద వితరణ జరుగునని శ్రీ సర్వ కార్యసిద్ధి షిర్డి సాయిబాబా ట్రస్ట్ వారు తెలిపారు. ఈ గ్రామోత్సవంలో ఆలయ ప్రధాన అర్చకులుడి. నరసింహామూర్తి, ఆలయ కమిటీ సభ్యులు రాజేష్, సేవకులు సాంబశివరావు, సాంబయ్య పలువురు భక్తులు పాల్గొన్నారు.


# మునిసిపల్ స్కూల్లో ఆణిముత్యాలు





నరసాపురం ప్రభాతవార్త : లెనిన్ హై స్కూల్, టైలర్ పేట హై స్కూల్ కొత్తపల్లి సుబ్బారాయుడు హై స్కూల్ నందు జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. టెన్త్ మరియు ఇంటర్ పరీక్షల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు రివార్డులను జగనన్న ఆణిముత్యాలు పదకం ద్వారా అందిస్తుంది .ప్రభుత్వం స్కూల్లో చదివే విద్యార్థులకు ప్రోత్సహించడానికి ప్రభుత్వం పాఠశాలలో టెన్త్ క్లాసులో టాప్ 3 విద్యార్థులకు నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు .వైస్ చైర్ పర్సన్ కామన నాగిని బుజ్జి వైస్ చైర్ పర్సన్ కొత్తపల్లి భుజంగరాయులు(నాని) 12. వార్డు కౌన్సిలర్ సఖినేటిపల్లి ఉమా మహేశ్వరరావు విద్యకమిటి మెంబర్లు కావలి నాని చేతుల మీదుగా విద్యార్థులకు మొదటి బహుమతి 3000. రెండవ బహుమతి.2000 మూడోవ బహుమతి.1000 రూపాయలు మెడల్ మరియు సర్టిఫికెట్లతో విద్యార్థుల్ని తల్లిదండ్రులని సత్కరించారు .ఈకార్యక్రమంలో స్కూలు సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపాలెం మండల రెండో ఎంఈఓ గా రవీంద్ర



నిన్ను పాలెం ప్రభాతవార్త జూన్ 19... లింగపాలెం మండలంలోని లింగపాలెం మండలంలోని రెండవ ఎంఈఓ గా .జె. రవీంద్ర పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ కలిసికట్టుగా ఉంటూ పిల్లల బాగు క్షేమాలు కనిపెట్టుకుంటూ ఉపాధ్యాయులు ఉండాలనివిద్య అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ సందర్భంగా లింగపాలెం ఎంఈఓ రామారావు ను కలుసుకొని పదవి బాధ్యతలు చేపట్టారు

# కైకలూరులో సామజవరగమన చిత్ర బృందం సందడి.

కైకలూరు జూన్ 19( ప్రభాతవార్త) నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలో సామజ వర గమన చిత్ర బృందం సోమవారం అభిమానులతో కలిసి సందడి చేసింది. సామజవరగమన మూవీ ప్రమోషన్ లో భాగంగా హీరో శ్రీ విష్ణు కథానాయక రెబా మోనిక జాన్ కైకలూరు విచ్చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక విజయలక్ష్మి జి త్రి సినిమా థియేటర్లో అభిమానులతో కలిసి సామజవరగమన మూవీ ట్రైలర్ను వీక్షించారు. అనంతరం థియేటర్లో ఆది పురుష్ టికెట్లను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన సినిమా రిలీజ్ అవుతుందని, మీరందరూ తప్పకుండా థియేటర్లకి వెళ్లి సామజవరగమన చిత్రాన్ని తిలకించాలని కోరారు. కైకలూరు అంటే నాకు ప్రత్యేక అభిమానం అని పేర్కొన్నారు . అనంతరం పట్టణంలో చిత్ర బంధంతో కలిసి ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సినిమా దర్శకుడు రామ్ అబ్బరాజు చిత్ర బృందం వున్నారు.





# రాష్ట్రంలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయా?



చాట్రాయి, జూన్ 19, ప్రభాతవార్త ఆంధ్ర రాష్ట్రంలో శాంతిభద్రతలు సక్రమంగా ఉన్నాయా లేవా అనుమానం ప్రతినోటా వినపడుతోందని నూజివీడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు చెప్పారు. చాట్రాయి మండలం కొత్తగూడెం శివారు ఎర్ర వారి గూడెం లో మీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఒకవైపు ఎంపీ కుటుంబం కిడ్నాప్ మరోవైపు బాలుడిని సజీవ దహనం చేసిన అంశం శాంతి భద్రతల కొరవడిని అనడానికి నిదర్శనంగా నిలిస్తే మరోవైపు రాష్ట్రంలో గంజాయి ఏరులై పారుతోందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అవినీతి కేంద్రస్థాయి పాకిందన్నారు. విశాఖపట్నంలో బిజెపి నాయకుడు అమిత్ షా గారు జగన్ అవినీతిని స్పష్టంగా చెప్పారు అన్నారు. వైఎస్ఆర్సిపి ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ వ్యవహారంలో ఆ పార్టీ పెద్దల హస్తం ఉందన్నారు. అక్కడ వాటాల్లో లాభాల్లో తేడా వచ్చినందుకే ఎంపీ కుటుంబం కిడ్నాప్ కు గురైందని ముద్దరబోయిన ఆరోపించారు. రాష్ట్రంలో వైసిపి పాలన ఎప్పుడు అంతమవుతుందా అని రాష్ట్ర ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు అన్నారు. ఇక గంజాయి విక్రయాలు రాష్ట్రంలో జోరుగా సాగుతున్నాయి అన్నారు. ఏ ప్రాంతానికి వెళ్లిన కిలోల లెక్కన గంజాయి దొరుకుతుందని ఇతర రాష్ట్రాల పోలీసులు సైతం గంజాయి కేంద్రంగా రాష్ట్రాన్ని పేర్కొంటున్నారన్నారు. ఇక బాపట్ల జిల్లాలో పదవ తరగతి బాలుడు పై పెట్రోల్ పోసి అతి కిరాతకంగా సజీవ దహనం చేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడుతుందన్నారు. అధికార పార్టీ అనుచరులు అవ్వడంతోనే నిందితులను ప్రభుత్వం కాపాడుతుందన్నారు. సొంత అక్కను వైఎస్ఆర్సిపి వాళ్ళు ర్యాగింగ్ చేస్తే అడ్డుకున్నందుకు బాలుడు అని కూడా చూడకుండా గంజాయి మత్తులో పెట్రోల్ పోసి నిప్పు పెట్టారని ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో జరుగుతుంటే ముఖ్యమంత్రి మంత్రులు స్పందించకపోవడం దారుణం అన్నారు. బీసీలను అణగదొక్కి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందన్నారు. భవిష్యత్తులో అన్ని వర్గాలు ఏకమై ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. రాష్ట్రానికి భవిష్యత్తు ఇచ్చేది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని బీసీలకు రక్షణ చట్టం అన్నదాతలకు సంవత్సరానికి 20000 అందించడంతోపాటు యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి 3000 రూపాయలు ఇవ్వడంతోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేసేందుకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానంటూ చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీతో వైసిపి నాయకులకు నిద్ర కరువైందన్నారు. ఈ సైకో పాలను తట్టుకోలేక రాష్ట్రంలో అనేక మంది వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని ఈ సందర్భంగా ముద్దరబోయిన పేర్కొన్నారు. నియోజకవర్గంలో సైతం ఇసుక అక్రమ తోలకాలు అక్రమ క్వారియింగ్ జోరుగా సాగుతుందన్నారు. గ్రావెల్ క్వారింగ్ ప్రభుత్వ అభివృద్ధి పనుల పేరుతో ఇసుక అక్రమ తోలకాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ నిర్వహిస్తే అధికార పార్టీ పెద్దల అక్రమాలు బయటపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు గారు మండల పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు గారు మండల ప్రధాన కార్యదర్శి పలగాని దుర్గారావు గారు, గ్రామ పార్టీ అధ్యక్షులు వెల్ది నాగేశ్వరరావు గారు, చల్లగుళ్ళ రాజరత్నం గారు, గ్రామ నాయకులు మద్రివాడ శ్రీనివాసరావు గారు, ములగలపల్లి సుబ్రహ్మణ్యం గారు, ఓబిల్లనేని కోటేశ్వరావు గారు, ఎర్ర రాజబాబు గారు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన విడివాడ .



అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి మండలం అత్తిలి గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్రికెట్ టోర్నమెంట్ 2023 యంగ్ పవర్ స్టార్ టీం కార్యక్రమాన్ని తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ప్రారంభించారు. అత్తిలి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ సెక్రెటరీ దిరిశాల వెంకట్ అత్తిలి జనసేన పార్టీ నాయకులు తణుకు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండవల్లి విద్యాశాఖ అధికారి 2 గా శీలం రత్న సునాదం



మండవల్లి జూన్ 19( ప్రభాతవార్త) :మండవల్లి మండల విద్యాశాఖ అధికారి-2 గా శీలం రత్న సునాదం సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. గంపలగూడెం మండలం నుండి బదిలీపై మండల విద్యాశాఖ అధికారిని- 2 గా ఈరోజు బాధ్యతలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## ప్రభుత్వ విద్యపై దృష్టిసారించండి



( పోలవరం)చాట్రాయి, జూన్ 19, ప్రభాతవార్త : ప్రభుత్వ విద్యపై ప్రతి ఒక్కరు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని పోలవరం సహకార సంఘ అధ్యక్షులు చలికాలం సత్య ధర్మరావు ( బాబ్జి )అన్నారు. సోమవారం పోలవరం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో గత ఏడాది ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నారని గొప్పలకు పోయి ప్రభుత్వ విద్యపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు వినియోగించవద్దు




ఆగిరిపల్లి జూన్ 19 ప్రభాతవార్త. :మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు అన్నారు. సోమవారం స్థానిక పెద్దకోట ఈ వద్ద నీ తోడు మానసిక వికాస కేంద్రం వారి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచార ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుట్కాలు పాన్ బరాకులు తదితర మాదకద్రవ్యాలుకి అలవాటు పడిన వ్యక్తులు ఆరోగ్యం పాడైపోవడం కాకుండా కుటుంబాన్ని కూడా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయి అన్నారు. హెల్మెట్ తప్పక ధరించండి. ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విజయవాడ నూజివీడు రహదారిపై వడ్లమాను వద్ద వాహనదారులకు హెల్మెట్ దారణ పై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించాలని నిబంధనలకు అధిక్రమించిన వారికి అపరాధ రుసుం వసూలు చేయబడుతుందని చేయబడుతుందని తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కైకలూరు జూన్ 19 (ప్రభాతవార్త) :కాంగ్రెస్ పార్టీ అగ్రనేత మాజీ పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కైకలూరు పట్టణంలోని తాలూకా సెంటర్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రధమంగా రాహుల్ జన్మదినం సందర్భంగా కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు కట్టా నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కైకలూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మంగినేని బాబ్జి మీడియాతో మాట్లాడుతూ రాహుల్ శకం రాబోతుందని, కాంగ్రెస్ పార్టీ అత్యంత భారీ మెజార్టీతో కేంద్రంలో అధికారాన్ని చేపట్టబోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మండవల్లి మండల పార్టీ అధ్యక్షులు సోనూకాశీవిశ్వనాధ్ ,కలిదిండి మండలం పార్టీ అధ్యక్షులు కేసిరెడ్డి వెంకట రామకృష్ణ , మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

## వడలి గ్రామ దేవత ఆలయ అభివృద్ధికి విరాళాలు..





పెనుగొండ జూన్ 19 ప్రభాతవార్త: శ్రీ శ్రీ శ్రీ మంధాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగంగా పెనుగొండ మండలం వడలి గ్రామానికి చెందిన దాత వెలిచేటి నాగమణి భోజనశాల ,వసతి గదుల నిర్మాణానికి ? 30,00,000 /బి రూపాయలు విరాళం ప్రకటించి ఈరోజు శ్రీ శ్రీ శ్రీ మందాలమ్మ అమ్మవారి కమిటీ సభ్యులకు ముందస్తుగా ? 15,00,000 /బి రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మిగిలిన మొత్తాన్ని కనస్ట్రక్షన్ పూర్తి కావస్తున్న సమయంలో చెల్లిస్తామని తెలిపారు . ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాత కుటుంబసభ్యులను అభినందించి దాతలు ఈమెను స్ఫూర్తిగా తీసుకొని ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు .

## నేటి నుండి జగన్నాథ స్వామి రథోత్సవాలు



ద్వారక తిరుమల ప్రభాతవార్త: శ్రీవారి ఆలయానికి దత్తత దేవాలయమైన లక్ష్మీపురం లోని శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో జగన్నాథ రథోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు ఈనెల 29 వరకు అత్యంత వైభవముగా జరుగుతున్నాయని ఈ రథోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని సుందరికరంగా అలంకరించారు. స్వామివారు ఈ ఉత్సవాల లో భాగముగా రోజుకి ఒక అలంకారంలో దశావతారాలతో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

## 22న పాలకొల్లులో కేంద్రమంత్రి సభ

పాలకొల్లు – ప్రభాతవార్త :రాష్ట్రంలో 2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని భారతీయ జనతాపార్టీ ముఖ్యకేంద్రాల్లో బిజెపి పరిపాలనలో జరిగిన అభివృద్ధిని చాటిచెబుతూ బహిరంగ సభలు నిర్వహిస్తోంది. విశాఖ, ఏలూరు, భీమవరం తదితర పట్టణాల్లో ఇటీవల ఆ పార్టీ సభలునిర్వహించింది. ఈ నెల 22న పాలకొల్లులో కేంద్ర ఆరోగ్యశాఖామంత్రి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిధిగా భారీ బహిరంగ సభను రూపొందిస్తున్నారు. ఈ మేరకు పాలకొల్లులో పార్టీ ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. బిజెపి తొమ్మిదేళ్ల పరిపాలనలో వివిధ రంగాల్లో జరిగిన ప్రగతిని వివరించడం భాగంగా సభ జరపగలరని నేతలు తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి కామటి రవి, యర్రంశెట్టి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవోగా యు శామ్యూల్ జాన్

మొగల్తూరు జూన్ 19ప్రభాతవార్త : మండలంలోని స్థానిక ఎంఈవో కార్యక్రమంలో శామ్యూల్ జాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన వార్త ప్రతినిధి తో మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరిక, హాజర్ శాతం, ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులను సమన్వయం చేసుకొని విదుదల నెరవేస్తానన్నారు. నరసాపురం చిట్టవరం లో ఉన్న జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఉద్యోగన్నతపై మొగల్తూరు ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టానన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నిబంధనలతో పనిచేసేలాగా చర్యలు చేపడతానన్నారు.

# పాలకొల్లు పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు



పాలకొల్లు – ప్రభాతవార్త : పట్టణంలో 1,5 వార్డుల్లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు పనులను ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ప్రారంభించారు. రూ.80 లక్షలతో స్థానిక 28,29 వార్డుల్లో నిర్మించిన సిసి రోడ్లు డ్రయినేజి పనులను శ్రీనివాస్ ప్రారంభించారు. పట్టణంలోని 8వ వార్డులో రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. కల్వర్టు పనులను తనిఖీచేసారు. ఈ సందర్భంగా పలు సూచనలుచేసి పనుల నాణ్యతపై రాజీలేని విధంగా నిర్మాణం చేయాలన్నారు. కార్యక్రమంలో యడ్ల తాతాజి, సందక సత్తిబాబు, దొమ్మేటి వెంకట్రావు, చిన్నబాబు, రంగారావు,



నరసింహారావు, డిటిడిసి బాబు, జోగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.